
November2026
నవంబరు 2026
రు.20/-
సంకల్ప బలం
సామాజిక విలువల మాసపత్రిక
దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్ కొత్త పోలీస్ కమీషనర్ శ్రీ మహేష్ భగవత్



తిరుమల బ్రహ్మోత్సవాలు





చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

నవంబరు 2026

వ్యవస్థాపక సంపాదకురాలు
తీగవరపు శాంతి

సంపుటి -16

సంచిక - 2

ఈ సంచికలో....

సంపాదకీయం	4
ఉప్పాడ	7
హాలోవీన్	9
రచయితల కాలమ్	10
విద్యావిధానం	11
అభివృద్ధి పథంలో భారత్	12
వార్తా విశేషాలు	15
కుసుమాంజలి	20
కాశి మజిలీ కథలు	22
కపోత మందిరాలు	27
లలితా త్రిపురసుందరి చరిత్ర	31
శివధర్మ పురాణం	38
కలియుగ ప్రత్యక్ష దైవం	39
శ్రీ ఆంజనేయం	44
జర్నలిస్టుల ఫోరమ్	46
యాత్రా విశేషాలు	47

రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

మన భారతదేశ ప్రజలందరికీ కార్తీక మాసం అతి ముఖ్యమైనది, చాలా ప్రధానమైనది. తెలుగు పంచాంగం ప్రకారం ఈ నెల ఎనిమిదవ తేదీన దీపావళి, తొమ్మిదవ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభమైంది. శివకేశవులిద్దరికీ అత్యంత ప్రీతికరమైన పవిత్రమైన మాసంగా దీనిని భావిస్తాం. వీటి యొక్క విశిష్టతలు, ఆచారాలు. హరిహర పూజ, శివునికి విష్ణువుకు భేదం లేదని చెబుతూ ఈ మాసంలో రుద్రాభిషేకాలు, సత్యనారాయణస్వామి వ్రతాలు, తులసి పూజలు అలాగే కార్తీక సమారాధనలు, కార్తీక వనభోజనాలు ఇలాగా అనేక రకాలుగా ప్రజలందరూ భక్తిభావంతో భగవంతుణ్ణి ఆరాధిస్తూ పూజలలో నిమగ్నమై ఉంటారు. దీపారాధన ఆవు నెయ్యితో లేదా నువ్వుల నూనెతో దీపాలు వెలిగించడం చాలా శ్రేష్ఠం. ఇళ్లలో, దేవాలయాల్లో కార్తీక దీపాలు వెలిగిస్తారు. నదీ స్నానం-- తెల్లవారుజామున నదీ స్నానాలు చేయడం ఆరోగ్యానికి, ఆయుర్దాయానికి మంచిదని నమ్ముతారు. ఇక సోమవారాలు, కార్తీక సోమవారాలు ముఖ్యంగా సోమవారం రోజున శివాలయాల్లో ప్రత్యేక పూజలు, బిల్వార్చనలు నిర్వహిస్తారు. ఈ విధంగా కార్తీక మాసం యొక్క ప్రాముఖ్యత అలాగే ఆచారాలు గురించి మనం అనేక విధాలుగా తెలుసుకుంటాం.

తెలంగాణాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్లు అంటే మురసు ప్రభావం వల్ల-- తుఫాన్ల ప్రభావం వల్ల మరియు గతంలో వచ్చిన ఆకస్మిక వరదల వల్ల ప్రజలు తీవ్రమైన ప్రాణ, ఆస్తి నష్టాలను చవిచూశారు. జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసినప్పుడు ప్రజలు పడిన బాధలు వర్ణనాతీతం. ప్రాణనష్టం, భయాందోళనలు. భారీ వర్షాల కారణంగా గోడలు కూలడం, చెట్లు విరిగిపడడం మరియు కరెంటు షాకుల వంటి ప్రమాదాల వల్ల పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట వంటి జిల్లాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. లోతట్టు ప్రాంతాలు జలమయం. హైదరాబాద్ వంటి నగరాల్లో మరియు పలు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, ఇళ్ళు నీట మునిగాయి. ఇళ్ళలోకి మోకాళ్ళ లోతు నీరు చేరడంతో నిత్యావసర వస్తువులు తడిసిపోయి పేద, మధ్యతరగతి ప్రజలు నిరాశ్రయులయ్యారు.

రవాణా వ్యవస్థకు అంతరాయం.

రోడ్లపై భారీగా నీరు చేరడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. అనేక గ్రామాలకు రహదారి విచ్ఛిన్నమై బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. రైలు, విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. విద్యుత్, తాగునీటి సమస్యలు. వర్షాల వల్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడి గంటల తరబడి కొన్నిచోట్ల రోజుల తరబడి చీకట్లోనే గడపాల్సి వచ్చింది. వరద నీరు తాగునీటి వనరుల్లో కలవడంతో స్వచ్ఛమైన నీరు దొరక్క ప్రజలు అల్లాడిపోయారు.

పునరావాస కేంద్రాల్లో అవస్థలు:

ఇళ్లను కోల్పోయిన వేలాది మందిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తర-

లించారు. అక్కడ వసతులు సరిపోక వృద్ధులు, పిల్లలు నానా ఇబ్బందులు పడ్డారు.

రైతన్న నిలువు దోపిడి:

చేతికొచ్చే దశలో ఉన్నటువంటి వరి, మామిడి, పత్తి పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో... అన్నదాతలు కన్నీరు పెట్టారు. పాలమూరు జిల్లాలో మళ్ళీ వలసల బతుకులు మొదలయ్యాయి. పంటలు ఎండిపోవడం, చేతిలో పని లేకపోవడం, అప్పుల భారం పెరిగిపోవడంతో రైతు కుటుంబాలు ఊరు విడిచి వెళ్ళిపోతున్నాయి. నారాయణపేట జిల్లా, దన్వాడ మండలం, మణిపూర్ గ్రామంలో పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. పంటలు పండక కనీసం తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితులు నెలకొనడంతో బతుకు తెరువు కోసం ముంబాయి బాట పడుతున్నారు గ్రామస్తులు. ఒకప్పుడు వలసలు మారుపేరుగా నిలిచిన పాలమూరు లో దాదాపు దశాబ్దం తర్వాత మళ్ళీ అదే దుస్థితి కనిపిస్తోంది. పాలకులు మారినా పరిస్థితులు మారలేదని రైతు కుటుంబాల కష్టాలు చెబుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు ఉపాధి కల్పించి పంటలను కాపాడుకునేందుకు అవసరమైన సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు. ఇప్పటి వరకు ప్రజలు వర్షాల వల్ల ఈ విధంగా ఇబ్బంది పడుతుంటే ఆగ్నేయ బంగాళాఖాతంలో నవంబర్ పదమూడున కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని చెప్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంటున్నప్పటికీ నవంబర్ పదమూడు నాటికి ఏర్పడే అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. మరోవైపు తెలంగాణలో ముఖ్యంగా ఉత్తర జిల్లాల్లో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయి. వాతావరణాలు ఈ విధంగా ఉన్నప్పుడు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని ప్రజలనందరినీ కూడా సుఖంగా ఆనందంగా ఉండేటట్టుగా చేయాలని చైతన్య సంకల్ప బలం కోరుకుంటోంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల అక్టోబర్, నవంబర్ నెలల్లో వరుసగా సంభవించిన అర్నాబ్, మురసు తుఫాన్ల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం వాటిల్లింది. సుమారు నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయల నుంచి ఆరు వేల ఐదు వందల కోట్ల రూపాయల వరకు ప్రాథమిక ఆస్తి, మౌలిక వసతుల నష్టం వాటిల్లినట్లు అంచనా వేయగా, కనీసం పన్నెండు నుంచి పదిహేడు మంది ప్రాణాలు కోల్పోయారు.

భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రం ఎదుర్కొన్న ప్రధాన నష్టాల వివరాలు:

తీవ్ర పంట నష్టం: వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. సుమారు నాలుగు లక్షల అరవై వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలు—ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న—దెబ్బతిన్నాయి. మరో 29900 హెక్టార్లలో అరటి, కొబ్బరి, బొప్పాయి మొదలగు ఉద్యానవన

పంటలు తీవ్రంగా నష్టపోయాయి.

కోనసీమ, గోదావరి జిల్లాల్లో వినాశనం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సాగు విస్తీర్ణంలో దాదాపు 99.19% పంటలు దెబ్బతిన్నాయి. ఇక్కడి కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టం కావడంతో, రైతులు కోలుకోవడానికి కనీసం రెండేళ్లు పడుతుందని ఆందోళన చెందుతున్నారు.

మౌలిక సదుపాయాలు మరియు విద్యుత్ రంగం: ఈదురు గాలుల ధాటికి వేలాది విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు విరిగి పడడంతో ఏపీ విద్యుత్ రంగానికి ఐదు వందల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. కోస్తా తీర ప్రాంతాల్లోని రహదారులు, ఉదాహరణకు.. ఉప్పాడ బీచ్ రోడ్డు సముద్రపు అలల ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయి, రవాణా వ్యవస్థ స్తంభించింది.

జనజీవనం స్తంభన: ప్రకాశం, బాపట్ల, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. వేలాది మంది ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సి వచ్చింది. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వరదల కారణంగా స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపును కూడా వాయిదా వేయాల్సి వచ్చింది.

ఇంతవరకు ఈ విధంగా నష్టం వాటిల్లగా, ఆగ్నేయ బంగాళాఖాతంలో నవంబర్ పదమూడున కొత్తగా అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

అల్పపీడన ప్రభావం:

నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, యానాం పరిధిలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. వర్షాలతో పాటు గంటకు ముప్పై నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే సూచనలు ఉన్నాయి.

ప్రజలు ఈ విధమైన పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నప్పుడు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందిస్తోంది. అయినప్పటికీ, ప్రజలకు ఇంకా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడ్డాయో తెలుసుకొని, వాటికి అనుగుణంగా మార్గదర్శనం చేయడంతో పాటు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

ఉప్పాడ



ఉప్పాడ గ్రామం గురించి. ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ జిల్లాలో ఉన్న సముద్రతీర గ్రామం ఉప్పాడ. ఇది తన చారిత్రక ప్రాధాన్యతకు, చేనేత కళకు మరియు సముద్ర కోతకు ప్రసిద్ధి చెందింది. చారిత్రక నేపథ్యం. చందుర్తి మహాయుద్ధం. 1758లో ఉప్పాడ సమీపంలోని కొండవరం లేదా చందుర్తి గ్రామంలో జరిగిన చారిత్రాత్మక యుద్ధం చందుర్తి మహాయుద్ధంగా ప్రసిద్ధి చెందింది. ఈ యుద్ధంలో ఒకవైపు ఫ్రెంచ్ సైన్యాలు పెద్దాపురం రాజులు, పెద్దాపురం రాజులు ఉండగా మరోవైపు ఆంగ్లేయులు విజయనగరం రాజులు పోరాడారు. పిఠాపురం రాజుల పాలన. ఆ సమయంలో ఉప్పాడ ప్రాంతం పిఠాపురం మహారాజుల పాలన కింద ఉండేది. ఇక్కడ బాషీర్ బీబీ ఆలయం వంటి ప్రదేశాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. ఇక్కడ అన్ని కులాలు మరియు మతాల వారు పూజలు నిర్వహిస్తారు. ఉప్పాడ జాందానీ చీరలు జాందానీ నేత పద్ధతి అసలు బెంగాల్ నుండి వచ్చినప్పటికీ పద్దెనిమిదవ శతాబ్దంలో ఉప్పాడ మరియు కొత్తపల్లి గ్రామాల్లోని చేనేత కార్మికులకు ఇది పరిచయమైంది. ప్రత్యేకత: ఇక్కడ ఇద్దరు నేత కార్మికులు కలిసి ఒకే మగ్గంపై ఎంతో ఓపికతో డిజైన్లు అల్లుతారు. జరీతో కూడిన ఈ పట్టుచీరలు చాలా తేలికగా ఉండటం వీటి ప్రత్యేకత. రెండువేల తొమ్మిది మార్చి ఐదున ఉప్పాడ జాందానీ చీరలకు భౌగోళిక గుర్తింపు లభించింది. అంతవరకు వీరు ఉప్పాడ చీరలు నేస్తూ ఇంటింటా అమ్ముకుని వారు తినడానికి తిండి కూడా లేక ఎంతో ఇబ్బంది పడినటువంటి సందర్భాలు కూడా ఆ ఊరి ప్రజలకి ఉన్నాయి. మత్స్య సంపద మరియు జీవనం. ఉప్పాడ తీరం కేవలం పర్యాటకానికే కాకుండా చేపల వేటకు, రొయ్యల వేటకు కూడా చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ సముద్రంలో వేట సాగించటం స్థానికులకు ప్రధాన జీవనాధారం. ఇక ప్రస్తుత సవాళ్లు అంటే సముద్రం కోత. గత కొన్ని దశాబ్దాలుగా సముద్రపు అలల తాకిడికి అంటే సముద్రం కోతకు ఉప్పాడ గ్రామం తీవ్రంగా నష్టపోతోంది. సముద్రం ముందుకు చొచ్చుకు రావడంతో వందలాది ఇళ్ళు, గుళ్ళు, పాఠశాలలు సముద్ర గర్భంలో కలిసిపోయాయి. రహదారులు కూడా తరచూ దెబ్బతింటున్నాయి. ప్రస్తుతం ఉప్పాడ ప్రాంతమంతా తీవ్రమైన సముద్ర కోత మరియు తుఫానుల ప్రభావంతో అత్యంత దయనీయమైన భయాందోళనకరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది.

ప్రస్తుత పరిస్థితులు: తుఫానుల భీభత్సం ఇటీవల అక్టోబర్ ఇరవై ఆరు చివరిలో వచ్చిన అర్నాబ్ తుఫాను మరియు సముద్ర అలల ఉధృతి కారణంగా



ఉప్పాడ తీరంలో భారీ విధ్వంసం జరిగింది. ఈ ధ్వంసంలో రోడ్లు, ఇళ్ళు నీట మునిగాయి, ఈ సముద్రం అలలు ఎగసిపడి తీర ప్రాంతంలో-ని రోడ్లు పూర్తిగా తెగిపోయాయి. మత్స్యకారుల గృహాలు సముద్రంలో కొట్టుకుపోవడంతో అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. గ్రామం కనుమరుగయ్యే ప్రమాదం. గతంలో ఎప్పుడో దూరంగా ఉన్న సముద్రం క్రమంగా ఇళ్ళు, గుళ్ళు, రోడ్లను మింగేస్తూ ఊరిలోకి చొచ్చుకొస్తోంది. ఉప్పెన సినిమాలో కనిపించిన రామాలయం కూడా ఇప్పుడు సముద్రంలో కలిసిపోయింది.

ప్రభుత్వ నేతల పరిశీలన: ఉప్పాడలో నెలకొన్న ఈ భయానక పరిస్థితులను పరిశీలించడానికి రాజకీయ నాయకులు పవన్ కళ్యాణ్, హోం మినిస్టర్ అనిత మరియు అధికారులు తీర ప్రాంతాన్ని సందర్శించి బా-ధితులతో మాట్లాడుతున్నారు. శాశ్వత రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు చాలా కాలం నుండి కోరుతున్న-ప్పటికీ సమస్యకు పూర్తి పరిష్కారం లభించటం లేదు. జాందానీ చీరలకు చేనేతకు పేరుగాంచిన ఉప్పాడ గ్రామంలోని ప్రజలు ఇప్పుడు ప్రాణభయంతో వలసల ఆలోచనలతో కాలం వెళ్లదీస్తున్నారు. సముద్రపు కోత నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు వందల ఇరవై మూడు కోట్లతో భారీ రక్షణ ప్రాజెక్టును చేపట్టిం-ది. దశాబ్దాలుగా ఉప్పాడ గ్రామాన్ని వేధిస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభు-త్వం ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన చర్యల వివరాలు: ఉప్పాడ తీర రక్షణ గోడ నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐఐటి చెన్నైతో అధికారిక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన డిజైన్, డిపిఆర్ (detailed project report), శాస్త్రీయ అధ్యయనం మరియు సాంకేతిక పర్యవేక్షణ బాధ్యతలను ఐఐటి నిపుణుల బృందం పర్యవేక్షిస్తోంది. 323 కోట్ల నిధుల సమీకరణ: డిప్యూటీ సి. ఎం. పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాతీయ విపత్తు నిర్వహణ నిధి ద్వారా మూడు వందల ఇరవై మూడు కోట్ల ఫండ్స్ తీసుకువ-చ్చారు. ఆంధ్రప్రదేశ్ మారి టైం బోర్డ్ ఈ పనులను పర్యవేక్షించే ఎక్జిక్యూటివ్ ఏజెన్సీ గా వ్యవహరిస్తోంది. శా-స్త్రీయ రక్షణా చర్యలు, సముద్రపు అలల తీవ్రత, ప్రవాహాలు, తుఫానుల ప్రభావాన్ని తట్టుకునేలా అత్యాధు-నిక సాంకేతికతతో కూడిన సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించనున్నారు. అలాగే హోప్ ఐలాండ్ పరిసరాల్లో ప్రకృతి ఆధారిత తీర రక్షణ చర్యలు కూడా చేపట్టనున్నారు. నవంబర్ నుంచి ఈ క్షేత్రస్థాయి పనులు ప్రారంభం కానున్నాయి.

ఇటీవలి తుఫాను రక్షణ సహాయక చర్యలు: అక్టోబర్ చివరి వారంలో వచ్చిన అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఉప్పాడ తీరంలో సముద్రం ముందుకు చొచ్చుకొని వచ్చి ఇళ్ళు, రోడ్లు దెబ్బతిన్నాయి. దీనిపై కూటమి ప్ర-భుత్వం తక్షణమే స్పందించి క్రింది చర్యలు తీసుకుంది. సముద్రపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ప్రాంతాలకు తరలించారు. తీవ్రంగా దెబ్బతిన్న ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్ కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. కేంద్ర మంత్రిత్వ శాఖల బృందం నవంబర్ 1న ఉప్పాడ తీరంలో పర్యటించి తుఫాను వల్ల జరిగిన నష్టాన్ని, తీర రక్షణ నిర్మాణాలను స్వయంగా పరిశీలించింది. ఈ శాశ్వత రక్షణ కోట నిర్మాణం ద్వారా రాబోయే రోజుల్లో ఉప్పాడలోని మత్స్యకార గ్రామాలు మరియు స్థానికుల జీవనోపాధికి పూర్తి రక్షణ లభించనుంది.

హాలోవీన్

Halloween అంటే దెయ్యాల పండుగ. తెలుగులో మనం దెయ్యాల పండుగ అంటాం. అన్ని దేశాల్లో Halloween అంటారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో దెయ్యాల పండుగలను, అంటే ghost festivalsను, విభిన్న సంప్రదాయాల ప్రకారం జరుపుకుంటారు. ముఖ్యమైన దెయ్యాల పండుగల వివరాలు తెలుసుకుందాం.

ఇది ఎప్పుడు జరుపుకుంటారు అంటే, ప్రతి సంవత్సరం October 31న ఈ వేడుక జరుగుతుంది. ఇది సుమారు రెండువేల సంవత్సరాల క్రితం ఉత్తర ఐరోపాలో ప్రారంభమైంది. కాలక్రమేణా ఇది క్రైస్తవ ఆచారాలైన Halloweenగా మారింది. ఆ రోజు రాత్రి, అంటే 31వ తేదీ రాత్రి, మరణించిన వారి ఆత్మలు భూమిపైకి తిరిగి వస్తాయని నమ్ముతారు.

ఇంకా, వాళ్ల ఆచారాలు ఏ విధంగా ఉంటాయంటే, ప్రజలు భయానకమైన దుస్తులు ధరిస్తారు. గుమ్మడికాయలను ముఖాల ఆకారంలో కోసి, అందులో దీపాలు వెలిగిస్తారు. పిల్లలు ఇళ్ల చుట్టూ తిరుగుతూ చాక్లెట్లు అడుగుతారు—"Trick or treat" అని. అంతేకాకుండా, రకరకాల దెయ్యాల ఆకారాల్లో ఉన్న బొమ్మలను, అలాగే వాటి రూపాలను తయారు చేసి, వివిధ ఆకారాలుగా అలంకరిస్తారు. సాయంత్రం అయ్యేసరికి అందరూ ముఖానికి రంగులు పూసుకుని, ప్రతి ఇంటికీ వెళ్లి చాక్లెట్లు అడుగుతారు. "Trick or treat" అంటూ అడిగినప్పుడు వాళ్లకు చాక్లెట్లు ఇస్తారు.



Hungry Ghost Festival —చైనా మరియు ఆసియా దేశాలు

వీళ్లు ఎప్పుడు జరుపుకుంటారంటే, చైనీస్ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం ఏడవ నెల పదిహేనవ రోజున ఈ పండుగ వస్తుంది. ఈ సమయంలో నరక ద్వారాలు తెరుచుకుని, ఆత్మలు భూమి మీదకు వస్తాయని వాళ్లు భావిస్తారు. మరణించిన పూర్వీకుల ఆత్మల సంతృప్తి కోసం ఆహారం, పానీయాలను నైవేద్యంగా పెడతారు. సమాధుల వద్ద అగరవత్తులు వెలిగిస్తారు. కాగితంతో తయారు చేసిన బట్టలు, డబ్బు లాంటి వస్తువులను అగ్నికి ఆహుతి ఇస్తారు.

ఫీటా కోన్ —Thailand

అక్కడ ఎప్పుడు జరుపుకుంటారంటే, Province Don Sai పట్టణంలో ప్రతి సంవత్సరం June నెలలో మూడు రోజుల పాటు బున్ లూ వాంగ్ వేడుకల్లో భాగంగా ఈ దెయ్యాల పండుగ నిర్వహిస్తారు. ప్రజలు భయానకమైన దెయ్యాల ముసుగులు ధరించి, రంగురంగుల దుస్తులు వేసుకుని, వీధుల్లో సంప్రదాయ నృత్యాలతో భారీ ఊరేగింపులు జరుపుతారు.

రచయితల కాలమ్



చైతన్యం మాసపత్రిక పదహారు సంవత్సరాలుగా పాఠకులకు నాణ్యమైన సమాచారాన్ని అందిస్తూ విజయవంతంగా ముందుకు కొనసాగుతున్నందుకు యాజమాన్యానికి, రచయితలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఎనభై, తొంభై దశకాల్లో పుస్తకాలు చదవడమే అప్పటి రోజుల్లో నా అభిరుచి. వార్తాపత్రికలు, మాసపత్రికల్లో కథలు, వ్యాసాలు చదువుతూ పెరిగాను. ఎప్పుడైనా పత్రికల్లో నా పేరు, ఫోటో చూసుకోవాలని ఆ రోజుల్లో కోరిక ఉండేది. చిన్న చిన్న కవితలు, కథలు రాసేదాన్ని. ఆ కోరిక ఇరవై సంవత్సరాల్లో శాంతి గారి పరిచయం ద్వారా తీరింది. నా మొదటి కథ 'బాధ్యత' చైతన్యం మాసపత్రికలో ముద్రించబడింది. నా పేరుని చేతితో తడుముకుంటూ ఎంతో ఆనందానికి గురయ్యాను. అలా వారితో నా అనుబంధం ఈనాటికీ మరింత దృఢంగా కొనసాగుతోంది.


పదవీ విరమణ తర్వాత కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ, ఈ పత్రికను బిడ్డలా సాకుతూ, ప్రతి నెలా ముస్తాబు చేస్తూ, నిస్వార్థంగా సమాజానికి చక్కని విషయాలను అందించాలనే తపనకు అనేకమంది పెద్దలు తోడయ్యారు. వారి విషయ పరిజ్ఞానంతో, మేధాశక్తితో, అలాగే ఆధ్యాత్మికతను జోడించి, ఎంతోమంది ఓర్పుగా, నేర్పుగా ఈ పత్రికకు ప్రతి నెలా వ్యాసాలు, శీర్షికలు అందిస్తూనే ఉన్నారు.

ఈ పత్రిక ద్వారా ఎంతోమంది మంచి రచయితలను, రచయిత్రులను, అభిరుచి గల మంచి మనసున్న వీరందరినీ కలవగలగడం నా పూర్వజన్మ సుకృతం. శ్రీమతి శాంతి గారు ఓ అమ్మగా, అక్కగా, ఓ మంచి నేస్తంగా నా జీవితంలో ఎన్నో కోణాల్లో ఆవిష్కరించబడి, నాకు స్ఫూర్తిగా నిలిచారు. మనం రచించే కథల్లోని పాత్రలు జీవితం నుండి ఉద్భవిస్తాయి అన్నదానికి మా అనుబంధమే నిదర్శనం.

చైతన్యం సంకల్ప బలానికి ఊపిరి పోస్తున్న అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలా మనందరి అనుబంధం ఈ చైతన్యం కుటుంబంలో కొనసాగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, సదా మీ ప్రేమను ఆశిస్తూ,

భారతి లక్ష్మి, సైనిక్ పురి

పుట్టినరోజు శుభాకాంక్షలు



మన చైతన్యం సంకల్పబలం పత్రికలో ఎన్నో రచనలు చేసిన శ్రీ పోడూరి శ్రీనివాసరావు గారు, క్షీరాబ్ధి ద్వాదశి నాడు, తమ 'ఎనభై'వ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యం శ్రీ పోడూరి శ్రీనివాసరావు గారికి శుభాకాంక్షలను అందజేస్తోంది.

విద్యా విధానం

దేశానికి అతి ముఖ్యమైనది విద్యా వైద్యం. విద్యా విధానం ఎలా ఉండాలి అంటే వారికి జీవనోపాధికి కూడా ఉపయోగపడేటట్టుగా ఉండాలి. అలాగే వాళ్లలో సృజనాత్మకత పెరిగేటట్టుగా కూడా ఉండాలి. ఆ ఉపాధ్యాయులు చెప్పే విధానం వారికి పూర్తిగా అర్థమయ్యి ఆ విద్యార్థులు ఇంకా ఇంకా తెలుసుకోవాలని కుతూహలం పెరిగేటట్టుగా విద్యను బోధించగలగాలి ఉపాధ్యాయులు. అప్పుడే ఆ విద్యార్థులకు విద్య మీద అవగాహన అలాగే అర్థం చేసుకునే తత్వం దాని మీద ఆసక్తి పెరిగి వాళ్ళు ఇంకా ముందుకు వెళ్ళడానికి వాళ్ళకి ఉపయోగపడుతుంది. వాళ్ళ జీవితం ఎంతో ఆనందంగా తీర్చిదిద్దుకోగలుగుతారు. సరే ప్రస్తుతం విద్యా విధానం ఎలా ఉందో తెలుసుకుందాం. ఆ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో విషయ అవగాహన కంటే పరీక్షల్లో మార్కుల కోసం సమాచారాన్ని బట్టీ పట్టే విధానం ఎక్కువగా ఉంది. ఒత్తిడితో కూడినటువంటి విద్య, మార్కులు, ర్యాంకులు మరియు పోటీ పరీక్షల వల్ల విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరుగుతోంది. ఇక ఆచరణాత్మక లోపం కూడా ఉంటోంది. కేవలం పుస్తక జ్ఞానానికి ప్రాధాన్యత ఇస్తూ ఉండడంతో నిజ జీవితానికి అవసరమైన నైపుణ్యాలు అంటే ప్రాక్టికల్ స్కిల్స్ అలాగే ప్రశ్నించే తత్వం విద్యార్థులలో లోపిస్తున్నాయి. విద్య అనేది సేవా భావం కోల్పోయి ప్రైవేట్ సంస్థల చేతుల్లో వ్యాపారంగా మారుతోంది అనే విమర్శలు వస్తున్నాయి. అవి నిజం కూడా. నూతన సంస్కరణల అమలు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం NEP 2020 ద్వారా five plus three plus three plus four (5+3+3+4) విధానం: మాతృభాషకు ప్రాధాన్యత మరియు బహుళ విభాగాల విద్యకు అడుగులు పడుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కావడానికి సమయం పడుతోంది. విద్యా విధానం ఎలా ఉండాలి? అంటే ఆదర్శవంతమైనటువంటి విద్యా విధానం ఉండాలి. నైపుణ్యాధారిత విద్య అంటే skill based education. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాకుండా విద్యార్థికి ఉపాధి లేదా స్వయం ఉపాధి కల్పించే వృత్తి మరియు సాంకేతిక నైపుణ్యాలను చిన్నప్పటి నుంచి నేర్పించాలి. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది మూఢంగా అంగీకరించకుండా ప్రశ్నించే స్వభావాన్ని విశ్లేషణాత్మక, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించేలా సిలబస్ ఉండాలి. అంటే పూర్తిగా వారిలో అవగాహన రావాలి, అలా రావాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తిగా అర్థం అయ్యేటట్టుగా బోధించగలగాలి. అప్పుడే వారిలో ప్రశ్నించే స్వభావం ఉంటుంది. సమగ్ర మూల్యాంకనం కేవలం వార్షిక పరీక్షల ద్వారా కాకుండా విద్యార్థి ప్రవర్తన ప్రాజెక్టులు ఆచరణాత్మక పరితీరు ఆధారంగా నిరంతర సమగ్ర మూల్యాంకనం జరగాలి. అంటే Holistic Evaluation విలువలతో కూడిన విద్య. నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మానసిక ఆరోగ్యం మరియు పర్యావరణ స్పృహను పాఠ్యాంశాల్లో చేర్చాలి. అందుబాటులో నాణ్యమైన విద్య, గ్రామీణ పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా అందరికీ సమానమైన నాణ్యమైన విద్య ప్రభుత్వ పరంగా ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో అందాలి.

అభివృద్ధి పథంలో భారత్

ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉంది? ప్రస్తుతం ప్రపంచంలో-ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి IMF మరియు World Bank నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తోంది. ప్రస్తుత ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థి-తులతో భారత్ పోలికను ఈ క్రింది అంశాల ద్వారా మనం సులభంగా అర్థం చేసుకోవచ్చు. GDP వృద్ధి రేటు పోలిక GDP growth rate, 2026 అంచనాల ప్రకారం ప్రపంచం-లోని ప్రధాన దేశాల వృద్ధి రేటును IMF World Economic Outlook నివేదిక ఇలా పేర్కొంది. భారతదేశం 7% GDP వృద్ధి రేటు. China GDP వృద్ధి రేటు 4.5%. అమెరికా USA GDP వృద్ధి రేటు 2.3%. బ్రెజిల్ GDP వృద్ధి రేటు 2.4%. రష్యా GDP వృద్ధి రేటు 1.1%. European Union 1.2%. (అంటే euro area). ప్రపంచ సగటు global average 3.1%. భారత్ తన సమీప పారిశ్రామిక పోటీ దేశమైన China కంటే దాదాపు రెండు పాయింట్ ఐదు శాతం పాయింట్లు మెరుగైన వృద్ధితో ముందంజలో ఉంది. ఆర్థిక వ్యవస్థ పరిమాణం, ఆరవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. Nominal GDP పరంగా భారత్ ప్రస్తు-తం ప్రపంచంలో ఆరవ స్థానంలో కొనసాగుతోంది. డాలర్ తో పోలిస్తే రూపాయి విలువలో వచ్చిన హెచ్చు తగ్గుల వల్ల ranking లో స్వల్ప మార్పులు కనిపించినప్పటికీ దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయని వి-శ్లేషకులు చెప్తున్నారు. PPP పరంగా మూడవ స్థానం కొనుగోలు శక్తి సామర్థ్యం అంటే purchasing power party PPP ప్రతిపాదకను చూస్తే ప్రతిపాదికన చూస్తే అమెరికా, చైనాల తర్వాత భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. వృద్ధికి ప్రధాన కారణాలు. డ్రైవర్స్ ఆఫ్ గ్రోత్. బలమైన దేశీయ demand ప్రపంచ దేశాల్లో ఎగుమతులు క్షీణించినప్పటికీ భారత్ లో అంతర్గత వినియోగం domestic demand మరియు పండుగల సీజన్ అమ్మకాలు చాలా బలంగా ఉన్నాయి. అక్టోబర్ నెలలో GST వసూళ్లు ఏకంగా 22.9% పెరిగి 2.3 లక్షల కోట్లకు చేరడం దీనికి నిదర్శనం. సర్వీసెస్ మరియు AI. ఊపు Software Business Services ఎగుమతులు మరియు Artificial Intelligence AI రంగానికి సంబంధించిన పె-ట్టుబడులు భారత ఆర్థిక వ్యవస్థను వేగంగా ముందుకు నడిపిస్తున్నాయి. ద్రవ్యోల్బణ నియంత్రణ అమెరికా ఐరోపా దేశాలు ద్రవ్యోల్బణ ఉత్తిర్లను ఎదుర్కుంటూ ఉండగా భారత్లో సగటు ద్రవ్యోల్బణం 4.6%తగ్గడం ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చింది. ఇంక ఎదుర్కుంటున్న సవాళ్లు Key challenges అయితే మిగిలిన అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు భారత్ కొన్ని సవాళ్లను కూడా అధిగమించాల్సి ఉంది. తక్కువ తలసరి ఆదాయం per capital per capita GDP. దేశం మొత్తం GDP పెద్దదే అయినప్పటికీ నూట నలభై కోట్లకు పైగా ఉన్న భారీ జనాభా కారణంగా భారత్ తలసరి ఆదాయం సుమారు రెండు వేల ఏడు వందల డాలర్ల నుండి రెండు వేల ఎనిమిది వందల డాలర్లు గానే ఉంది. ఇది అమెరికా, చైనా వంటి దేశాల కంటే చాలా తక్కువ. ఉపాధి కల్పన: పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా పారిశ్రామిక రంగంలో మరిన్ని ఉద్యోగాలను



సృష్టించడం దేశానికి ఒక సవాలుగా మారింది. అంతర్జాతీయ ముడి చమురు ధరలు: భారత్ తన చమురు అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతుంది. ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతల వల్ల చమురు ధరలు పెరిగితే అది భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. మొత్తంగా చూస్తే అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీల ఆర్థిక వృద్ధి నమ్మదించిన ప్రస్తుత తరుణంలో భారత్ తన బలీయమైన అంత-ర్గత మార్కెట్టు మరియు సేవారంగాల బలంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన engine లా పని-చేస్తోంది. 2030 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనే దిశగా భారత్ అడుగులు వేస్తోంది.

పశ్చిమాసియా సంక్షోభం ఉన్నా భారత ఆర్థిక వృద్ధి బలంగానే ఉంది - ప్రధాని మోడీ

పశ్చిమాసియా సంక్షోభం ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతున్నా మన ఆర్థిక వ్యవస్థ బలంగా దూసుకు వెళుతోందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. వచ్చే పది, పదకొండు ఏళ్ళలో దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యానికి అదనంగా ఐదు వందల గిగా వాట్లు జతవుతుందని ఆయన అంచనా వేశారు. సోమవారం ఇక్కడ జరిగిన భారత్ రెన్యూవబుల్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2026 ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ శిలాజ ఇతర ఇంధన సామర్థ్యం ప్రస్తుతం మూడు వందల గిగా వాట్లకు పైగా ఉంది. 2030 కల్లా ఐదు వందల గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరగలం. వచ్చే పది పదకొండు ఏళ్ళలో అదనంగా ఐదు వందల గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జత చేయాలి. ఇది సవాలే అయినా ఖచ్చితంగా చేయాల్సిందేనని అన్నారు. గత పది ఏళ్లలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని మన దేశం పెంచుకొని ఉండకపోతే ప్రపంచంలోని ఇంధన సంక్షోభం తీవ్రంగా ఉండేదన్నారు. పునరుత్పాదక ఇంధనంలో భారీ పెట్టుబడి అవకాశాలున్నాయని భారత్ లో పెట్టుబడులు పెట్టాలని investors లకు మోడీ పిలుపునిచ్చారు. దశాబ్దం చివరకు ఈ రంగంలో ఇరవై లక్షల కోట్లకు పైగా పెట్టుబడి అవకాశాలు రాగ-లవని ప్రధాని మోడీ అంచనా వేశారు. సౌర పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామి మూడు దేశాల్లో భారత్ ఉందని మోడీ పేర్కొన్నారు. బలమైన వృద్ధి ఉన్నా భారత్ ఆరవ rank కు ఎందుకు పడిపోయింది? IMF రెండు వేల ఇరవై ఆరు నివేదిక ప్రకారం నామమాత్రపు GDP లో భారత్ ఆరవ అతిపెద్ద ఆర్థిక వ్య-వస్థగా నిలిచిపోయింది. రూపాయి క్షీణత జపనీస్ యెన్, బ్రిటిష్ పౌండ్ బలం దీనికి ప్రధాన కారణాలని నిపుణులు అంటున్నారు. ఇది ఆర్థిక బలహీనతకు సంకేతం కాదు. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. IMF International Monetary Fund విడుదల చేసిన 2026 ఏప్రిల్ ప్రపంచ ఆర్థిక దృక్పథ నివేదిక ప్రకారం నామమాత్రం GDP పరంగా భారత్ ప్రస్తుతం ప్రపంచంలోని ఆ-ఆరవ ఆ-అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. అమెరికా, చైనా తొలి రెండు స్థానాల్లో కొనసాగుతుండగా జర్మనీ మూడో స్థానంలో ఉంది. Japan, United Kingdom నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి. సుమారు నాలుగు trillion డాలర్లకు పైగా GDP తో భారత్ ఈ group కు కొద్దిగా దిగువన ఉంది. అయితే ఈ rank మార్పు దేశ ఆర్థిక బలహీనతకు సా-సంకేతం కాదని నిపుణులు చెబుతున్నారు. Geojit Investments Limited Chief Investment Strategist Doctor వి కె విజయ్ కుమార్ ప్రకారం రూపాయి విలువ క్షీణతే ప్రధాన కారణం. 2026 ఆర్థిక సంవత్సరంలో డాలర్ తో పోలిస్తే రూపాయి సుమారు పదకొండు శాతం పడిపోవడం వల్ల GDP డాలర్లలో తగ్గినట్లు కనిపిస్తుంది. అదే సమయంలో Japanese Yen British pound బలప-డటంతో ఆ దేశాలు భారత్ ను అధిగమించాయి. ఇక Informerix ratings Chief Economist మనో-రంజన్ శర్మ ఈ పరిణామాన్ని మూడు దెబ్బల ప్రభావంగా అభివర్ణించారు. Currency మార్పులు, గణాంక

సవరణలు, బాహ్య ఒత్తిళ్లు కలిసి ఈ పరిస్థితిని తీసుకువచ్చాయని ఆయన అన్నారు. ముఖ్యంగా పశ్చిమ ఆసియా ఉద్రిక్తత ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు పెరగడం, current ఖాతా లోటు విస్తరించడం రూపాయిపై ఒత్తిడిని పెంచిందని వివరించారు. ప్రపంచ GDP ranking లో US dollar లలో లెక్కించబడటం వల్ల మారకపు రేట్ల మార్పులు దేశాల స్థానాలను తాత్కాలికంగా ప్రభా-ప్రభావితం చేస్తాయి. IMF అంచనాల ప్రకారం భారత్ ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుంది. దీంతో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యం మారలేదు. అయితే ఆ గమ్యాన్ని చేరుకునే సమయం కొద్దిగా ఆలస్యమై 2028, 2030 మధ్యకు మారే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. నిజంగానే భారత్ ఆర్థిక సంక్షోభంలో ఉందా? భారత్ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రస్తుతం రెండు విభిన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఒకటి ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ దూసుకుపోతుందనే వాదన మరొకటి నిరుద్యోగం. భారత ఆర్థిక వ్యవస్థ గురించి ప్రస్తుతం రెండు విభిన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఒకటి ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ దూసుకుపోతోందనే వాదన, మరొకటి నిరుద్యోగం, ధరల భారం, ఆదాయ అసమానతలతో సామాన్య ప్రజలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని విమర్శ. ఈ రెండింటిలో ఏది నిజం? ప్రస్తుతం భారత్ ను ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశంగా పేర్కొనడానికి అవసరమైన పరిస్థితులు కనిపించటం లేదు. ఆర్థిక సంక్షోభం అంటే వృద్ధి రేటు కుప్పకూలడం, విదేశీ మారక నిల్వలు క్షీణించడం, కరెన్సీ విలువ తీవ్రంగా పడిపోవడం, బ్యాంకింగ్ వ్యవస్థ దెబ్బతినడం, ద్రవ్యోల్బణం అ-అదుపు తప్పడం వంటి లక్షణాలు ఒకేసారి కనిపించాలి. కానీ అలాంటి పరిస్థితి లేదు. ప్రపంచ బ్యాంకు, IMF, RBI అంచనాల ప్రకారం భారత ఆర్థిక వృద్ధి రేటు ఆరు శాతం కంటే ఎక్కువగా కొనసాగుతోంది. అమెరికా, జర్మనీ, జపాన్, బ్రిటన్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు మందగమనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ స్థాయి వృద్ధిని కొనసాగించడం గమనార్హం. దేశ GDP ఇప్పటికే నాలుగు trillion డాలర్ల మార్కును దాటగా వచ్చే కొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే అవకాశం ఉందని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. అయితే GDP పెరుగుదల మాత్రమే ఆర్థిక ఆరోగ్యానికి పూర్తి సూచిక కాదు. అసలు ప్రశ్న ఏమిటంటే ఈ వృద్ధి ఫలితాలు ఎంతమంది ప్రజల జీవితాల్లో కనిపిస్తున్నాయి. ఇక్కడే భారత ఆర్థిక వ్యవస్థ లోని ప్రధాన వైరుధ్యం బయట పడుతోంది. దేశ stock market లు record స్థాయిలో ఉన్నాయి. corporate లాభాలు పెరుగుతున్నాయి విదేశీ పెట్టుబడులు కొనసాగుతున్నాయి. మౌలిక సదుపాయాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. కానీ, అదే సమయంలో విద్య, వైద్యం, గృహ నిర్మాణం, ఆహార వ్యయాలు మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. అధికారిక ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉన్నప్పటికీ, కుటుంబాల నెలవారీ ఖర్చులు మాత్రం తగ్గడం లేదు. అందుకే గణాంకాలు ఒకటి చెబితే... ప్రజల అనుభవాలు మరొకటి చెబుతున్నాయి. భారత్ ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు నిరుద్యోగం కంటే నాణ్యమైన ఉపాధి కొరత. ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువత ఉద్యోగ market లోకి ప్రవేశిస్తున్నా, వారి విద్యార్హతలకు తగిన ఉద్యోగాల సృష్టి జరగడం లేదు. ఉన్నత విద్య పూర్తి చేసిన అనేక మంది యువకులు తక్కువ వేతనాలతో పనిచేయడం లేదా ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల పాటు ఎదురు చూడడం సాధారణం అయింది. ఇది కేవలం ఉపాధి సమస్య కాదు. దేశ మానవ వనరుల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నామనే సంకేతం.

వార్తా విశేషాలు

విదేశీ పౌరుల వసతి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి: నల్లగొండ ఎస్పీ

విదేశీ పౌరులకు వసతి కల్పించే వారు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, హాస్టళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రైవేట్ ఇళ్ల యజమానులు విదేశీ పౌరుల రాకపోకల వివరాలను నిర్ణీత సమయంలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ నిబంధనలు భారతదేశ విదేశీ పౌరుడు (OCI) కార్డుదారులు, నేపాల్, భూటాన్ పౌరులతో సహా వర్తించే విదేశీ పౌరులందరికీ వర్తిస్తాయని పేర్కొన్నారు. నమోదు చేసిన వివరాలను ఏడాది పాటు భద్రపరచాలని సూచించారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఉల్లంఘించే సంస్థలు, వ్యక్తులు, విదేశీ అతిథులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

సైనికులతో కలిసి ప్రధానమంత్రి దీపావళి వేడుకలు

వామపక్ష తీవ్రవాద ప్రభావం నుంచి అభివృద్ధి, భద్రతకు ప్రతీకగా మారిన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంవత్సరం దీపావళి వేడుకలు జరుపుకోనున్నారు. గత 12 సంవత్సరాలుగా సైనికులతో కలిసి దీపావళి జరుపుకోవడాన్ని సంప్రదాయంగా కొనసాగిస్తున్న ఆయన.. సియాచిన్, కార్గిల్, రాజౌరి, లోంగేవాలా, లెప్చా, హర్సిల్ వంటి కీలక సైనిక ప్రాంతాలను సందర్శించారు. గత సంవత్సరం స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో నౌకాదళ సిబ్బందితో పండుగ చేసుకున్నారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడేందుకు విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది సేవలు, త్యాగాలను ఈ సందర్భంగా ప్రధానమంత్రి గుర్తించనున్నారు.

మెట్రో–ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలు తగ్గింపు

హైదరాబాద్ లో మెట్రో, ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీపావళి కానుకగా ప్రయాణ ఖర్చుల భారం తగ్గించి, ప్రజా రవాణాను మరింత అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. రోజువారీ ఉమ్మడి పాస్ ధర 400 రూపాయల నుంచి 275 రూపాయలకు తగ్గింది. ఈ పాస్‌తో రోజుకు నాలుగు సింగిల్ జర్నీలు చేయవచ్చు. నెలవారీ పాస్ ధర 8 వేల 500 నుంచి 4 వేల రూపాయలకు తగ్గింది. నెలలో గరిష్ఠంగా 50 రౌండ్ ట్రిప్పులకు అనుమతి ఉంటుంది. కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమల్లోకి వస్తాయి.

సీఐడీ రూపొందించిన ఏడు నూతన డిజిటల్ సేవలు ప్రారంభం

తెలంగాణ పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేస్తూ సరికొత్త శకానికి నాంది పలికింది. నేర పరిశోధనలో జవాబుదారీతనం పెంచే లక్ష్యంతో నేర పరిశోధన విభాగం... సీఐడీ రూపొందించిన ఏడు నూతన డిజిటల్ సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ప్రారంభించారు.

పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌ల నమోదు, పిటిషన్ల పరిష్కారం, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఈ-చలాన్ల వంటి సేవలపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించేందుకు 'సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్' ను ఏర్పాటు చేశారు. అలాగే మహిళలు, చిన్నారుల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 భరోసా కేంద్రాలను ఒకే గొడుగు కిందికి తెస్తూ ప్రత్యేక 'భరోసా సాఫ్ట్‌వేర్'ను అందుబాటులోకి తెచ్చారు. ఇక సీఐడీ సమగ్ర సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌తో పాటు, జైళ్ల నుంచి విడుదలయ్యే నిందితుల కదలికలపై నిఘా ఉంచేందుకు 'జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్' ను ఈ-ప్రిజన్స్, సీసీటీఎన్ఎస్‌లతో అనుసంధానించారు.

ఇక నేర పరిశోధన రంగంలో విప్లవాత్మక మార్పుగా 9.8 లక్షల ఫొటోల డేటాతో రూపొందించిన 'మొబైల్ ఫేస్ సెర్చ్ యాప్' ద్వారా కేవలం 15 సెకన్లలోనే అనుమానితులు, తప్పిపోయిన వ్యక్తులు, గుర్తుతెలియని మృతదేహాల ముఖాలను సరిపోల్చవచ్చు. అంతేకాకుండా, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఘటనా స్థలంలో ఆండ్రాయిడ్ ఫోన్ల సాయంతోనే వేలిముద్రలను సేకరించి సెకన్లలో సరిపోల్చే 'క్రైమ్ సీన్ ఛాన్స్ ప్రింట్ యాప్'ను ప్రవేశపెట్టారు. దర్యాప్తును మరింత పకడ్బందీగా నిర్వహించి న్యాయస్థానాల్లో నేర నిరూపణ శాతాన్ని పెంచేందుకు వీలుగా శారీరక, ఆస్తి నేరాలు, మహిళలపై నేరాలకు సంబంధించి ఐదు సంపుటాల ప్రామాణిక కార్యాచరణ మార్గదర్శకాలను డీజీపీ విడుదల చేశారు.

యూఏఈ ప్రయాణికులకు హెల్త్ ఇన్సూరెన్స్ తప్పనిసరి: భారత రాయబార కార్యాలయం

యూఏఈకి వెళ్లే భారతీయ సందర్శకులు, పర్యాటకులు ప్రయాణానికి ముందే తప్పనిసరిగా తగిన మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని భారత రాయబార కార్యాలయం సూచించింది. అనుకోని వైద్య అత్యవసరాల్లో భారీ ఆసుపత్రి బిల్లులు భారంగా మారకుండా క్యాష్‌లెస్ సదుపాయం, భారత్‌కు తరలించే ఖర్చులు ఉండే పాలసీలు ఎంచుకోవాలని, అక్కడ నివసిస్తున్న వారు కూడా తమ ఇన్సూరెన్స్ కవరేజీని సరిచూసుకోవాలని స్పష్టం చేసింది.
పర్యాటక, సందర్శక వీసాలపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వెళ్లే భారతీయ పౌరులు ప్రయాణానికి ముందే తగిన వైద్య బీమా (మెడికల్ ఇన్సూరెన్స్) తీసుకోవాలని భారత ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు అబుదాబిలోని భారత రాయబార కార్యాలయం, దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్ సంయుక్తంగా అధికారిక ట్రావెల్ అడ్వైజరీని విడుదల చేశాయి. యూఏఈలో పర్యటిస్తున్న సమయంలో అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యం లేదా అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురై, భారీ ఆసుపత్రి బిల్లులు చెల్లించలేక పలువురు భారతీయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటనలు తమ దృష్టికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి.

క్యాష్‌లెస్ సదుపాయం, స్వదేశానికి తరలింపు కవరేజీ ఉండాలి.

పర్యాటకం లేదా కుటుంబ సభ్యులను కలిసేందుకు వెళ్లే భారతీయులు తీసుకునే ఇన్సూరెన్స్ పాలసీల్లో క్యాష్‌లెస్ వైద్య సేవలతో పాటు, అత్యవసర సమయాల్లో వైద్య కారణాల రీత్యా తిరిగి భారత్‌కు తరలించే (మెడికల్ రిపాట్రియేషన్) ఖర్చులు కూడా కవర్ అయ్యేలా చూసుకోవాలని అడ్వైజరీలో స్పష్టం చేశారు. కేవలం సందర్శకులు మాత్రమే కాకుండా.. యూఏఈలో ఉద్యోగ వీసాలు లేదా డిపెండెంట్ వీసాలపై నివసిస్తున్న భారతీయులు సైతం తమ ప్రస్తుత వైద్య బీమా అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు సరిపోతుందో లేదో సరిచూసుకోవాలని అధికారులు సూచించారు.

దేశవ్యాప్తంగా 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0' ను ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

7 దేశవ్యాప్తంగా 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0' ను ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీలో 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0'ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రారంభించారు. పెన్షనర్లు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే సులభంగా జీవిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. వికసిత్ భారత్ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల ఆర్థిక భద్రత కీలకమని, పెన్షన్ అదాలత్‌ల ద్వారా సేవలను మరింత వేగవంతం చేశామని పేర్కొన్నారు.

పింఛనుదారుల జీవన ప్రమాణాలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ దిల్లీలో దేశవ్యాప్త 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0' ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్ల సౌలభ్యం కోసం చేపట్టిన అత్యంత ముఖ్యమైన చర్యల్లో ఈ కార్యక్రమం ఒకటని పేర్కొన్నారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల పాత్ర కీలకం: జితేంద్ర సింగ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సాధనలో సీనియర్ సిటిజన్లతో సహా ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో వారు నిరంతరం భాగస్వాములు కావడానికి వారి ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు తమ వార్షిక జీవిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించేందుకు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను, ఇబ్బందులను తొలగించడమే ఈ డిజిటల్ ప్రచార ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. పెన్షన్ అదాలత్‌ల నిర్వహణ, పాతబడిన నిబంధనల తొలగింపు వంటి సంస్కరణల ద్వారా పింఛను సేవలను ప్రభుత్వం మరింత

భద్రతా దళాల సేవలను కొనియాడిన ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా

దేశంలో నక్సలిజాన్ని అరికట్టడంలో భద్రతా దళాలు చూపిన ధైర్యసాహసాలు, అంకితభావాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు.ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ప్రధానమంత్రి మోదీ, నక్సలిజం ఇక గతమని, అభివృద్ధి పథమే దేశానికి ముందున్న మార్గమని పేర్కొన్నారు. నక్సలిజం నిర్మూలనలో కీలక పాత్ర పోషించిన భద్రతా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో భద్రతా దళాలతో కలిసి జరుపుకున్న దీపావళి వేడుకలు ప్రత్యేకమైనవిగా, చిరస్మరణీయమైనవిగా ప్రధానమంత్రి అభివర్ణించారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ, దేశ రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందితో కలిసి దీపావళి జరుపుకునే సంప్రదాయాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారని తెలిపారు.నక్సలిజం ప్రభావం నుంచి దేశం విముక్తి దిశగా సాగుతున్న నేపథ్యంలో, గత ఐదు దశాబ్దాల్లో ఈ తరహాలో బస్తర్‌లో దీపావళి జరుపుకోవడం ఇదే తొలిసారని అమిత్ షా తెలిపారు.దేశ భద్రత, శాంతి కోసం ప్రాణత్యాగం చేసిన భద్రతా సిబ్బంది ధైర్యసాహసాలు, త్యాగాలకు ఈ వేడుకలను అంకితం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాస్‌పోర్ట్, ఎన్ఐడీ కోసం షేక్ హసీనా దరఖాస్తు.. బంగ్లాదేశ్ తిరుగు ప్రయాణానికి సన్నాహాలు

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నూతన పాస్‌పోర్ట్, ఎన్ఐడీ జారీ చేయాలని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను కోరారు. డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వెళ్లి న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు ద్వైపాక్షిక ప్రత్యర్పణ ఒప్పందం ప్రకారం హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. భారత్ తనకు ఆశ్రయం కల్పించడంపై హసీనా కృతజ్ఞతలు తెలిపారు.

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా తన స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా నూతన బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు కార్డు (ఎన్ఐడీ) జారీ చేయాలని కోరుతూ దిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను ఆశ్రయించారు. ఈ విషయాన్ని ఆమె రాజకీయ పార్టీ అవామీ లీగ్ సోమవారం ప్రకటించింది. గతంలో అధికారంలో ఉన్న ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం షేక్ హసీనా ప్రస్తుత పత్రాలను రద్దు చేసిన నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.

డిసెంబర్‌లో స్వదేశానికి.. న్యాయ ప్రక్రియను ఎదుర్కొంటానని వెల్లడి

లండన్‌కు చెందిన మ్యాట్రిక్స్ ఛాంబర్స్ న్యాయవాదుల ద్వారా హసీనా దరఖాస్తు సమర్పించినట్లు అవామీ లీగ్ తెలిపింది. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలు, బంగ్లాదేశ్ పౌరసత్వ హక్కుల ప్రకారం దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. దాదాపు రెండేళ్లకు పైగా భారత్‌లో నివసిస్తున్న హసీనా, రాబోయే డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లి తనపై నమోదైన న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు పునరుద్ఘాటించారు. తనపై అరెస్టులు, దాడులు జరిగే ప్రమాదం ఉన్నప్పటికీ దేశ ప్రజల కోసం వెనకడుగు వేయబోనని స్పష్టం చేశారు. తనకు ఆశ్రయం కల్పించిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఈ20 పెట్రోల్ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే సరఫరా: కర్ణాటక ప్రభుత్వ ఆరోపణలను తోసిపుచ్చిన కేంద్రం




దేశంలో ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సరఫరా చేస్తున్న ఈ20 పెట్రోల్ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ తెలిపింది. కర్ణాటకలో ఇథనాల్ ఎక్కువగా కలుపుతున్నారన్న ఆరోపణలను కొట్టిపారేసింది. కర్ణాటకలో పరీక్షించిన 56 నమూనాల్లో ఇథనాల్ 19 నుంచి 20 శాతమే ఉందని, నాణ్యతా పరీక్ష వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓఎంసీలు కోరినట్లు వెల్లడించింది.

దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు సరఫరా చేస్తున్న ఈ20 (E20) పెట్రోల్ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు పంపిణీ చేసే ఈ20 ఇంధనం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ఐఎస్ 17021 (IS 17021) ప్రమాణాల ప్రకారమే ఉందని తెలిపింది. కర్ణాటకలోని కొన్ని రిటైల్ కేంద్రాల్లో విక్రయిస్తున్న ఇంధనంలో ఇథనాల్ శాతం పరిమితికి మించి ఉందంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను కేంద్ర మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది.

పరిశీలనలో నిబంధనల మేరకే ఇథనాల్ శాతం

దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సేకరించిన 893 నమూనాలను పరీక్షించగా అన్నీ నిర్దేశిత నిబంధనల మేరకే ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వివరించింది. కర్ణాటక నుంచి సేకరించిన 56 నమూనాలు కూడా ఐఎస్ 17021 ప్రమాణాలకు లోబడి ఉన్నాయని, వాటిలో ఇథనాల్ శాతం 19 నుంచి 20 శాతంగా మాత్రమే నమోదైనట్లు పేర్కొంది. చట్టబద్ధమైన, సాంకేతిక పద్ధతుల్లో పరీక్షలు నిర్వహించకుండా నివేదికలు ఇవ్వడాన్ని ఆయిల్ కంపెనీలు ఇప్పటికే తిరస్కరించాయి. కర్ణాటక ప్రభుత్వం పేర్కొన్న ఫలితాలకు సంబంధించిన శాంప్లింగ్ పత్రాలు, ల్యాబ్ నివేదికలు, పరీక్షా విధాన వివరాలను తమకు అందజేయాలని ఓఎంసీలు కోరాయి. వినియోగదారులకు చేరేలోగా సరఫరా వ్యవస్థ అంతటా పకడ్బందీ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.



కుసుమాంజలి- ఆధ్యాత్మిక జ్ఞాన సుధ



డా. శనగవరపు కృష్ణమూర్తి శాస్త్రి

నేను ఆధ్యాత్మిక వేత్తను కాను.
కవిని కాను. రచయితను కాను.
ఒక సామాన్య హోమియో వైద్యుడిని మాత్రమే.
నా 76 సంవత్సరాల జీవితానుభవంలో వివిధ గురువుల వద్ద విన్న విషయాలు,
పుస్తక పఠనం ద్వారా తెలుసుకున్న విషయాలు, వేద విదుల సాన్నిహిత్యంలో గ్రహించిన ఆధ్యాత్మిక తత్త్వా-లు — ఇవన్నీ నా మనసులో ఎన్నో ఆలోచనలకు, అనుభూతులకు కారణమయ్యాయి. ఈ తత్త్వాలు అనంతాలు . నా బోటి వారి ఆలోచనలకు అందనవి. ఆ అనుభవాలలో నాకు అర్థమైన కొన్ని విషయాలను అక్షర రూపంలోకి తీసుకువచ్చి, వాటిని కొద్దిగా సరళమైన భాషలో అందించాలనే ఒక చిన్న ప్రయత్నమే ఈ “కుసుమాంజలి”.
ఇది పాండిత్య ప్రదర్శన కాదు.
నా అనుభవాల నుండి, నా అవగాహన నుండి, నాకు కలిగిన ఆత్మచింతన నుండి వెలువడిన కొన్ని భావాలను మీ ముందుంచే వినమ్ర ప్రయత్నం మాత్రమే.
ఈ కుసుమాంజలిలోని భావాలు పాఠకులలో కొంతైనా ఆత్మచింతనను, తాత్త్విక విచారణను కలిగిస్తే, నా ప్రయత్నం సార్థకమైనదిగా భావిస్తాను.
—డా. శనగవరపు కృష్ణమూర్తి శాస్త్రి

నాకు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ నేను వ్రాసిన ప్రతి రచనలో తాను పాలు పంచుకుంటూ ప్రథమ పాఠకురాలిగా ఉన్న నా ధర్మపత్ని లక్ష్మికి ప్రేమతో

మాయ
మహా జిత్తులది
ప్రపంచంతో పొత్తును పెట్టి
పరమాత్మను మరిపిస్తుంది
ప్రకృతితో బంధం పెంచి సకృతి వైపు నడవనీయనిది

ఈ కవిత భారతీయ వేదాంతంలో అత్యంత కీలకమైన "మాయ" అనే భావనను, దాని స్వభావాన్ని చాలా సులభంగా, లోతుగా వివరిస్తుంది. ఈ కవితలోని ప్రతి పాదం వెనుక ఉన్న తాత్విక విశ్లేషణ:
విభాగాల వారీగా తాత్విక విశ్లేషణ
1. "మాయ / మహా జిత్తులది"
అర్థం: మాయ అనేది అత్యంత ఉపాయము, చమత్కారము కలిగినది.
విశ్లేషణ: మాయను ఇక్కడ ఒక సమర్థవంతమైన శక్తిగా వర్ణించవచ్చు . ఇది మనిషికి తెలియకుండానే అతని ఆలోచనలను, మనస్సును భ్రమలో ముంచెత్తుతుంది. ఇది కేవలం అజ్ఞానం మాత్రమే కాదు, అస-త్యమైన దానిని సత్యంగా నమ్మించే ఒక క్రియాశీల శక్తి.
2. "ప్రపంచంతో పొత్తును పెట్టి / పరమాత్మను మరిపిస్తుంది"
అర్థం: బాహ్య ప్రపంచంతో బంధాన్ని పెంచి, సృష్టికర్త అయిన పరమాత్మను మరచిపోయేలా చేస్తుంది.

విశ్లేషణ: ఇంద్రియ సుఖాలు, లౌకిక విషయాలు, భౌతిక సంబంధాల పట్ల మనిషికి ఆకర్షణ పెరిగేలా మాయ చేస్తుంది. ఈ క్రమంలో మనిషి తన అంతరంగంలో ఉండే పరమాత్మ స్వరూపాన్ని (ఆత్మజ్ఞానాన్ని) పూర్తిగా విస్మరిస్తాడు.

3. "ప్రకృతితో బంధం పెంచి / సుకృతి వైపు నడవనీయనిది"

అర్థం: భౌతిక రూపాలు/ప్రకృతి పట్ల మోహాన్ని పెంచి, సన్మార్గం లేదా ఆత్మోద్ధరణ (సుకృతి) వైపు అడుగులు వేయనివ్వదు.

విశ్లేషణ: సాంఖ్య, వేదాంత దర్శనాల ప్రకారం 'ప్రకృతి' (భౌతిక ప్రపంచం) పట్ల విపరీతమైన మమకారం మనిషిని సంసార చక్రంలో బంధిస్తుంది. ఈ బంధం వల్ల మనిషికి ధర్మం, సన్మార్గం మరియు ఆధ్యాత్మిక పురోగతి (సుకృతి) వైపు పయనించే ధ్యాస తగ్గుతుంది.

కవితలోని ముఖ్యమైన అంశాలు

అంశంవిశ్లేషణ

తాత్విక మూలం అద్వైత వేదాంతం చెప్పే ఆవరణ శక్తి (సత్యాన్ని కప్పిపుచ్చేది), విక్షేప శక్తి (లేనిదాన్ని ఉన్నట్లు చూపేది).

జ్ఞానం

మాయ మాయలో పడక

పరమార్థమైన పరమాత్మను గ్రహించడం

జ్ఞానం అంటే కేవలం పుస్తకాల ద్వారా పొందే సమాచారం కాదు; మాయ యొక్క నిజరూపాన్ని గుర్తించి, శాశ్వతమైన పరమాత్మ తత్త్వాన్ని అనుభూతి చెందడమే నిజమైన జ్ఞానం.

భారతీయ తత్వశాస్త్రం ప్రకారం, ఈ జగత్తు అంతా మాయతో నిండి ఉంది. అనవసరమైన భ్రమలు, తాత్కాలికమైన ఆకర్షణల వెనుక పడకుండా ఉండటమే ఆధ్యాత్మిక ప్రగతికి మొదటి మెట్టు.

జ్ఞాన మార్గం - 3 ముఖ్య అంశాలు:

మాయను గుర్తించడం: కనిపించే ప్రతిదీ నిత్యం కాదని, మార్పు చెందే ప్రపంచం వెనుక మారని సత్యం ఒకటి ఉందని తెలుసుకోవడం.

వివేకము (ఆత్మ-అనాత్మ విచారణ): శాశ్వతమైనది ఏది? తాత్కాలికమైనది ఏది? అని విచారించి, భ్రమలను తొలగించుకోవడం.

పరమాత్మ ప్రాప్తి: మాయ కమ్మేసిన ముసుగును తొలగించి, తనలోనే ఉన్న అంతరాత్మను, పరమాత్మ రూపాన్ని దర్శించడమే మోక్షం లేదా జ్ఞాన సిద్ధి.

"అసతోమా సద్గమయ | తమసోమా జ్యోతిర్గమయ | మృత్యోర్మా అమృతంగమయ ||"

(అసత్యం నుంచి సత్యానికి, చీకటి (అజ్ఞానం) నుంచి వెలుగుకి (జ్ఞానానికి), మరణం నుంచి అమరత్వానికి నడిపించేదే నిజమైన ఆధ్యాత్మిక సాధన.)

అద్వైతంలో రజ్జు-సర్ప భ్రాంతి (తాడు-పాము) ఉదాహరణ యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

అద్వైత వేదాంతంలో అత్యంత ప్రసిద్ధమైన, ప్రభావవంతమైన దృష్టాంతం "రజ్జు-సర్ప భ్రాంతి" (తాడును చూసి పాము అనుకోవడం). వేదాంత సంక్లిష్ట భావనలను సాధారణ మానవుడికి సులభంగా అర్థమయ్యేలా చెప్పడమే ఈ ఉదాహరణ యొక్క ముఖ్య ఉద్దేశం.

రజ్జు-సర్ప భ్రాంతి ఉదాహరణ

మసక చీకటిలో నేలపై పడి ఉన్న ఒక తాడును (రజ్జు) చూసి, ఒక వ్యక్తి అది పాము (సర్పం) అనుకొని భయపడతాడు. గుండె వేగంగా కొట్టుకుంటుంది, చెమటలు పడతాయి, భయంతో పరుగులు తీస్తాడు.

(ఇంకా వుంది)

కాశీమజిలీ కథలు

(మధిర సుబ్బన్న దీక్షితులు)

డా. మాదిరాజు బ్రహ్మానంద రావు



పురుషద్వేషిణికి విక్రమసింహుని చూసిన మొదలుగా అతనిపై ప్రేమ పుట్టడం వల్ల వెంటనే ఆమె వివాహానికి అంగీకరించింది. ఇంతవరకు పెండ్లికి ఒప్పుకోని కూతురు పెండ్లికిఒప్పుకున్నందుకు రాజు చాలా సంతోషపడ్డాడు. అప్పుడు బహుశ్రుతుడు బెట్టుగా రాజుతో "మారాజు అంత త్వరగా ఈ వివాహానికి అంగీకరించడు. కానీ నేను అతన్ని ఇంటికి తీసుకువెళ్లి ఏదో విధంగా ఆతనిని నా శాయశక్తుల పెండ్లికి ఒప్పిస్తాను". అంటూ విక్రమసింహునితో కలిసి సభనుండి వెళ్లిపోయాడు. మరునాడు బహుశ్రుతుడు " తమ రాజు వనితాద్వేషుడైనా-అతికష్టంపై పురుషద్వేషిణిని వివాహమాడటానికి ఒప్పుకున్నా"డని రాజుకు కబురు పంపాడు. భానుమంతుడు కూడా ఆనందంతో తన కుమార్తె విక్రమసింహునితో వివాహం జరిపించాడు. కొంతకాలం భానుమంతుని రాజ్యంలో అత్తవారింటి సౌఖ్యాలను అనుభవించిన తరువాత విక్రమసింహుడు- భార్యతో మంత్రి బహుశ్రునితో కూడా స్వరాజ్యానికి వెళ్లి రాజసుఖాలనుభవిస్తూ కలకాలం రాజ్య పాలన చేసి కీర్తిని పొందాడు.

"ఓ గోపా! నీవు చూసిన చిత్రపటంలోని పురుషద్వేషిణి కథను విన్నావుకదా! మనమింకా కాశీకి బయలుదేరుదాం". అంటూ మణిసిద్ధుడు తన శిష్యుడు గోపునితో కాశీ వైపునకు బయలుదేరాడు.

_*శ్రీకృష్ణదేవరాయలు కథ*_

మణిసిద్ధుడు శిష్యుడైన గోపునితో కాశీయాత్రలో మరో మజిలీ చేరుకున్నాడు. అక్కడో సత్రంలో బసచేసారు. మార్గమధ్యంలో గోపునకు ఒక వింతైన విగ్రహం కనిపించింది. అది రాతితో గాని, మట్టితో గాని చేయబడలేదు. అది దేవతా శిల్పం కాదు. సజీవ పురుష విగ్రహం వలె ఉంది. దానికి ఉత్సవాలు చేస్తున్నారు. ఈ వింత విగ్రహం గురించిన కథను చెప్పమంటూ గోపుడు గురువైన మణిసిద్ధుని కోరాడు. మణిసిద్ధుడు దివ్యమణిని ముందుంచుకొని ప్రార్థన చేసి ఆ విగ్రహం వెనుక ఉన్న కథనంతా తెలుసుకొని శ్రీకృష్ణదేవరాయల కథగా ఈ విధంగా చెప్పసాగాడు.

పూర్వం ఆంధ్ర దేశాన్ని నరసింహదేవరాయలు ధర్మబద్ధంగా పాలించే సమయంలో హఠాత్తుగా అతని ప్రధానమంత్రి చనిపోయాడు. మంత్రి లేకపోతే రాజ్యపాలన అంత సులువు కాదని గ్రహించిన రాజు తెలివిగల మంత్రికోసం దేశమంతా చాటింపు వేయించాడు. మంత్రి పదవిని ఆశించిన ఎంతోమంది మేధావులు, కీర్తి ప్రతిష్ఠలు కలిగిన వారు మంత్రి పదవిని ఆశించి వచ్చారు కాని- వారిలో ఎవరికీ మంత్రి కాదగిన లక్షణాలు లేవని తెలుసుకున్నాడు. 'తన దేశపౌరులలో ఎవరికి మంత్రిత్వాన్ని నెరిపే తెలివి లేదా' అని విచారింపసాగాడు. హఠాత్తుగా రాజుకు ఒక మంచి ఆలోచన కలిగింది. ఒక కాగితంపై నాలుగంగుళాలు కలిగిన ఒక సిరాగీతను వ్రాసి దానిని భటులకిచ్చి వారితో 'మీరీ కాగితాన్ని పట్టుకొని దేశమంతా తిరిగి ఈ కాగితంపై ఉన్న గీతను చెరపకుండానే చిన్నగీతగా మార్చగలరా? అని ప్రతి ఒక్కరిని అడగండి. ఈ గీతను చిన్నది-

గా చేయగలవాడిని నా వద్దకు తీసుకొని రండి' అని ఆదేశించాడు. ఆ కాగితాన్ని పట్టుకొని భటులు అనేక పట్టణాలు తిరిగారు. ఆ గీతను చూచిన ప్రతివారు 'ఉన్న గీత ముట్టుకోకుండా చిన్నదవుతుందా' అని ఆక్షేపించసాగారు. కానీ ఒక్కరు దాన్ని ఎట్లా చిన్నది చేయాలా అని ఆలోచించే ప్రయత్నం చేయలేదు. భటులు అనేక ప్రదేశాలు తిరుగుతూ చివరకు ఒక అగ్రహారానికి వచ్చారు. అగ్రహారంలోని జనులు మొదట హేళన చేసినా-చివరకు 'ఇక్కడి పాఠశాలలో చదువుతున్న తిమ్మరుసు అని తెలివైన బాలుడొకడున్నాడు-అతనికి చూపించ'మన్నారు. భటులు ఆ కాగితాన్ని బాలుడైన తిమ్మరుసుకు చూపించగా అతడు భటులతో 'ఇంత చిన్న విషయానికి దేశాలన్నీ తిరగాలా' అంటూ నవ్వుతూ ఆ సిరా గీత కింద మరో పెద్ద గీత వ్రాసి చూపించి 'ఇప్పుడీగీత చిన్నదయిందికదా' అని అడిగాడు. భటులు తిమ్మరుసు చాకచక్యానికి ఆశ్చర్యపడి తిమ్మరుసుతో 'రేపిక్కడకు పల్లకి పంపిస్తాము. మీరు పల్లకీ ఎక్కి రాజు ముందుకు రావలసింది' గావేడుకున్నారు. ఇదంతా గమనిస్తున్న తిమ్మరుసు గురువునకు రాజు తన శిష్యునకు చేసే సత్కారాలను తాను పొందాలనే ఆశ కలిగింది. తిమ్మరుసుతో "వత్సా! రాజు నీకు చేసే సన్మానాన్ని నేను పొందాలనుకుంటున్నాను. రాజుతో ఉన్న గీతను చిన్నది చేసింది నేనే అని చెప్తాను. భటులకు రాజు నాకు చేసే సన్మానంలో కొంత లంచమిచ్చి వారు కూడా ఒప్పుకునేటట్లు చేస్తాను. గురుదక్షిణగా నాకీ సహాయం చేయ"మని కోరాడు. తిమ్మరుసు అందుకు సరేన్నాడు. ఒక శుభ ముహూర్తాన రాజుగారు తిమ్మరుసు కోసం పల్లకి పంపగా- తిమ్మరుసు గురువు రాజు గారు పంపిన పల్లకీనెక్కి రాజు కొలువునకు వెళ్లాడు. రాజును చూడగానే గురువునకు వణుకు ప్రారంభమైంది. గురువును చూడగానే రాజునకు ఆతని సత్తా ఏమిటో తెలిసిపోయింది. అతడు ప్రజ్ఞావంతుడు కాదని తెలుసుకొన్న రాజు-'సరే! అతని ప్రతిభను కూడా పరీక్షించి చూద్దా'మనుకున్నాడు. అతన్ని గౌరవంగా సభకు తీసుకుని వెళ్ళాడు. రాజు గురువుతో 'ఉన్న గీతను చిన్న గీతగా మార్చింది మీరేనా' అని అడిగాడు. గురువు బొంగురుగొంతుతో 'నేనే నేనే' అని అన్నాడు. అప్పుడు రాజు 'మీ వంటి బుద్ధిమంతునకు ఇప్పుడు ఇక్కడే నేను మరో పరీక్ష పెడుతున్నాను. ఈ సభాభవనంలో ఒక పీఠంపైన మంత్రి ముద్రికనుంచాను. అక్కడకు పోవటానికి చుట్టూ పరుపులు పరిచాను. మీరా పరుపులను త్రొక్కకుండా వెళ్లి ఆ మంత్రిముద్రను తెచ్చుకోండి" అని అన్నాడు. గురువునకేం చేయాలో తోచలేదు. భయం పట్టుకుంది. వెంటనే రాజు కాళ్లపై పడి "అయ్యా నేనేదో ఆశతో మీ దగ్గరికి వచ్చాను. నిజంగా ఈ పని చేసింది నా శిష్యుడైన తిమ్మరుసు. నన్ను దయతలచండి" అని వేడుకున్నాడు. రాజు నవ్వుతూ వెంటనే తిమ్మరసును తీసుకొని రావటానికై పల్లకిని పంపాడు. తిమ్మరుసు సభలోనికి రాగానే రాజు అతనెంతో బుద్ధిమంతుడని గ్రహించాడు. రాజు తిమ్మరుసుతో ' ఉన్న గీతను చిన్నదిగా చేసింది నీవేనా' అని అడిగాడు. రాజు వేసిన ప్రశ్నకు ఇంతకుముందు గురువేమి సమాధానం చెప్పాడు తెలియకపోవటం చేత తిమ్మరుసు రాజుతో 'అయ్యా! ఈ గీత చిన్నదిగా కావడానికి నా గురువు అనుగ్రహమే కారణం' అని అన్నాడు. రాజు తిమ్మరుసు సమాధానానికి అబ్బురపడి 'అయితే పరచిన పరుపులను త్రొక్కకుండా అటువైపుగల మంత్రి ముద్రికను తెచ్చుకో'మన్నాడు. తిమ్మరసు సరేనంటూ ముద్రిక ఉన్న పీఠం వరకు పోయేటప్పుడు పరుపులను చుట్టుకుంటూ పోయి- ముద్రికను తీసుకొని-వచ్చేటప్పుడు పరుపులను విప్పుకుంటూ వచ్చాడు. రాజు సంతోషపడి అతన్ని తన మంత్రిగా చేసుకున్నాడు. నరసింహదేవరాయలకు మంత్రిగా తిమ్మరుసు బాలుడుగా ఉన్నప్పటి నుండే రాజకార్యాలను చక్కబెట్టసాగాడు. నరసింహదేవరాయల మరణానంతరం శ్రీకృష్ణదేవరాయలు రాజ్యపాలకుడయ్యాడు. అష్టదిగ్గజ కవులను చేరదీశాడు. అపరభోజరాజు అనే కీర్తిని పొందాడం.

ఇన్ని ఉన్నా శ్రీకృష్ణదేవరాయలకు దాసీ పుత్రుడని ఒక కళంకముంది. దీనికి సంబంధించిన అనేక కథలు లోకంలో ప్రచారంలో ఉన్నాయి. 'ఓ గోపాలా! అవన్నీ ఇప్పుడు నీకు చెప్పే అవకాశం లేదు. నీకు కలిగిన సందేహానికి తగినంత వరకు మాత్రమే కథను చెపుతాను ' అంటూ మణిసిద్ధుడు శ్రీకృష్ణదేవరాయ కథను ఈ విధంగా కొనసాగించాడు.

శ్రీకృష్ణదేవరాయలు దాసీపుత్రుడని అపవాదంతో దేశంలోని రాజులెవరు అతనితో వివాహానికై తమ తమ కన్యలను ఇవ్వటానికి ఇష్టపడలేదు. రాయలు అవివాహితునిగానే ఉండిపోవలసి వచ్చింది. ఒకరోజు శ్రీకృష్ణదేవరాయలు కొలువుదీరి ఉన్న సమయంలో కళానిధి అనే బ్రాహ్మణుడక్కడికి వచ్చాడు. అందరిని అడిగినట్లుగానే రాయలు కళానిధిని కూడా 'తమరు విద్యావంతులైన అందమైన యువతులను ఎక్కడైనా చూశారా' అని అడిగాడు. దానికి కళానిధి రాయలతో "రాజా! గోపాలపురాన్ని గోపాలుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు. ఆ రాజునకు కళానిలయ అనే కూతురుంది. ఆమె సార్థక నామధేయ. పదహారేళ్ళకి అన్ని విద్యలను నేర్చుకొంది. ఎంతో మంది రాజకుమారులు ఆమెను వివాహమాడదలచుకున్నారు. కాని ఆమె వరుల పాండిత్యాన్ని పరీక్షించి వారందరూ అపండితులని తెలుసుకొని వివాహానికి అంగీకరింపలేదు. చివరకు 'పాండిత్యం లేని నర పశువులను చూడ'నని ఆమె శపథం పట్టింది. అంతటి అతిలోక సౌందర్యవతిని అపరభోజుడైన తమరు వివాహమాడడానికి అర్హులని నేను భావిస్తున్నాను" అని అన్నాడు. కళానిలయ గురించి కళానిధి చెపుతున్నప్పుడే ఆయనకు ఆమెపై అనురాగం కలిగి రాజామెను వివాహమాడాలనే కృతనిశ్చయుడైనాడు. తనను దర్శించటానికి తన వద్దకు వచ్చే పండితులందరూ కళానిలయతో వాదించి పాండిత్యంలో ఆమెతో పోటీపడలేమని ఆమెకు జయపత్రికనిచ్చివచ్చిన వారేనని గ్రహించాడు. రాయలకు కళానిలయపై ఇంకా అభిమానమేర్పడింది. ఎట్లాయైనా సరే ఆమెను వివాహమాడాలనే కోరిక పెద్దదై వివాహచింత ఏర్పడింది. రోజురోజుకు శారీరకంగా రాయలు బలహీన పడసాగాడు. రోజురోజుకు చిక్కిపోతున్న రాయలను చూసి మంత్రి తిమ్మరుసు కారణమేంటని అడిగాడు. తనకు 'గోపాలుని కుమార్తె కళానిలయను వివాహమాడా'లనే కోరిక ఉందని చెప్పాడు. అప్పుడు తిమ్మరుసు రాజుతో 'గోపాలుడు మనకంటే బలసంపన్నుడైన కులీనుడైన రాజు. దాసీపుత్రునిగా పేరుపడిన నీకు తన కుమార్తెనివ్వటానికి అంగీకరింపడు. ఆ ప్రయత్నాలు మానుకో' అని హెచ్చరించాడు. అప్పుడు రాయలు తన పట్టువీడక "అయ్యా నాకామెతో వివాహం జరిపించే బాధ్యత మీదే. ఆమెతో నావివాహం జరిపించండి. అంతకూ కాకపోతే ఒక్కసారి ఆమెను చూచేవీలునైనా కల్పించండి. ఈ రెండు మీరు చేయకపోతే నాకు మరణమే గతి. అప్పుడీ రాజ్యాన్ని మీరే పరిపాలించుకోండి" అని నిష్ఠూరంగా పలికాడు. తిమ్మరుసు ఎంత నచ్చజెప్పినా రాజు వినకపోయేసరికి-చివరకు రాయలతో 'అయితే సరే! ఆమెతో వివాహ జరిపించే ప్రయత్నం చేస్తాను. లేకపోతే ఆమెనే చూచే భాగ్యమైనా కల్పిసాను' అని హామీ ఇచ్చాడు.

తిమ్మరుసు రాయలను కళానిలయను కలపటానికి ఒక ఉపాయాన్ని పన్నాడు. తామామెను చూడటానికి రాజవేషాలతో కాక బ్రాహ్మణవేషాలతో ఆమె రాజ్యానికి వెళ్ళాలనుకున్నారు. ఒక శుభముహూర్తంలో తిమ్మరసు-రాయలు బ్రాహ్మణవేషంతో గోపాలపురానికి బయలుదేరారు. వారు ప్రయాణిస్తూ కొన్ని రోజులకు కాంపిల్యమనే పురాన్ని చేరుకున్నారు. ఆ నగరంలో అన్నదాత అని పేరుపడిన రాజపురోహితుడైన సోమశర్మ ఇంటికి వెళ్ళారు. ఆ సమయానికి సోమశర్మ ఇంట్లో లేడు. సద్గుణవతి అయిన అతని భార్య అతిథులుగా వీరిద్దరిని ఆదరించి భోజన సదుపాయం కల్పించడానికి వంట సిద్ధం చేయసాగింది. ఇంతలో సోమశర్మ ఏదో దిగులుతో ఇంటికి వచ్చాడు. అతిథులను చూడకుండానే గదిలోనికి వెళ్లి ఏదో ఆలోచిస్తూ పడుకున్నాడు.

భార్య వచ్చి సోమశర్మతో 'ఇంటికి అతిథులు వచ్చారని భోజనానికి రమ్మ'ని పిలిచింది. అప్పుడు సోమశర్మ 'రేపు ఉరిదీయబడుతున్న తనకు భోజనమెందు'కని భార్యతో అంటూ దుఃఖపడసాగాడు. భార్యకూడా దుఃఖపడుతూ ఉరికి గల కారణమడిగింది. అపుడు సోమశర్మ భార్యతో " మన రాజు సంగతి నీకు తెలిసిందే కదా! అతడేవో తలాతోకా ప్రశ్నలు వేసి జవాబు చెప్పని వారిని ఉరిదీస్తాడని. ఇప్పుడా వంతు మన మంత్రికి వచ్చింది. రాజు ఏవో మూడు ప్రశ్నలడిగి మూడు రోజుల్లో సమాధానం చెప్పాలన్నాడు. తెలివైన తిమ్మరసు వంటి వాడే జవాబు చెప్పగల ప్రశ్నలకు మన మంత్రి సమాధానం చెప్పగలుగుతాడా? మంత్రికి రాజడిగిన ప్రశ్నలకు సమాధానమింతవరకు తట్టలేదు. రేపు మంత్రిని ఉరిదీస్తారు. తరువాతి వంతు నాదే. ఎల్లుండే నాకు ఉరి. అవివేకియైన రాజు వద్ద పనిచేయటం కంటే ముష్టియెత్తుకోవటం మంచిది " అంటూ విచారపడసాగాడు. ఆతిథ్యమివ్వవలసిన దంపతులు చింతాక్రాంతులై ఉండటం చూసిన రాయలు సోమశర్మతో "అయ్యా! మీ విచారానికి కారణమేంటి. నాతోపాటు ఉన్న ఈయన తిమ్మరసునకు అత్యంత మిత్రుడు. ఏ సమస్యనైనా ఇట్టే పరిష్కరింపగలవాడు. మీకు వచ్చిన కష్టాన్ని చెప్పండి". అనగానే సోమశర్మ 'తమ రాజు తమ మంత్రిని మూడు ప్రశ్నలడిగాడని వాటికి సమాధానం చెప్పకపోతే రేపు ఉరి తీస్తా'డంటూ జరిగిన సంఘటలన్నీ చెప్పాడు. అప్పుడు రాయలు ఆ మూడు ప్రశ్నలేవో చెప్పమన్నాడు. అప్పుడు సోమ శర్మ రాజు వేసే మూడు ప్రశ్నలు ఇట్లా చెప్పాడు 1. ఎల్లప్పుడూ భగవంతుడు ఏం చేస్తుంటాడు? 2. నక్షత్రాలు సంఖ్య ఎంత? 3. భూమికి నడుమ భాగమేది? ఈ మూడు ప్రశ్నలకు మూడు రోజుల్లో సమాధానం చెప్పకపోతే నాలుగో నాడు ఉరిదీస్తానని మంత్రిని హెచ్చరించాడని చెప్పాడు. మారువేషంలో ఉన్న తిమ్మరుసు ఇదంతా విని సోమశర్మతో 'రేపు నన్ను మీ మంత్రి వద్దకు తీసుకొని వెళ్ళండి. మంత్రి ఏం చేయాలో రేపు నేనక్కడ చెపుతాను. మీరేం దిగులు పడవద్దని చెప్పాడు. సోమశర్మ వచ్చిన అతిథులకు సకల మర్యాదలతో ఆతిథ్యమిచ్చాడు.

మరునాడు సోమశర్మ బ్రాహ్మణ వేషంలో ఉన్న రాయలు-తిమ్మరుసులను మంత్రి వద్దకు తీసుకొని వెళ్లాడు. తిమ్మరుసు మంత్రితో "ఇవి మాటలతో చెప్పే సమాధానాలు కావని- చేతలతో చూపించ వలసినవని-వీటికి సమాధానాలు చెప్పటానికి ఒక విప్రుని నియమించానని-వాటికాతడు సమాధానాలు చెపుతాడని" చెప్పమన్నట్లుగా మంత్రితో చెప్పాడు. మంత్రి దీనికంగీకరించాడు.

మరునాడు రాజు నిండు కొలువును తీర్చి మంత్రిరాకకై ఎదురు చూడసాగాడు. మంత్రి సంతోషంతో సభకు చేరుకొన్నాడు. రాజు మంత్రిని చూచి "ఓ అమాత్యా!నీవు నా ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగితే ఉచితాసనంపై కూర్చో. లేకపోతే ఉరికంబం వైపునకు నడు. " అని ఆదేశించాడు. దానికి మంత్రి "రాజా! నీ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి నేను సిద్ధం. అయితే వీటికి సమాధానాలను మీకు ప్రత్యక్షంగా నిరూపించటానికి ఒక విప్రుని నియోగించాను. మీరు దీనికి అంగీకరిస్తే ఆ బ్రాహ్మణుని పిలిపిస్తా" నగానే రాజు 'వెంటనే అతనిని పిలిపించండి' అని ఆజ్ఞాపించాడు. మంత్రి బ్రాహ్మణ వేషంలో ఉన్న తిమ్మరుసును, రాయలను రాజు కొలువునకు రప్పించాడు. సమాధానాలను చెప్పటానికి నిలబడ్డ తిమ్మరుసుని బీద బ్రాహ్మణ వేషాన్ని చూడగానే సభాసదులు 'ఈ పేద బాపడా! రాజు ప్రశ్నలకు సమాధానాలు చెప్పేది! ' అని పరిహసింపసాగారు. రాజు తన మూడు ప్రశ్నలు తిరిగి సభలో వినిపించాడు. "ఇప్పుడు భగవంతుడు ఏమి చేస్తుంటాడు? " అనే మొదటి ప్రశ్నకు సమాధానం చెబుతూ తిమ్మరుసు "ఓ రాజా! ఇది మాటలతో చెప్పదగిన సమాధానం కాదు. చేసి చూపిస్తేనే తెలిసేది. ఇందుకు గాను మీరిప్పుడు నా బట్టలు మీరు వేసుకొని నా బట్టలు మీరు కట్టుకోవాలి. మీ సింహాసనంపై నన్ను కూర్చోబెట్టాలి అప్పుడు మీకు సమాధానం చెప్పగలను" అనేసరికి రాజా

విధంగా చేశాడు. అప్పుడు తిమ్మరుసు రాజుతో "రాజా! చూసావా ఇప్పటి వరకు మీరు రారాజులు. నేను సామాన్య బ్రాహ్మణుడను. ఇప్పుడు నేను రారాజును. మీరు పేద విప్రులు. ఇదే ఇప్పుడు భగవంతుడు చేసింది. చేస్తున్నది. " అనగానే రాజుతోపాటు సభాసదులందరు ఆనందించారు. ఆనాటికి సభముగిసింది.

మరునాడు 'నక్షత్రాలు ఎన్ని?'అనే ప్రశ్నకు సమాధానం చెప్పటానికి వచ్చిన తిమ్మరుసు తాను పెద్ద మూటగా కట్టుకొని వచ్చిన ఇసుకను నేలపై పోసి రాజుతో "రాజా! నేను రాత్రి నక్షత్రాలను లెక్కపెడుతూ ఒక్కొక్క ఇసుకరేణువును ఒళ్లో పోసుకున్నాను. ఆ ఇసుకనే ఇక్కడకు తెచ్చాను. మీరీ ఇసుక రేణువులన్నీ లెక్కిస్తే నక్షత్రాల సంఖ్య తెలుస్తుంది." అనగానే రాజుతో పాటు సభాసదులు కూడా తిమ్మరుసు సమాధానాన్ని మెచ్చుకున్నారు.

మరునాడు మూడవప్రశ్నయైన "భూమికి నడుమభాగమేది"? అనే ప్రశ్నకు జవాబు చెప్పటానికి సభకు పోయేముందు మంత్రితో ఒకచోట ఒక స్తంభాన్ని పాతించమని చెప్పి- ఆనాటి సభకు కొంచెం ఆలస్యంగా చేరుకున్నాడు. ఆలస్యంగా వచ్చిన తిమ్మరుసుతో 'ఓ బ్రాహ్మణుడా! ఈరోజు సభకు ఎందుకు ఆలస్యంగా వచ్చా'వని అడగ్గా తిమ్మరుసు రాజుతో 'మీప్రశ్నకు జవాబు చెప్పడానికి నేను నా మంత్ర శక్తిని వినియోగించాల్సి వచ్చింది. అందుకే ఆలస్యమయింది'. అని అంటూ 'మీరు నాతో పాటు వస్తే మీకు భూమధ్య రేఖ స్తంభాన్ని చూపిస్తాను ' అంటూ రాజును కాలినడకను అనేక ప్రదేశాలకు త్రిప్పాడు. మండుటెండలో ఇసుకత్రోవల్లోను , అడవుల్లోను తిప్పుతూ- కింద కాళ్లు పైన తల మాడుతుంటే చాలాసేపు చాలాదూరం నడిపించాడు. సుకుమారుడైన రాజు అలసి పోయాడు. నాకు విశ్రాంతి కావాలని రాజు అడుగుతున్నా ఆతని మాటలు మాటలు వినకుండా ఇంకా ఇంకా నడిపించి రాజు పూర్తిగా అలసిపోయేటట్లు చేశాడు. "ఇక నడవటం నావల్లకాదంటూ భూమధ్య భాగం పోయి చూడకపోయినా పర్వాలేదని నేను నీకు బహుమానం ఇస్తానని నన్ను ఇంటికి తీసుకెళ్ళ"మని వేడుకోసాగాడు. అప్పుడు తిమ్మరుసు "రాజా! అప్పుడంటే నా మంత్ర శక్తితో తొందరగా వచ్చాం. కానీ తిరిగి వెళ్ళటానికి మనకు పది రోజులైనా పడుతుంది. నా మంత్ర శక్తి దాటి తిరిగిపోతే క్రూర మృగాలు మనల్ని తింటాయి. " అంటూ మరికొంత దూరం రాజును నడిపించాడు. రాజు అలసిపోయి 'నాకు భూమధ్యరేఖా వద్దు. గీమధ్యరేఖా వద్దు. నా ప్రాణాలు పోతున్నాయి నన్ను రక్షించమని మొత్తుకోసాగాడు. అప్పుడు తిమ్మరుసు రాజుతో " రాజా! నీ ప్రాణాలు వంటివి కదా! అందరి ప్రాణాలు. మీ ప్రశ్నలతో ఎంతమందిని చంపారు. ఇకమీదట మీ ప్రశ్నలతో ఎవరినీ చంపనని మాట ఇస్తే నా మంత్రశక్తితో మిమ్మల్ని వెంటనే ఇల్లు చేరుస్తాను". అని అన్నాడు. అప్పుడు రాజు 'నాకు బుద్ధి వచ్చింది. ఇక మీదట ఎవరిని ప్రశ్నించి జవాబులు చెప్పమని అడగను. నీ మంత్ర దేవత సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. " అనగానే అప్పుడు తిమ్మరుసు 'నా మంత్రశక్తిచే ఆహార పదార్థాలు తెప్పిస్తున్నాను' అంటూ అక్కడే ఉన్న పొదరింటిలో అంతకు ముందే దాచి ఉంచిన ఆహార పదార్థాలను తెచ్చి రాజుకిచ్చాడు. రాజు సేదతీరాడు. తనమంత్రశక్తిచే త్వరగా భూమధ్యరేఖకు తీసుకొని వెళుతున్నానంటూ అంతకుముందు మంత్రి నాటి ఉంచిన స్తంభం వద్దకు వంకరటింకర మార్గాన కాకుండా సూటి మార్గాన తొందరగా రాజును చేర్చి 'ఇదే భూమధ్యరేఖ ప్రదేశస్తంభం చూడు'మని చెప్పాడు. రాజు తిమ్మరుసు సమాధానాలను ప్రత్యక్షంగా చూచి అనుభవించినందులకు సంతోషపడి -బ్రాహ్మణరూపధారియైన తిమ్మరుసును మెచ్చుకొని- అనేక కానుకలతో సన్మానించాడు. మంత్రి , సోమశర్మలు తమప్రాణాలు దక్కించిన రాయలు తిమ్మరుసులను కృతజ్ఞతలతో గౌరవించారు. ఇక వారిద్దరూ కళానిలయను చూడటానికి గోపాలపురం వైపు బయలుదేరారు.

(ఇంకా వుంది)

కపోతమందిరాలు



ఎలక్ట్రాన్

ఆ ఉదయం స్కూలు పిల్లలు వీపులమీది కిలోల భారాలతో, ఛార్జీలు దండుగా వాయించే కాంట్రాక్ట్ ఆటోల్లో, లెదా మినీ బస్సుల్లో బళ్లకీ, కేవలం ఒక్క నోటుపుస్తకంతో లేదా సెల్ ఫోన్లతో ముదురు కాయలు మోటారు సైకిళ్లమీద కాలేజీలకీ, మధ్య ప్రాచ్యంలో జరుగుతున్న మహా సంగ్రామం కారణంగా పెట్రోలు ధరలు చుక్కలు చూపిస్తోంటే తాహతు లేకపోయినా కొడుకులకి స్కూటర్లు కొనిచ్చి వాళ్ళని జులాయితిరుగుళ్ళకి వదిలేస్తూ, నెలవారి వాయిదాలమీద సొమ్ములు చెల్లించి కారులు కొన్న ఉద్యోగులు క్రిక్కిరిసిన సిటీ బస్సులమీదా, లేదా రెండు చక్రాల తొక్కుడు సైకిళ్లమీదా ఆఫీసులకి పోయిన తర్వాత, ఆవీధి ఆకాశభవనాల ఇంటి చాకిరీయే ఉద్యోగంగా ఉన్న ఆడంగులు తెరిపిన పడ్డారు.

వాస్తవానికి గంగమ్మకొలువు ఒక పంచాయితీ పల్లెటూరు. అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ మహానగరం హద్దూ, అదుపూ లేకుండా విస్తరించసాగింది. రాజకీయనాయకుల మద్దతు పుష్కలంగా ఉన్న బిల్డర్స్ కన్నుల్లో గంగమ్మ కొలువు పడ్డంతో పావులు అతివేగంగా కదిలాయి. బెల్లిపించో, బెదిరించో, ఇంటి స్వంతదారులకి హాలూ, రెండు గదులూ, వంటగదీ, రెండు బాల్కనీలు గల మూడు ఫ్లాట్లు ఇచ్చే ఒప్పందం జరిగిపోయింది. మొత్తం 18 ఇళ్ల స్వంతదారులు దాదాపుగా తమ ఎనిమిదివందల చదరపు గజాల స్థలాల్ని బిల్డర్లకి ఇచ్చేసి, తమకు రాబోయే మూడేసి ఫ్లాట్ల కోసం తహతహలాడసాగారు. కారు పార్కింగ్ చేసే గ్రౌండ్ ఫ్లోర్ కాక అయిదు అంతస్తులూ, అంతస్తుకి నాలుగేసి ఫ్లాట్లు చొప్పున ఆ వీధిలో 18 భవనాల నిర్మాణం జరిగి పోయింది. స్థల స్వంత దారుడికి ఒక కావాల్సిన ఫ్లాట్ ఇచ్చేసి, మిగిలిన రెండీటిని లాటరీ పద్ధతిలో తీసుకోవాల్సి ఉంటుందన్నబిల్డర్స్ షరతుకి అందరూ ముందే ఒప్పేసుకొన్నారు. ఏతావాతా ఆ భవన సముదాయాల్లో మొత్తం 18x5x4 అనగా సెల్ ఫోన్ కాలిక్యులేటర్ లో లెక్కకడితే మొత్తం 360 ఫ్లాట్లు.





ఆ మాత్రం గుణింతం నోటితే చేయలేమా అంటే అది అనాగరికం! వాటిలో 18 స్థలస్వంతదారులకీ 54 ఇచ్చేసి మిగిలిన 306 పావురాలగూళ్లనీ బిల్డర్స్ ఇతరులకు అమ్ముకోవడం జరిగిపోయింది. అపార్ట్మెంట్ కొలతలూ, వాస్తు అనుకూలతలూ, నిర్మాణపు నాణ్యతలూ, బిల్డర్స్ పురపాలకులకి ఇచ్చిన చేతితడుపులు పోగా, గుత్తేదారులు సంపాదించిన విపరీతమైన లాభాల గురించీ అడగొద్దు. ఎందుకంటే మాకు తెలిసున్న కొంతమంది ఫ్లాట్ కొనుగోలు బంధువులకీ, గుత్తేదారు కంపెనీలో ఉన్న పదిపైనల వాటాదార్లకి ఇబ్బందికరంగా ఉంటుంది.

భవననిర్మాతల ప్రలోభాలకి లొంగిపోయి విశాలమైన ప్రాంగణాలతో. ఇంటింటికీ మధ్య కేవలం నాలుగడుగుల ఎత్తు అడ్డు గోడలతో, పెంకుటిళ్లుగల ఆ గంగమ్మకొలువు - భవన సౌధాలతో అలరారుతూ స్వర్ణగాంధీనగర్ గా మారిపోయింది. రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ వారిది కాబట్టి, ఇందిరాగాంధీ కోడలమ్మ పేరు పెడదామనుకుని, తర్వాత లోకాపవాదు వస్తుందని భయపడి హిందీలో ఆమె పేరుకి దగ్గరగా ఉండే బంగారం తగిలించి, స్వర్ణగాంధీనగర్ గా నామకరణం చేయించి ప్రవేశ ప్రారంభోత్సవం కానిచ్చారు.

దాంతో పిట్టగోడల పలకరింపులకీ ఆస్కారం అంతరించి పోయింది. వీధి పొడుగునా ఉండే ఇళ్ల పిట్టగోడలమీదుగా ఈ కొసనుంచి ఆ కొసవరకు పయనించే సమాచార లింకులు తెగిపోయాయి. వీధి అరుగులమీద కూర్చుని బాగోగులు, రాజకీయాలూ మాట్లాడుకొనే మగమహారాజులకు తీవ్రమైన అసౌకర్యం కలిగింది.

తలుపులు తెరుచుకొని ఎదుటి ఫ్లాట్ వారితో మాట్లాడితే, అందరూ వింటారన్న భయంతోనో, లేదా తమతమ స్థాయీభేదాల కారణంగానో, ఎదుటి ఫ్లాట్ అలుమగల అందచందాల కారణంగానో ఆ తలుపులు ఎప్పుడూ మూసుకొనే ఉండిపోయి, ఉదయ, సాయం సంధ్యలు ఏమాత్రం ప్రసరించని ఆ మందకాంతి నడవలు

ఎప్పుడూ సడీసవ్వడీ లేక నిశ్శబ్దం రాజ్యమేలసాగింది.

మూలాల్లోకి పోతే శాంతారాం శాంతమ్మల పెంకుటిల్లు అవరణతో కలిసి 800 చదరపు గజాలు ఉండేది. ఆ స్థలంలో వెలిసిన ఆ భవనం బ్లాక్ నెంబరు 1. పేరు శాంతి నిలయం. స్థలస్వంతదారుడి భార్య పేరు ఆయా భవనాలకి పెడతామని కాంట్రాక్టర్లు వాగ్దానం చేశారు. వాళ్ళుండే ఫ్లాట్ నెంబరు 201. అలాగే పక్కింటి కూర్మారావు,కుంతీల ఇల్లూ, ఆవరణా విశాలమైనవే. ఆ ఆవరణలో వెలిసిన భవనం బ్లాక్ నెంబరు 2. పేరు కుంతీ నిలయం. వాళ్ళుండే ఫ్లాట్ నెంబరు కూడా 201. శాంతారామ్, కూర్మారావులు తమ అదనపు రెండు ఫ్లాట్లనీ అద్దెలకిచ్చేశారు. బ్యాంకుల్లో నిలవ పెరగసాగింది. అయినా ఒకరితో మరొకరు ముఖాముఖీ మాట్లాడుకొనే అవకాశం లేకపోవడంతో కుంతీకి, శాంతమ్మకి మనశ్శాంతి కరువైంది. ఇరువురి సంతానమూ, వారి పిల్లలూ ఒకరు కెనడా రాజధాని ఒట్టావాలోనూ, మరొకరు అమెరికా రాజధాని వాషింగ్టన్ లోనూ పని చేస్తూ, స్వంత యిల్లను అమ్మేసుకొని మూడేసి ఫ్లాట్లకు యాజమనులైన తమ తల్లి దండ్రులు చేసిన మూడేసి గృహప్రవేశాలకీ రాలేకపోయారు. గృహప్రవేశాలు చేయించే బ్రహ్మలు దండిగా సంభావనలు దండుకొన్నారు, వెండిపళ్లెంలో ఒక పావు గ్రాము బంగారం పూతపూసిన పావుకిలో బరువున్న ఇత్తడి గోవుని, ఒక చిన్న చెంచాడు అవుపేడని ఉంచి గృహప్రవేశాలు శాస్త్రయుక్తంగా చేయించారు, ఆ మిధ్యా గోదానాలకి బ్రహ్మలు అయిదువేలు అదనంగా తీసుకొని, ఆనందంగా నిష్క్రమించారు.

అదీకాక ఇదివరకు స్వంతదారుల ఇళ్ల వెనక పెరళ్లలో కొబ్బరి చెట్లూ, మామిడి చెట్లూ, వేపచెట్టూ, మల్లెపాదులూ, పూలమొక్కలూ, కూరగాయమొక్కలూ, పొట్లపాదులూ, ఇత్యాది ఉండేవి. సింహద్వారానికెదురుగా వెనక పెరట్లో తులసికోట ఉండేది. పెరటి ఈశాన్యంలో నూతులూ, నైఋతిలో మరుగు దొడ్లూ ఉండేవి. నెత్తిన గంపలు పెట్టుకొని స్త్రీలూ, తోపుడుబండిని తోసుకుంటూ పురుషులూ కూరలూ, ముగ్గూ, చీపుళ్ళూ ఇత్యాది అమ్మేవాళ్ళ అరుపులతో వీధులు సందడిగా ఉండేవి.

సీను మారిపోయిన గంగమ్మకొలువులో అనగా స్వర్ణగాంధీనగరంలో ఉండే నివాసుల్లో నమ్మకమున్నవారు ఒక పళ్ళెంలో చిన్న కుండీని ఉంచి, అందులో పాతిన అసలు లేదా ప్లాస్టిక్ తులసి మొక్కకి, వరండాలో ఉన్న నేల పాడవకుండా నీటిచుక్క బయటకు చిందకుండా ఒక చిన్న గరిటతో నీళ్ళు పోయడం అలవాటు చేసుకొన్నారు. మొదటి అంతస్తు కింద అంటే గ్రౌండ్ ఫ్లోర్లో బాగా వెనుకగా ఉండే జాగాలో చౌకీదారు భార్యా పిల్లలతో ఉండడానికి ఉచిత వసతి సౌకర్యం ఉంది.

శాంతమ్మకీ, కుంతీకి తోచక చిక్కిపోసాగారు, ఇదివరకు తమ యిళ్లలో పని చేసిన పెద్దమ్మనీ, చిన్నమ్మనీ ఇంటిపనులకు హెచ్చు జీతాలతో కుదుర్చుకోవాలసి వచ్చింది. అలాగే నాగమ్మలూ, తలుపులమ్మలూ ఇత్యాది పనిమనుషులు ఆ భవనాల్లోని వారికి వార్తాహరులుగా కూడా మారిపోయారు.

మొదట్లోనే చెప్పుకొన్న ఆ రోజున ఓ అశాంతిబీజం నాటుకొంది. బ్లాక్ నెంబరు 9 లోని 501 లోకి కొత్తగా వచ్చి అద్దెకున్న మరాఠీ కుటుంబానికి, 401 లో ఉన్నఓ తెలుగు కుటుంబానికీ మధ్య గొడవ జరిగింది. శ్రీమతి 501 వెనక వరండాలో ఉన్న ఇనప చట్రం మీద తన తొమ్మిది గజాల తడి చీరలను రెండింటిని ఆరేసింది. అవి కిందకు వ్రేలాడి, గాలి ఊపున చీరల కింది అంచులు 401 వరండా లోకి ప్రవేశించి అంచులనుండి జారే నీటిబిందువులు వరండాన్ని తడపడమే కాకుండా, ఒక చీర అంచులు కుండీలో పెరుగుతున్న కృష్ణతులసి మొక్కని చుట్టేసె, మరో గాలి ఊపుతో మొక్కని వేళ్ళతో సహా పెరికేసాయి. శ్రీమతి 401 ఒక గావు కేక వేసి శ్రీమతి 501 తో గొడవకు దిగింది. పైనుంచి ఆవిడా, దిగువనుంచి ఈవిడా తమతమ భాషల్లో అరవసాగారు. కిందావిడకి తలతిక్కరేగి కుండీలో ఉన్న తడిమట్టి తీసి రెండు చీరలకి పుష్కలంగా పులిమి లోపలికి

పోయింది. చీరలెండిన తర్వాత పై ఆవిడ పైకి లాగి చూస్తే అవి రెండూ మట్టిమరకలతో నిండిఉన్నాయి.

ఆ సాయంత్రానికి శ్రీమతులు 9-401,9-501ల మధ్య గొడవ జరిగిందనీ, జుట్టూ జుట్టూ పట్టుకొని పీక్కున్నారనీ, గోళ్లతో రక్కుకొన్నారనీ పనిమనుషుల లింకులద్వారా శ్రీమతి 1-201 యజమానురాలైన శాంతమ్మకి తెలిసింది. శాంతమ్మ కుంతీకి ఫోన్ చేసింది. కుంతీకి శ్రీమతి 9-401 దగ్గరి బంధువు.

"పై రాష్ట్రాల నుంచి వచ్చి ఇలా మనవాళ్ళమీద ఎగరడం పొగరుబోతు తనం కాక మరేమిటి? పరమ పవిత్రమైన తులసిమీద తడిపి ఆరేసిన ఆమె చీరలనుంచి నీళ్ళ చుక్కలు జారి పడడం ఎంత అపవిత్రం. 9-401 లో ఉన్నామె నా ఆడపడుచు కూతురని నీకు తెలుసు. వెళ్ళి సమర్థించక పోతే నాగయ్యమ్మ పేటలోని నా ఆడపడుచు నా మీద వంటికాలుతో లేస్తుంది. నీకు హిందీ కాస్త వంటబట్టింది కాబట్టి రేపు మధ్యాహ్నం నాతో రా. తులసి మొక్క పవిత్రత గురించి ఆ మరాఠీ ఆవిడకి కాస్త హితబోధ చేసి వద్దాం. ఏమంటావ్?"

"సరేలే! అలాగే చేద్దాం." అని శాంతమ్మ సెల్ ఫోన్ మూసింది.

***

ఆ మర్నాడు ఇద్దరూ ముందస్తుగా 9-401 లో ఉన్న కుంతి ఆడపడుచు కూతురు వద్దకు వెళ్లారు. ఆమె నవ్వుతూ ఇద్దర్ని లోపలికి పిల్చి "కుంతీ అత్తా పై మరాఠీ ఆవిడకి తగిన శాస్తి చేశాను. పదండి చూపిస్తాను," అంటూ ఇద్దర్నీ వెనకవరండాలోకి తీసుకు పోయింది. రెండు చీరలు వ్రేలాడుతూ కనిపించాయి. ఆ చీరల పమిట అంచులు ఒక మీటరు వరకూ కత్తిరించబడి ఉన్నాయి."నేనే కత్తిరించి పారేశాను. పై ఆమెకి చీర లారిన తర్వాత పైకి లాగితేనే కాని తెలియదు. అప్పుడు చూడాలి మజా !"

శాంతమ్మ కుంతీని, ఆమె ఆడపడుచు కూతురునీ పనిమనిషి వస్తుందని వంకచెప్పి వదిలి, జారుకొని తన 1-201 కి వెళ్ళి పోయింది. మధ్య ప్రాచ్య యుద్ధంలో దౌత్యం జరపడానికి ముందడుగు వేయాలని చాలామంది అన్నా భారత్ ఒప్పుకోలేదు. శాంతమ్మ అదే చేసింది కాని, ఉన్న యింటిని అమ్ముకొని ఈ అపార్ట్మెంట్ వ్యూహంలో చిక్కుకుపోయినందుకు విచారించింది. గంగమ్మ కొలువులో ఉన్న పురుష పుంగవులందరూ పిరికిసన్నాసుల్లాగా బిల్డర్స్ కి లొంగిపోయారని వాపోయింది. తాను భర్తని అపార్ట్మెంట్ కోసం నసపెట్టిన సంగతి మరిచిపోయింది.

ఆ తర్వాత 9-401, 9-501 మధ్య చాలా గొడవలే జరిగాయి. 9-501 అద్దె రాయుడు షిండే మొండిఘటం. కోర్టుకి వెళ్ళాడు. ఎనిమిది వాయిదాల తర్వాత ఎనిమిది నెలల తర్వాత కోర్టువారు తీర్పు ఇచ్చారు. వరండాలో నడుమెత్తున ఉన్న నగిషీల ఐరన్ ఫెన్సింగ్ నుంచి సీలింగ్ వరకూ స్టేయిన్లెస్ స్టీల్ జాలిచట్రం బిగించవలసిందిగా మహానగరంలోని ఫ్లాట్లయజమానులందరికీ తప్పనిసరి ఉత్తర్వులు జారీ చేశారు. బట్టలు ఆరవేసుకొనే అల్యూమినమ స్టాండ్ లు కొనుక్కోవలసిందిగా మహానగర్ వాసులకు సలహా ఇచ్చారు.

పావురాల, పక్షుల, తేనెటీగల బెడద నుంచి తప్పించుకోవడానికి వీలుగా, పై అంతస్తులనుంచి ప్రమాదవశాత్తూ పడే అవకాశం లేకుండా, లేదా ఇచ్ఛాపూర్వకంగా దుమికే వారికి అడ్డంగా ఉండేటట్టుగా ఈ భద్రతా జాలీచట్రాలు అత్యవసరమని కోర్టు వారు తమ తీర్పుకి సంజాయిషీ ఇచ్చుకొన్నారు.

జాలీచట్ర, బట్టల స్టాండ్ల తయారీదారులకి వ్యాపారవిస్తరణ జరిగింది. దేశఆర్థిక వ్యవస్థలో ఈ కారణంగా 2 శాతం అభివృద్ధి కనబడిందని అర్థశాస్త్రవేత్తలు చెప్పారు. న్యాయవ్యవస్థ తమ తీర్పుకి జబ్బలు చరుచుకొంది.

అటు తర్వాత దేశవ్యాప్తంగా అడపా దడపా ఆకాశభవనాల్లో భారీ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణరక్షణ చేయడానికి ఈ జాలీచట్రాలు అడ్డంకిగా మారడం వలన విపరీతమైన ప్రాణనష్టం జరుగుతోందని అగ్నిమాపక దళాధికారుల ఆరోపణలు తలెత్తి కోర్టుగుమ్మాలు తొక్కారు.

రెండోవైపు లేని నాణెం ఉంటుందా మరి ?

శ్రీ లలితామహాత్రిపురసుందరీ జనని చరిత్ర...



పాలకుర్తి రామమూర్తి

యత్రాస్తి భోగో నచ తత్ర మోక్షః యత్రాస్తి మోక్షో నచ తత్ర భోగః
శ్రీ సుందరీ సేవన తత్పరాణాం భోగశ్చ మోక్షశ్చ కరస్థ ఏవ!

ఎక్కడ భోగాపేక్ష ఉంటుందో అక్కడ మోక్షం లభించదు. అలాగే ఎక్కడైతే మోక్షకాంక్ష ఉంటుందో అక్కడ భోగాసక్తి ఉండదు. కాని ఎవరైతే శ్రీ లలితా మహాత్రిపురసుందరి జననిని సేవిస్తారో వారికి భోగములు, మోక్షమూ సులభంగా కరతలామలకములౌతాయి, అంటారు. అలాంటి లలితా దేవిని హయగ్రీవ అగస్త్య సంవాదరూపంలో సహస్రనామాలతో భూషించింది బ్రహ్మాండపురాణం. హయగ్రీవుడు విష్ణువు అవతారం కాగా, దివ్య తపస్సంపన్నుడైన అగస్త్యుడు మిత్ర-వరుణుల తేజస్సుతో, ఊర్వశీకి పుత్రసమానుడైన కుంభసంభవుడుగా ప్రసిద్ధుడు.

లలిత అంటే శోభ, విలాసము, మాధుర్యము, లాలిత్యము, తేజస్సు, స్థైర్యము, గాంభీర్యము, ఔదార్యము లాంటి పలు అర్థాలు ఉన్నాయి. లోకానతీతా లలతే లలితా తేన ఉచ్యతే.. అంటుంది పద్మపురాణం. లోకాలను అతిక్రమించి క్రీడించునది లలిత అని చెపుతారు. ఏ చైతన్యరూపమైన శక్తి సకల విశ్వ-విశ్వాంతర వ్యాప్తమో, ఏ చైతన్యశక్తి నుండి సమస్త సృష్టి ప్రకటితమయిందో, ఏ చైతన్య శక్తి జగత్తు స్థితికి మూలాధారమై నిలుస్తుందో, ఏ చైతన్య శక్తి విశ్వాన్ని తనలో లయం చేసుకుంటుందో.. ఆ దివ్య భవ్య చైతన్యశక్తియే లలితాదేవి. పరబ్రహ్మస్వరూపిణిగా, సర్వేశ్వరిగా, సర్వేశ్వరేశ్వరిగా ప్రస్తుతించబడిన ఆ పరమచైతన్యాన్ని వర్ణించడం, ఆ దివ్యశక్తిని దర్శిం-



చడమూ నా లాంటి సాధారణ వ్యక్తులకు అసంభవమే అయినా చాపల్యం ప్రయత్నించమనడంతో, నా నేర్చిన మేరకు లలితా సహస్రనామాలు ఆధారంగా శ్రీ లలితాంబ చరితను దర్శించే ప్రయత్నంలో భాగమే ఈ నాలుగు మాటలు.

"ప్రణత జన సౌభాగ్యజనని" యైన లలితాదేవి లోకోత్తమ సౌందర్యనిధిగా ప్రస్తుతింపబడింది. ఈమెయే త్రిపురసుందరీ. త్రిపురుడు అంటే సదాశివుడు.. ఆయన సుందరి.. లలితాదేవి. మూడు పురములు ఏమిటి? పురము అంటే శరీరము. తాత్త్వికంగా చూస్తే మూడు పురములు స్థూల సూక్ష్మ కారణ శరీరాలు. ఈ మూడు పురములనూ హరించినవాడు లేదా లయం చేసుకున్నవాడు సదాశివుడు. దానినే తురీయస్థితిగా చెపుతారు. ఆ సదాశివుని వరించిన తల్లి లలితాత్రిపుర సుందరి. త్రిపురాలను త్రిపుటిగా (జ్ఞాన, జ్ఞాతృ, జ్ఞేయములు) కూడా చెపుతారు. ఆమెను నిర్గుణ పరబ్రహ్మ స్వరూపిణిగానూ. కుండలినీ రహస్య విద్యామూర్తిగానూ స్తుతించడం శ్రీవిద్యా సంప్రదాయంలో ప్రసిద్ధమైనది. ఇక్కడ అయ్యది (సదాశివునిది) ప్రకటిత ఓంకారం కాగా అమ్మది (లలితాంబికది) గుప్తప్రణవంగా భావించవచ్చు.

"శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా" అంటూ లలితా



సహస్రనామాలు ఆరంభమౌతాయి. శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ యైన లలితా దేవి దేవతల కార్యాన్ని సునంపన్నం చేయడం లక్ష్యంగా చిదగ్నికుండంలో ఆవిర్భవించింది. దైవ కార్యము ఏమిటి? దుష్టశిక్షణ, శిష్టరక్షణలు. ఈ కార్యాన్ని సక్రమంగా నిర్వహించేందుకు సర్వదా ఉద్యమించే జనని లలితాంబిక. "అంబ" లేదా "మాత" అనడం జగములకు జన్మనిచ్చు విభవాన్ని తెలుపుతుంది. "రాజ్ఞి" అనడం జగత్తును పాలించడం లేదా నిలిపే ప్రభుత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. సింహాసనేశ్వరి అనడం వల్ల ప్రజాపాలన పట్ల నిబద్ధతను తెలుపుతుంది (ప్రజా అంటే సమస్త సృష్టి). సింహాసనం బాధ్యత.. పాలితులను రక్షించడం.. వారి బాధలను సమాప్తము చేయడం సింహాసనం యొక్క కర్తవ్యం.

ఒకప్పుడు తారకుడు అనే అసురుడు బ్రహ్మను గూర్చి ఘోరమైన తపస్సు చేసి పరమేశ్వరుని సంతానం చేత తప్ప మరణంలేని వరాన్ని పొందాడు.

వరగర్వంతో ఇంద్రాది దేవతలను ఇక్కట్లపాలు చేస్తూ, లోకకంటకుడయ్యాడు. అప్పటికి పరమేశ్వరుని అర్ధాంగియైన సతీదేవి, తన భర్తను తన తండ్రియైన దక్షుడు నిందించి, అవమానించడం కారణంగా యోగాగ్నిలో దహనమై ప్రాణత్యాగం చేయడం, ఆ విషయాన్ని తెలుసుకున్న శంకరుని క్రోధాగ్నిలో జనించిన వీరభద్రుడు దక్షయజ్ఞాన్ని నాశనం చేయడం, సతీ వియోగ తప్త హృదయుడైన శివుడు హిమాలయాలపై తపోనిష్ఠలో ఉండడం తదుపరి పరిణామాలు.

తారకాసురుడు మరణించాలి అంటే పార్వతి పరమేశ్వరులకు కుమారుడు జన్మించాలి. శంకరుడు హిమాలయాలపై తపోనిష్ఠలో ఉన్నాడు. అందుకని హిమాలయాలపై తపోదీక్షలో ఉన్న శంకరునికి పరిచర్యలు చేసేందుకు పర్వతరాజు తన కుమార్తెయైన పార్వతిని నియోగించాడు. శంకరుని తపస్సు భగ్నమైతే తప్ప వారికి పుత్రుడు జన్మించే అవకాశం లేదు. అందుకే దేవతలంతా మన్మథుని దరిచేరి శివునికి పార్వతిపై అనురాగం కలిగేట్లు చేయమని ప్రార్థించారు. దానితో మన్మథుడు శంకరునికి పార్వతి దేవి యందు అనురక్తిని కలిగించేందుకు గాను అదృశ్యరూపుడై పరమేశ్వరుని మీదకు పుష్పబాణములను ప్రయోగించాడు. దానితో మనసు చెదిరి తపోభంగమైన శంకరుడు కోపంతో తన మూడవ కన్నును తెరిచాడు. ఫలితంగా ప్రజ్వరిల్లిన అగ్నిజ్వాలలలో మన్మథుడు దహించుకుపోయి ఒక పెద్ద భస్మరాశిగా మారిపోయాడు. తదుపరి రతీదేవి ప్రార్థనపై, శంకరుని వరంతో మన్మథుడు అనంగునిగా (శరీరంలేనివానిగా) జీవితుడయ్యాడు. అయితే దేనినైతే లక్ష్యంగా చేసుకొని దేవతలంతా మన్మథుని శంకరుని వద్దకు పంపించారో ఆ కార్యము జరగలేదు, సరి కదా అనుకోనటువంటి హఠాత్పరిణామము (మన్మథ దహనం) జరిగింది. దానితో హతాశులై దేవతలందరు ఆ భస్మ రాశిని అక్కడే వదిలి వెళ్లిపోయారు. తదుపరి శివపార్వతుల కళ్యాణము జరగడం, కుమారస్వామి జననం, తారకాసుర సంహారం ఇవన్నీ తదనంతర పరిణామాలు.

మన్మథుని భస్మం ఉన్న ప్రదేశాన్ని చూచిన చిత్రకర్మ అనబడే గణపతి (గణములకు నాయకుడు) వచ్చి ఆ భస్మరాశితో ఒక అందమైన బొమ్మను తయారు చేసాడు. ఆ బొమ్మకు ప్రాణ ప్రతిష్ట జరిగి, అందులోనించి ఒక వ్యక్తి లేచాడు. ఆ వ్యక్తిని చూసిన చతుర్ముఖ బ్రహ్మ, "భండా భండా" అని పిలిచారు. దానితో అతనికి భండునిగా నామకరణం జరిగింది. చిత్రకర్మ ఆ భండునికి శతరుద్రీయాన్ని ఉపదేశించి తపించమని చెప్పాడు. భండుడూ నియమనిష్ఠలతో దీక్షగా శతరుద్రీయాన్ని సాధనచేసాడు. శంకరుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. భండుడు ఏ అస్త్రశస్త్రాలూ తనను బాధించకుండా ఉండాలని, శత్రువు బలములో సగం తనకు చేరాలని, తనలాంటి రాక్షసులను సృష్టించే సామర్థ్యము తనకు కావాలని కోరుకున్నాడు. శంకరుడు తథాస్తు అన్నాడు. వరగర్వంతో భండుడు దేవతలతో సహా లోకాలన్నింటినీ హింసించసాగాడు. ఆసురీలక్షణాలు పెల్లుబ్బడం వల్ల భండుడు భండాసురునిగా ప్రఖ్యాతుడయ్యాడు.

శంకరుని వర ప్రభావంతో తన కుడి పార్శ్వం నుండి శుక్రాచార్యునితో సమానమైన శాస్త్రపారంగతుడైన విశుక్రుడనే దైత్యుని, ఎడమ పార్శ్వం నుండి విషంగుడనే దైత్యుని సృజించాడు, భండాసురుడు. అమిత బలవంతులు, విచక్షణాయుత నీతిశాస్త్రపారగులునైన ఇరువురు సోదరులతో కలసి లోకకంటకుడై భండాసురుడు చెలరేగిపోయాడు. వారికి తోడుగా దైత్య పురోహితుడైన శుక్రాచార్యుడు చేరాడు. మయుడనే దానవ శిల్పి "శూన్యక"మనే అత్యద్భుతమైన పట్టణాన్ని నిర్మించి భండాసురునికి కానుకగా అప్పగించాడు. దానితో రాక్షస నాయకునిగా, శూన్యక పట్టణానికి పాలకునిగా భండాసురుడు అప్రతిహతంగా వెలిగిపోయాడు. వానికి ఇంద్రశత్రువు, అమిత్రఘ్నుడు, విద్యున్మాలి, విభీషణుడు, ఉగ్రకర్ముడు, ఉగ్రధన్వుడు, విజయుడు, శ్రుతిపారగుడు అనబడే ఎనిమిది

మంది రాక్షసులు ముఖ్యమైన అనుచరులుగా వచ్చి చేరారు. ఆతని బలపరాక్రమాలు, పొందిన వరాలు కారణంగా దేశ-దేశాలలోని దైత్యులు, దానవులు, అసురులు, రాక్షసులు అతనిని ప్రభువుగా అంగీకరించి సేవించ-సాగారు.

కశ్యప ప్రజాపతికి "దితి" ద్వారా కలిగిన సంతానాన్ని దైత్యులు అన్నారు. కశ్యప ప్ర-జాపతికి "దను" ద్వారా కలిగిన సంతానాన్ని దానవులు అన్నారు. కశ్యప ప్రజాపతికి అదితి ద్వారా కలిగిన సంతానం దేవతలు.. వీరినే సురలుగా వ్యవహరిస్తా-రు. శ్రీ రామానుజ తాతయ్యర్ గారు తమ "ది ఎటర్నల్ రిలవె-న్స్ ఆఫ్ వేదాస్" అనే పుస్తకంలో ఆదిశంకరులను ఉటంకిస్తూ సురలు అసురులు రాక్షసులు అనే పదాలను నిర్వచించారు. సురలు దేవతలు.. నిస్వార్థంగా ధర్మమార్గంలో ప్రవర్తించేవారు. అసురులు.. స్వార్థపరులే కాని హింసామార్గం త్రొక్కని వారు, కాగా రాక్షసులు హింసామార్గంలో ప్రవర్తించేవారంటూ వర్గీకరించా-రాయన.

ఒకవైపు శంకరుని వర-గర్వం, మరొకవైపు తనను ఆశ్ర-యించిన అపారమైన అసు-రసైన్యం.. తోడుగా ఇరువురు తమ్ములు, ఎనిమిది మంది నాయకులు... అద్వితీయ శక్తిగా ఎదిగిన భండాసురుని ఎదిరించ-లేక దేవేంద్రునితో సహా దేవతలు పారిపోయారు. త్రిమూర్తులూ కనుమరుగయ్యారు. దానితో లో-కాలన్నీ గడగడలాడిపోయాయి. ఈ విధంగా అరువది వేల సంవ-త్సరాలు గడిచిపోయాయి.

భండాసురునికి సమ్మో-హినీ, కుముదిని, చిత్రాంగి, సుందరి అనబడే నలుగురు భార్యలు ఉండేవారు. వారితో కూడి ఇష్టోపభోగాలను అనుభ-విస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిం-చేవాడు, భండాసురుడు.

వేదమార్గంలో శుక్రా-చార్యుని రాజనీతి, సోదరుల భుజబలం, తన తపోబలం తోడుగా భండాసురుడు దినది-నమూ అభ్యుదయాన్ని సాధిస్తూ దౌర్జన్యంగా ప్రవర్తించడం గమ-నించిన విష్ణువు దానికి ప్రతిచర్య చేయాలని భావించాడు. యోగ-మాయను నియోగించి దైత్యులు అందరూ వేదమార్గాన్ని విడిచి కామమోహితులై ప్రవర్తించాలని, సోదరులతో సహా భండాసురు-డిని కామమోహితుని చేయాలని ఆదేశించాడు. తదనుగుణంగా యోగమాయ భండాసురునికి మహారాణిగా మారింది.

యోగమాయ ప్రభావంతో ప్రమత్తుడైన భండాసురుడు కా-మమోహితుడై కర్తవ్యాన్ని మర-చియుండగా ఇంద్రాది దేవతలు నారదుని ఉపదేశంతో పదివేల సంవత్సరాలు ఘోరమైన తపస్సు చేసారు. దానిని గమనించిన శుక్రాచార్యులు భండాసురు-ని సమీపించి "నీవు విష్ణుమా-యా మోహితుడవై నీ యునికికే ఉపద్రవాన్ని తెచ్చుకుంటున్నావు. దేవతలు ఘోరమైన తపస్సు చేసి ఆదిపరాశక్తిని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తపస్సు ఫలిస్తే నీకు ప్రమాదం. కాబట్టి వారి తపస్సును భగ్నం చేయమని" ఆదేశిస్తాడు. భండా-సురుడు కూడా సత్యాన్ని గ్రహించి, మోహ బంధాలను త్రెంచుకొని, కర్తవ్యపాలనకు ఉపక్రమించి, తన అపారమైన సైన్యంతో దేవ-తలను చుట్టుముడుతాడు. భం-డాసురుని భయానికి ఇంద్రుని విడిచి దేవతలంతా పారిపోతారు. అప్పుడు నారదుడు ఉపదేశించ-గా దేవేంద్రుడు యజ్ఞానికి ఉప-క్రమిస్తారు. దేవతలంతా కూడా నారదుని ప్రేరణతో ఇంద్రునికి సహాయంగా యజ్ఞ నిర్వహణ-లో భాగస్వాములవుతారు. భం-డాసురుడా యజ్ఞానికి విఘాతం కల్పించవలసిందిగా రాక్షస సై-న్యాన్ని ఆదేశిస్తాడు.

ఆ సమయంలో జగ-దంబిక యజ్ఞం విఘాతం కలగ-కుండా చుట్టూ దుర్భేద్యమైన ఒక మాయా ప్రాకారాన్ని ఏర్పరుస్తుం-ది. భండాసురుని సైన్యం పలు-మార్లు ప్రయత్నించి దానిని అధి-గమించలేక వెనుదిరుగుతారు. నారద మహర్షి ప్రబోధచే ఇంద్రాది దేవతలు, దిక్పాలకులు తమ శరీ-రాంగములను అగ్నికుండములో వ్రేల్చి యజ్ఞనిర్వహణ చేస్తారు. దానితో ఆ యజ్ఞకుండము "చైత-న్యాగ్నికుండం"గా మారుతుంది. ఆ చైతన్యాగ్నికుండమే "చిదగ్ని-కుండం"గా చెపుతారు. ఆ చిద-గ్నికుండంలో నుండి కోటి సూ-

ర్యప్రభలతో చక్రాకారంలో కాంతి పుంజం ఒకటి వెలువడుతుంది. ఆ మహాగ్నికుండ మధ్యలో అరుణారుణకాంతులతో, రక్తవర్ణాంబరాలతో, అద్వితీయ సౌందర్యరాశియై, బ్రహ్మవిష్ణుశివాత్మకమైన ఆకృతి ఒకటి అవతరిస్తుంది. శృంగారనిధియు, ఆనంద రస సాగరమా అన్నట్లుగా మూర్తీభవించిన జగన్మోహినియై లలిత మనోహరమైన జనని పాశాంకుశాలు, ఇక్షు ధనస్సు, సుమాస్త్రాలు ధరించి దేవతలకు దర్శనమిస్తుంది. "చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా".. దేవకార్య నిర్వహణకై చిదగ్నికుండ సంభూతయై ప్రకటితమయింది, ఆదిశక్తి.

దేవగణమంతా అమ్మను చూచి భక్తిపారవశ్యంతో జయజయధ్వానాలు చేస్తూ, అర్థవంతమైన, వేదబోధితమైన మంత్రాలతో స్తుతిస్తారు. వారి సంస్తుతులకు సంతసించిన దేవి వారికి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేస్తానని అభయప్రదానం చేస్తుంది. ఆ తల్లిని కొలిచేందుకు సప్తమాతృకలు (బ్రాహ్మీ, మాహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, ఇంద్రాణి, చాముండ) మహాలక్ష్మీ తదితర దేవతలు ఆవిర్భవించి ఆమె సన్నిధిని నిలుస్తారు. విశ్వకర్మ ఆ దేవి కొరకు "శ్రీ పురము" అనే నగరాన్ని సకల విలాసభరితంగా నిర్మించి ఇస్తాడు. స్త్రీ శక్తిగా అవతరించిన లలితాదేవి పరిపూర్ణత్వాన్ని పొందేందుకు సదాశివుడు కామేశ్వరుని రూపంలో ఆమెను వరిస్తాడు. దానితో ఆమె "శివకామేశ్వరాంకస్థురాలై, శివస్వాధీన వల్లభ"గా మారుతుంది. శ్రీ నగరంలో లలితదేవి పట్టాభిషిక్తురాలవుతుంది.

ఇలా ఉండగా ఒకనాడు నారదుడు లలితాంబను సవినయంగా దర్శించి, భండాసురుని ఆగడాలను గూర్చి చెప్పి అతనిని వధించమని ప్రార్థిస్తాడు. దానితో లలితాదేవి భండాసుర వధోద్యుక్తురాలై, తన శక్తిసేనలను సన్నద్ధం చేసి తాను ముందుండి నడిపిస్తుంది. "భండాసుర వధోద్యుక్తా శక్తిసేనా సమన్వితా".. సర్వాయుధ పరిష్కృతమైన (పరిశోభితమైన) చక్రరాజ రథమునెక్కి ప్రకాశవంతంగా కదిలింది. "చక్రరాజ రథారూఢ సర్వాయుధ పరిష్కృతా"... ఆ చక్రరాజ రథానికి తొమ్మిది ఆవరణలు ఉన్నాయి.

భండాసుర వధకై లలితాదేవి ఆవిష్కరించింది లేదా ప్రకటితమయింది.. అనడం కథగా చెప్పుకోబడినా దాని అంతరార్థం పరిశీలిస్తే ఉదాత్తమైన అర్థం బోధపడుతుంది.

భండాసురుని ఎదుర్కొనడానికి లలితాపరమేశ్వరి ఒక్క రూపంలోనే రావడంలేదు. వివిధశక్తులను సమన్వయపరచి వస్తున్నది. అంటే అధర్మాన్ని ఎదుర్కొనడానికి ఒక్క శక్తి చాలకపోవచ్చు. జ్ఞానం, వివేచన, కార్యదీక్ష, క్రమశిక్షణ, ధైర్యసాహసాలు కావాలి. ముఖ్యంగా వాటిని సమన్వయపరచే వైఖరితో కూడిన నాయకత్వం కావాలి. ఆ నాయకత్వానికి ప్రతీకయే లలితాపరమేశ్వరి. ఈ భావనతో భండాసుర వధను పరిశీలిస్తే.. సమగ్రత ఎలా అసమతుల్యతను తొలగిస్తుంది లేదా నిగ్రహిస్తుందో అవగతమౌతుంది.

సర్వచైతన్య రూపిణియైన ఆదిపరాశక్తి సమగ్రము, సంపూర్ణము, అతులశుభప్రదమునైన దివ్యశక్తికి ప్రతీకగా చెప్పుకుంటాము. అలాగే కామేశ్వరుడు మహత్వపూర్ణమైన సంపూర్ణమైన శుభప్రదమైన దివ్యచైతన్యానికి ప్రతీకగా చెప్పుకుంటాము. శక్తిగాని, చైతన్యము గాని ప్రత్యేకంగా సమగ్రతను సంతరించుకోవు. రెండూ అవినాభావ సంబంధం కలిగినవి. రెండూ కలసినప్పుడే కార్యం ఆవిష్కృతమౌతుంది, అయ్యగారు (చైతన్యం) అమ్మవారితో (శక్తితో) కలసినప్పుడే ఏదైనా చేయడానికి సమర్థుడౌతున్నాడని ("శివశక్త్యాయుక్తోయది భవతి ప్రభవితుం") సౌందర్యలహరి చెపుతున్నది. చిత్తము చైతన్యము కాగా దేహము శక్తి. ఈ రెంటి కలయిక ఉంటేనే సృష్టి.

అమ్మవారు కొలువుదీరిన పట్టణము శ్రీనగరము లేదా శ్రీపురము.. అనగా దివ్యత్వాన్ని ప్రకటిస్తూ, "సర్వశక్తిమయమైన క్షేత్రము". క్షేత్రము అంటే వసించేది లేదా వాసముండేది. నిరుపాధియు నిరాకారయునైన అమ్మవారు ఒక కార్యాన్ని నిర్వహించేందుకు ఉపాధిని పొందింది. లలితామహాత్రిపురసుందరి ఆకారాన్ని గైకొన్నది కాబట్టి ఆమె శ్రీ పురములో ప్రక-

టితమయింది. ఆమె నిలిచినది కాబట్టి అది శ్రీనగరముగా ప్రాచుర్యాన్ని పొందింది.

బాలాత్రిపురసుందరి దివ్యమైన పరిశుద్ధమైన శక్తికి ప్రతీక కాగా శ్యామల మహాజ్ఞానశక్తి. ఈమెయే బుద్ధికి అధిదేవతగానూ, లలితాంబికకు మంత్రిణిగాను చెప్పబడింది. వారాహీదేవతను లలితాంబికకు దండనాయకిగానూ, మహాబలానికి ప్రతీకగానూ, పరిపాలనా శక్తికి, ధైర్యసాహసాలకు ప్రతీకగానూ దుష్టనాశన శక్తిగాను చెపుతారు. సంపత్కుమారీదేవిని దృఢత్వానికి, బలానికి ప్రతీకగా ఉపాసిస్తారు. ఈ దేవతాశక్తియే సంకల్పాన్ని కార్యరూపంలోకి తెచ్చే శక్తి. దీనినే సంస్థాగత చైతన్యం, సమీకరణ శక్తికి ప్రతీకలుగా చెపుతాము. అలాగే అశ్వారూఢాదేవిని వేగవంతమైన శక్తికి ప్రతీకగానూ, జ్వాలామాలినిని అగ్నిశక్తికి ప్రతీకగానూ చెపుతారు. రాజశ్యామల ఏమిచేయాలో చెపుతుంది.. వారాహి తెలిసిన దానిని కార్యరూపంలో ఆవిష్కరిస్తుంది. అంటే జ్ఞానం దిశను చూపుతుంది.. కార్యశక్తి ఆ దిశలో నడిపిస్తుంది. నైపుణ్యం కార్యాన్ని ఆవిష్కరిస్తుంది.

విఘ్నేశ్వరుడు కార్యసాధనలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించే శక్తిగా చెపుతారు. అతని అధీనంలో బుద్ధి సిద్ధి దేవతలు ఉండడాన్ని బుద్ధితో విచారించి విఘ్నాలను తొలగించుకుంటూ ముందుకు సాగితే కార్య సిద్ధి కలుగుతుందనే భావనకు ప్రతీకగా చెపుతారు. నారాయణదశాకృతి అనడంలో పదిదిక్కులా వ్యాప్తమైన దశవిధ చైతన్యాలను స్ఫురింపచేస్తుంది. నారము అనగా నీరు జ్ఞానము. నీరు దశదిశలా విస్తరిస్తుంది. అలాగే జ్ఞానమూ విస్తరిస్తుంది. అయితే నీరయినా జ్ఞానమయినా మంచికి ఉపయోగిస్తే సర్వానందకారియై శుభాలను అనుగ్రహిస్తాయి.. చెడుకు ఉపయోగిస్తే.. ఉపద్రవాలను తోడుగాతెస్తాయి. అలాగే మహాపాశుపతమనేది సర్వదుష్టనాశక చైతన్యాన్ని తెలుపుతుంది. శక్తిసేన.. దివ్యమైన గుణములతో కూడిన బలముల సమూహము.

భండాసురుడు అంటే.. భండాసురుని వ్యక్తిగా చూడవద్దు. మానవునిలో సహజమైన జ్ఞానాన్ని కప్పివేసే అంతరంగంలోని అహంకారానికి ప్రతీకగా చూడాలి.. కామదహనం పిమ్మట ఆ భస్మం నుండి జనించిన వాడు భండాసురుడు. అంటే కామం నశించినా దాని భస్మం పూర్తిగా ప్రక్షాళన కాలేదు. లేదా అంతరంగ శుద్ధికాలేదు అన్నది భావన. అహంకారం, స్వార్థం, మమకారం, జడత్వం వీటితో ఆత్మజ్ఞానాన్ని కప్పివేసుకున్న అజ్ఞానానికి ప్రతీక భండాసురుడు. నిజానికి అహంకారం చైతన్యవంతమైతే దుష్టప్రవృత్తికి మార్గంచూపుతుంది. లలితాదేవి ప్రకటించిన యుద్ధం బాహ్యాయుద్ధం కాదు. అజ్ఞానంపై జ్ఞానాన్ని, అహంకారంపై చైతన్యాన్ని, జడత్వంపై సృజనశక్తిని పంపించి అహంకారాన్ని సమూలంగా తొలగించింది అని భావించాలి.

అహంకారం నుండి ప్రకటితమయ్యేది దుష్టబుద్ధి.. దానినే విశుక్రుడు అన్నారు. దుష్టబుద్ధి ఇతరులకు హానిచేసి ఆనందించాలని భావిస్తుంది. ఆ భావనా జనితమైనవాడే.. విషంగుడు. వారి వద్ద ఉండేది విఘ్నయంత్రము.. ప్రతి ఉత్తమ కార్యానికి విఘ్నకారణాలను సృజించాలనే బుద్ధితో ప్రణాళికలు రచించడం.. నిజానికి యంత్రము అంటే మనము దానికి ఇచ్చినది ఏదైనా దానిని పెంచి మనకు అందించేది. చెడుభావనతో దానిని నింపిన సమయంలో అది విఘ్నయంత్రంగా లోకానికి అపకారం చేయడానికి ఉపక్రమిస్తుంది.

ఇకభండునికుమారులు.. మన అంతరంగంలోని దుర్మార్గపు చర్యలు, భండుని సేన.. దుష్టుల యొక్క సేనావాహిని, శూన్యకపురము అంటే అశుభాలకు నెలవైనది.. చివరకు ఏమీ మిగలకుండా చేసేదిగా భావించవచ్చు.

మానసికంగా భండాసురుడు అహంకార రూపంలోనూ, నేను నాది అనే మమకారాల రూపంలోనూ అధికార వ్యామోహ రూపంలోనూ, ఆధిక్యతను చాటుకునే రూపంలోనూ మనలోనే ఉన్నాడు..

దీనిని సామాజిక కోణంలో పరిశీలిస్తే... భండాసురుడు

అధికార దుర్వినియోగానికి, స్వార్థపూరిత చింతనకు, అన్యాయానికి, వివక్షలకు, విలువల క్షీణతకు, సృజనశీలతను అణిచివేసే శక్తులకు ప్రతీకగా చూడవచ్చు. లలితాదేవి యొక్క సేనావాహిని ఈ అధార్మిక శక్తులను అణిచివేసింది. అనడంలో కేవలం ఆయుధాలు ధరించిన దేవతలు భండాసురుని శక్తులను సంహరించాయి అనుకోవడం సరికాదు. లలితాదేవి శక్తులను సానుకూల శక్తులకు ప్రతీకలుగా చూడాలి. జ్ఞానం వల్ల వివేకం, విచక్షణలు వెలుగుచూస్తాయి. ధార్మికప్రవర్తన వల్ల నైతికత నిలుస్తుంది. ప్రేమవల్ల మానవీయత వికసిస్తుంది. ధైర్య సాహసాల వల్ల అన్యాయాన్ని, అధర్మాన్ని ఎదుర్కొనే శక్తి ఉత్తేజితమౌతుంది. సృజనశీలత వల్ల సమాజం నూతనంగా ఆవిష్కృతమౌతుంది.

వ్యక్తి స్థాయిలో చూస్తే భండాసుర వధ అనేది అహంకార నిర్మూలనంగా తీసుకోవాలి. సామాజిక స్థాయిలో భండాసుర వధను అన్యాయ వ్యవస్థలపై ధర్మచైతన్య విజయంగా భావించాలి. ఆధ్యాత్మిక స్థాయిలో భండాసుర వధను అజ్ఞానం తొలగి చైతన్యం వికసించడంగా భావించాలి.

ఇక్కడొక ప్రశ్న ఎదురవవచ్చు.. జగత్తంతా ఉన్నది ఒకే ఒక చైతన్యం.. అదీ అమ్మవారే కదా. అప్పుడు భండాసురునిలోనూ ఉన్నది అమ్మవారే కదా.. అప్పుడు ఆమె ఎవరితో యుద్ధం



చేస్తుంది?

అద్వైత దృష్టితో పరిశీలిస్తే.. ఆమె ఎవరితోనూ యుద్ధం చేయలేదు. తనలోనే ఏర్పడిన అవిద్య అనబడే ఆవరణాన్ని తనలోనే ఉన్నట్టి జ్ఞానమనే శక్తితో తొలగించింది లేదా అణచివేసింది. ఇక్కడ మరొక అంశాన్ని గుర్తించాలి. సకారాత్మకశక్తులు, నకారాత్మకశక్తులు రెండూ ఉంటేనే సమగ్రత. ఒకటి ఉండి మరొకటి లేని స్థితి ఉండదు. కాకపోతే ఏది చైతన్యవంతంగా ఉన్నది ఏది జడతను ఆదరిస్తున్నది అనేదే ముఖ్యమైనది. శక్తి ఒక్కటే రూపాలు లేదా ధర్మాలు అనేకం మాత్రమే.

దేవీ ఉపాసనలో పరాశక్తి సర్వవ్యాపిని. భండాసురుడిలో ఉన్న చైతన్యం కూడా ఆమెదే. అతనిలోని శక్తి కూడా ఆమెదే. అతన్ని సంహరించే లలితా శక్తి కూడా ఆమెదే. నిజానికిది రెండు శక్తుల మధ్య యుద్ధం కాదు. అజ్ఞానంతో ఆవరించబడిన చైతన్యం.. అదే చైతన్యంలోని జ్ఞానశక్తి చేత తన ఆవరణాన్ని తొలగించుకోవడం. దీపం చీకటితో యుద్ధం చేయదు. దీపం వెలిగినప్పుడు చీకటి స్వయంగా తొలగిపోతుంది. అలాగే జ్ఞానం అజ్ఞానంతో యుద్ధం చేయదు.. జ్ఞానం వ్యక్తమైనప్పుడు అజ్ఞానం నిలవదు.

మరొక ప్రశ్న.. "వధ" ఎందుకు? ఇక్కడే పురాణ భాషకు, తాత్త్విక భాషకు మధ్య ఉన్న తేడాను గుర్తించాలి. పురాణం "వధ" అంటుంది. తాత్త్వికత దానినే "అవిద్యా నివృత్తి"గా చెపుతుంది. ఈ ప్రక్రియలో భండాసురుని వ్యక్తిత్వాన్ని ఆవరించిన అహంకారం, మమకారం, అవిద్య, వికారాలు తొలగిపోయాయి. అంతేకానీ వాటికి ఆధారమైన చైతన్యం నశించదు.

లలితాత్రిపురసుందరి భండాసురుడిని నాశనం చేయలేదు.. అతనిలోని అసురత్వాన్ని తొలగించింది.

సామాజిక కోణంలో వ్యక్తిపై ద్వేషం కాదు. అతడి దుష్ప్రవృత్తిపై ప్రతిఘటన కావాలి. మనిషి నిర్మూలనం కాదు.. మనిషిలోని అజ్ఞాన నిర్మూలనం జరగాలి.

పాలకుర్తి రామమూర్తి

ఆధారగ్రంథాలు..

1. శ్రీ లలితా సహస్రనామ బోధామృతలహరి శ్రీ గట్టు నారాయణ గురూజీ
2. శ్రీ లలితాంబికా చరిత్రము .. సంక్షిప్త లలితోపాఖ్యానము శ్రీ గట్టు నారాయణ గురూజీ
3. శ్రీ దేవీ భాగవతం

శివ ధర్మ పురాణం -సంక్షిప్త పరిచయం



డా !! పోచనపెద్ది వేంకట మురళీ కృష్ణ

రాజస పురాణాలలో భగవంతుని ప్రత్యేకంగా వర్ణించబడుతుంది. (ఉ: బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మ వైవర్త మొ. పురాణాలు. తామస పురాణాలలో సత్వ గుణం ప్రధానంగా ఉంటుంది (ఉ : మత్స్య, కూర్మ, లింగ, మొ. పురాణాలు). ఉప పురాణాలలోను ఈ లక్షణాలు కనబడతాయి.

పురాణం -అర్ధ వివరణ :-------

నిరుక్త కారుడు పురాణ శబ్దార్ధాన్ని వివరిస్తూ " పురా నవం భవతి, ప్రాచీన
మపి , యన్నవం భవతి తత్ పురాణమ్ ." అని చెప్పాడు . పురాతనమైన ఇతి వృత్తం కలిగి ఉన్నా చదువుతూ ఉంటే అది కొత్తగా అనిపిస్తుంది . అటువంటి గ్రంధమే పురాణం అవుతుంది .అని నిరుక్త కారుడు చెప్పాడు . సాహిత్యకారులు ఎక్కువగా ఈ అర్ధాన్ని అంగీకరించారు . కొన్ని పురాణాలలో " పురాణ శబ్దాన్ని " వివరించాయి
వాయు పురాణం లో (1, 203) " యస్మాత్ పురా హ్యనతీదం పురాణం తేన తత్
స్మృతమ్ " అని చెప్పబడింది . మత్స్య పురాణంలో " పురాతనస్య కల్పస్య పురాణాని విదుర్బుధాః " అని చెప్పబడింది . పద్మ పురాణంలో " పురా పరంపరా వష్టి పురాణం తేన స్మృతమ్ . " అని చెప్పబడింది .

ధర్మ పురాణాల పరంపర : -----

పురాణాలలో ధర్మాన్ని విస్తృత పరచడానికి ధర్మ,ధర్మేతర పురణాలు వచ్చాయి . వీటిని ధర్మ శాస్త్రాలుగా ఆనాటి పండితులు పరిగణించారు . శివ పురాణాన్ని ఆధారంగా చేసుకొని శివ ధర్మ పురాణం , శివ ధర్మోత్తర పురాణాలు వచ్చాయి . అలాగే విష్ణు పురాణాన్ని ఆధారంగా చేసుకొని విష్ణు ధర్మ పురాణం , విష్ణు ధర్మోత్తర పురాణాలు వచ్చాయి .సౌర పురాణాన్ని ఆధారంగా సౌర ధర్మ పురాణం ,సౌర ధర్మోత్తర పురాణం వచ్చింది .

శివ ధర్మ పురాణం - కాల నిర్ణయం:----------


పురాణాల కాల నిర్ణయం చేయడానికి తగినన్ని ఉపపత్తులు లభించవు . అయినా గ్రంధాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే కొన్ని ఆధారాలు లభించక పోవు . పరిశోధకారులు కొన్ని ఆధారాలను అనుసరించి శివ ధర్మ పురాణ కాల నిర్ణయం ఈ విధంగా చేసారు

ఈ గ్రంధాన్ని మొదట ధర్మ శాస్త్రంగా పరిగణించి , తరువాత ఉప పురాణంగా అంగీకరించారు . క్రీ. శ . 1070- 1279 వరకు దక్షిణ భారత దేశాన్ని పాలించిన చాళుక్యుల శాసనాలలో శివధర్మం సూచింపబడింది .దీనిని బట్టి శివధర్మ పురాణం క్రీ. శ. 1000 సం . లోనిది అని తెలుస్తోంది . లక్ష్మీ కామ దేవుడు రచించిన కృత్య రత్నాకరంలో శిధర్మం సూచింపబడింది .సౌర ఉప పురాణంలోను శివ ధర్మ పురాణం ప్రస్తావన ఉంది . కూర్మ పురాణం , గరుడ పురాణం , స్కాంద పురాణం , పరాశర ఉప పురాణం , మొదలైన పురాణాలలో ఉపపురాణాలను చెప్పి నప్పుడు శివధర్మ పురాణం చెప్పబడింది .భవిష్య పురాణంలోను శివ ధర్మాలు
చెప్పబడ్డాయి . అందువలన ఈ గ్రంధం క్రీ. శ . 700 తరువాత రచింపబడింది .
యాజ్ఞవల్క్య స్మృతికి ముందే శివ ధర్మ పురాణం రచింపబడిందని పండితులు భావించారు .

(ఇంకా ఉంది)

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు



శ్రీ నివాసునికి బంగారు జారీ గల వస్త్రాలు,ఆభరణాలు ధరింప జేసి అందంగా స్వామిని అలం-కరింప జేయగా వారు వచ్చి రత్నపీఠంపై ఆసీనులై యున్నారు.

ఆసమయంలో వకుళాదేవి లక్ష్మీదేవి ని పిలచి శ్రీ నివాసుని ముఖముపై కుంకుమ రేఖ ఉంచమని కోరగా ఆమె అట్లే చేసినది.పెండ్లి కుమారుని రూపంలో ఎంతో అందంగా అలంకరింప బడి యున్న శ్రీ నివాసుని దేవ,నాగ,య-క్ష,కింపురుషాదులం దరూ దర్శించి ఆనందిస్తూ ఉండగా శ్రీ నివాసుడు వశిష్టుల వారిని పిలిచి తద నంతరం చేయవల-సిన కార్యక్రమాలా చరిం పమని కోరగా వశిష్టులవారు స్వామి వారి వివాహానికి తదుపరి చే-యవలసిన క్రియలను తన తోటి సిబ్బంది కి తెలియజేసి శ్రీ నివాసుని తో మీ కులదైవం ఎవరని ప్రశ్నించగా..... పాండవు-లకు,మాకునూ కులదైవం "శమీ వృక్షం" అని దానిని మేము ప్రతిష్టించాలని తెలియజేశారు. ఈ వృక్షం ఎక్కడ ఉందో తెలుసు కోవడం కోసం అక్కడ ఉన్నవారు వారిలో వారు చర్చించు కుంటూ ఉండగా అగస్త్యమహర్షి వారితో మనం ఉంటున్న ప్రాంతమునకు ఉత్తర దిక్కుగా కుమార తీర్థ ప్రాం-గణంలో "శమీ వృక్షము" న్నది. అక్కడకు వెళ్ళి చిన్న వృక్ష శాఖ తెచ్చి ఇక్కడ దానిని ఉంచి పూజించ వచ్చని శ్రీ నివాసుని-కి తెలియజేశారు.శ్రీ నివాసుడు నమస్కరించి అగస్త్యుడు చెప్పిన చోటుకు వెళ్ళి శమీ వృక్షాన్ని దర్శించి చుట్టూ ప్రదక్షిణలు చేసి సాధారణ మానవుని వలే ఆ వృక్షానికి పూజాదులు నిర్వ-హించి నమస్కరిస్తూ ద్వా-పరంలో పాండవులను దుర్యో-ధనాధులు మాయా జూదంలో ఓడించి వారిని 12సంవత్సరాలు అరణ్యవాసం చేయించి అది పూర్తి తరువాత ఒక సంవ-త్సరం అజ్ఞాత వాసం పూర్తి అయ్యేంత వరకూ పాండవుల ఆయుధా లన్నింటినీ ఎవ్వరికీ కనిపించ కుండా జాగర్త పెట్టి తిరిగి వారి చేతికి అందించిన-వృక్షం .త్రేతాయుగం లో రామ-చంద్రుని కి, దేవతలకు కూడా ప్రియమైన దానవు.నాకల్యాణం పూర్తి అయ్యేంత వరకూ కల్యాణ మునకు వచ్చిన దేవతాదుల-కు ఆకాశరాజు కు మరియు వారి సిబ్బందికి ఏవిధమైన తగాదాలు లేకుండా చూసి కల్యాణం జరి-పించమని సాధారణ మానవుని వలే స్వామి శమీవృక్షాన్ని ప్రార్థిం-చారు.యధావిధిగా పూజాదులు నిర్వహించి నైవేద్యము సమ-ర్పించి నమస్కరించి జమ్మి రొబ్బ విరిచి శిరస్సు నా ధరించి భాజా, భజంత్రీల తో వేడుకగా ఇంటి కి రావడం జరిగింది.వశిష్ట మహర్షి తో మాకుల దైవమును ఎక్కడ ప్రతిష్టించాలని అడుగగా నారదుడు స్వామి కి నమస్కరిస్తూ మీరు మీ కులదైవాన్ని వరాహ నారసింహ స్వామి ప్రాంగణ-ములో ప్రతిష్టించమని తెలియ జేయగా, వీరు వశిష్ట మహర్షి తో కలిసి వరాహ నరసింహ స్వామి చెంతకు చేరి వారి తో స్వామీ నేను పద్మావతిని వివాహం చేసుకుం-

టున్నాను.గాన మీరు భూదేవి తో కలసి వధువు తండ్రి యగు ఆకాశరాజు గృహన జరిగే మా వివాహమునకు వచ్చి మమ్మానందింప జేయమని కోరగా వరాహ నారసింహ స్వామి శ్రీ నివాసుని తో నా బదులు వకుళాదేవి వస్తుందని మీతోనే ఉంటుందని తెలియజేయగా శ్రీ నివాసుడు మీ ఆలయ సమీప మునందే మా కులదేవత యగు" శమీవృక్షం" ప్రతిష్టించెద నని తెలియజేయగా వరాహ స్వామి అంగీకరించుట జరిగినది.శ్రీ నివాసుడు శమీ వృక్షమును వరాహస్వామి ప్రాంగణంలో ప్రతిష్టించి బంగారు ఆభరణాలు వస్త్రాలతో అలంకరించి యధా విధిగా పూజాధికములు నిర్వహించి యున్నారు.ఈవిధంగా పుణ్యాహవచనము తదపరి వారి కులదేవతను ప్రతిష్టించుట జరిగినది. తదుపరి వారు ఆకాశరాజు నగరానికి వెళ్ళుటకు సిద్ధపడుతుంటే, "ఈసమయంలో భోజనాదులు పూర్తి అయితే గాని ప్రయాణించ రాదని "ఇది తన అభిప్రాయంగా బ్రహ్మ గారు శ్రీ నివాసుని కి తెలియజేశారు. అంతేకాదు ఇక్కడ నుండి ఆకాశరాజు నగరం చాలా దూరముగా నున్నది.వివాహమునకు వచ్చే వారిలో వృద్ధులు,పిల్లలు,-స్త్రీలు కూడా ఉన్నారు.వారిలో చాలామంది ఆకలితో ఉన్నట్లు చాలా నీరసంగా కనిపిస్తున్నారు మీ కల్యాణం చూడాలని వచ్చిన వారందరి ఆకలి తీర్చడం మన ధర్మం.అనగానేను వైకుంఠం నుండి ప్రత్యక్షంగా నడిచి భూలోకానికి వట్టి చేతులతో వచ్చాను. ఈలోకంలో బ్రతకడానికి కావలసిన ఏవి ధమైన ధనం నా వద్ద లేదు. నాకు కావలసిన సమస్త సదు పాయములు అన్నీ వకుళమాత చూస్తోంది.బ్రహ్మాదులు స్వామి తో ఈ భూలోకంలో ఉన్న సకల జీవరాశి బ్రతకడానికి ముఖ్యం గా ఆహారం,నీరు, వసతి చాలా అవసరం.వచ్చిన వారందరికీ వసతి,నీరు సదుపాయములు దేవతలు ఏర్పాటు చేసి యున్నాడు.ఇక ఆహార సదుపాయము లకు తగిన ధనం కావాలి .మన వద్ద ధనం లేకపోతే ఎవరి వద్ద నైనా ఋణమైనా చేయవలసి వుంటుందని తెలియజేయగా "నా వివాహమునకు కావలసినంత ధనము ఎవరిస్తారని" శ్రీ నివాసుడు ప్రశ్నించగా....దేవతలు కుబేరుడు మీకు కావలసినంత ధనాన్ని ఇస్తాడని తెలియజేయగా .... శ్రీ నివాసుడు కుబేరుని పిలవమని ఆదేశించగా ... కుబేరుడు స్వామి చెంతకు వచ్చి నమస్కరించి రెండు చేతులు కట్టుకుని నిలబడగా ... శ్రీ నివాసుడు కుబేరుని తో ఈ కలియుగంలో ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహం చేసుకోవాలని భావించాను నా వివాహానికి సంబందించి కావలసినంత ధనం చతుర్ముఖ బ్రహ్మ కు అప్పగించ వలసినది గా కోరడం జరిగింది.కుబేరుడు శ్రీ నివాసుని తో స్వామీ క్షమించాలి.ఒక్కొక్క యుగములో ఒక్కొక్క రూపంతో మీరు అవతరిస్తారు. ఇది కలియుగం అధర్మం మూడు పాళ్ళు గా లోకంలో నడుస్తూ ఉంటుంది . మీకు నేను ధనం ఇస్తే నేను మీకు ధనం ఇచ్చి నట్లు ఆధారంగా కనీసం ఒక పత్రమైనా వ్రాసి ఇవ్వమని కోరాడు. కుబేరుడు రెండు చేతులూ జోడించి నమస్కరిస్తూ ఇది కలియుగ ధర్మం గాన నన్ను క్షమించండి అన్నాడు . స్వామి అంగీకరిస్తూ కుబేరుడు నుండి "శ్రీ రామ ముద్రగల పదునాల్గు లక్షలమాడల" రూపంగా ధనాన్ని స్వీకరించి వడ్డీతో తిరిగి చెల్లించే విధంగా పత్రం వ్రాయగా బ్రహ్మ, మహేశ్వరుడు,రావి వృక్షము సాక్షులుగా పత్రం పై సంతకం చేసి యున్నారు.ఈ పత్రాన్ని కుబేరునకు అందించగా కుబేరుడు వివాహ ప్రక్రియ కు సంభందించిన సరుకులు మరియు ఆహారపదార్థాలకు సంభందించిన పప్పులు బెల్లం నూనెలు వగైరా సరుకులు మరియు వివాహ నికి కావలసిన ఇతర వస్తువులను సమకూర్చడం జరిగింది.కల్యాణమునకు వచ్చిన బ్రాహ్మణులకు మంచి విలువ గల పంచెలు, కండువాలు బ్రాహ్మణ స్త్రీ లకు చీరలు దేవతలకు పట్టు వస్త్రాలు పెండ్లి కుమారునకు-అంగుళీకము, పెండ్లి కుమార్తె కు మట్టెలు, మంగళసూత్రం వంటి కావలసిన వస్తువులను స్వామి ఆజ్ఞాపించి నంతనే కుబేరుడు శ్రీ నివాసుని వివాహ నికి కావలసిన

సరుకులు మరియు వచ్చిన అతిథుల భోజనము నకు కావలసిన బియ్యం పప్పులు కూరలు ఉప్పులు మొదలైన ఆహారపదార్థాలు సిద్ధ పరచి స్వామి కి తెలియజేయడం జరిగింది.

శ్రీ నివాసుడు కుమారస్వామి ద్వారా అగ్నిహోత్రుని పిలిచి నీవు నీ భార్య యగు స్వాహా దేవితో కలిసి వచ్చిన అతిథులందరికీ విందు భోజనమునకై సరుకులు అన్నీ సిద్ధంగా ఉన్నాయి.గాన వేడి వేడిగా వంటలు వండి పదార్థాలు సిద్ధం చేయమని ఆజ్ఞాపించగా అగ్ని హోత్రుడు స్వామి తో ఇంత మందికి వంట వండే పాత్రలు నా చెంత లేవని తెలియజేయగా శ్రీ నివాసుడు పాత్రల నిమిత్తం అన్నముపాత్ర స్వామి పుష్కరిణి తీర్థము నకు, పప్పు ను పాపనాశని తీర్థమున కు, ఆకాశగంగ కు బెల్లం తో కూడిన పరమాన్నము ను దేవతీర్థమున కూరలు,తుంబురు తీర్థమున పులిహోర,కుమార తీర్థము న వివిధ రకముల పిండి వంటలు, పాండు తీర్థము నకు పులుసు, అప్పగించినా మిగిలిన తీర్థములు కూడా ముందుకు వచ్చి పరమాత్మ సేవకై ముందుకు రాగా కంద మూల ఫలములు, పండ్లు, తాంబూలము వంటివి అప్పగించుట జరిగింది.

అగ్ని హోత్రుడు శ్రీ నివాసుని అనేక విధములుగా కీర్తిస్తూ పుణ్యతీర్థలు అందించిన సహకారంతో వంటలు పూర్తి చేయడం జరిగింది. .పంచభక్ష్య-పరమాన్నములతో కల్యాణం నిమిత్తం శ్రీనివాసుని చెంతకు వచ్చిన అతిథులు అందిరికీ శ్రీ నివాసుడు చెప్పిన విధంగా అహోబిల నరసింహస్వామి వారి కి బ్రహ్మ గారు అగ్నిహోత్రుడు వండిన ఆహారపదార్థాలు అన్నింటినీ నివేదించిన తదుపరి అందిరికీ (వచ్చిన దేవతలు, బ్రాహ్మణులు అంతా సంఘ సంఘములు గా పాండు తీర్థము నుండి శ్రీ శైలం వరుకూ విస్తరించి యున్నారుట) స్వామి చెప్పిన విధంగా భోజనాల కార్యక్రమం అందిరికీ సంతృప్తిగా పూర్తి అయ్యింది.

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు..25వ భాగం

శ్రీ నివాసుని కల్యాణ వేడుకలు ముందునుండి చూడాలన్న ఆతృతతో లెక్కించుటకు వీలు లేని విధంగా అనేకమంది భక్తులు రాగా వచ్చిన వారందరికీ సకల సదుపాయములతో పాటు అన్నము, పప్పు ,కూరలు, వడియాలు ,అప్పడాలు వంటి అనేకరకాలు ఏర్పాటు చేయడం జరిగింది . సాధారణంగా ఎక్కువ తినే వారి కి. వారు కోరుకున్నంత లేదనకుండా పదార్థాలు వడ్డించుట జరిగింది . భోజనాలు పూర్తి అయ్యేసరికి చీకటి పడిన కారణంగా వచ్చిన వారంతా పడకకు వీలుగా ఉండే విధంగా సరియైన చోటు చూసుకుని అంతా నిద్రించుట జరిగింది. మరుసటిరోజు సూర్యోదయం కాగానే శ్రీ నివాసుడు బ్రహ్మ చెంతకు గరుడుని పంపి నీవు తొందరగా నూతన వస్త్రాలు ధరించి అందంగా అలంకరించు కుని నాతో కూడా ఆకాశరాజు నగరానికి రావడానికి సిద్ధం గా ఉండమని కబురు పంపడం జరిగింది.అంతే కాదు విచిత్రమైన రకరకాల శబ్దాలను పలికే గొప్పవాయిద్య సాధనాలు, చక్కగా అలంకరింప బడిన విచిత్ర వాహనాలు, రథములు, పల్లకీలు వంటివి మనతో కూడా ఉండేవిధంగా ఏర్పాటుచేయాలి. అంతేకాదు లెక్కింప వీలులేని ఏనుగులు,గుర్రములు, వృషభములు. కాలి భటులు, ధనుర్విద్య లలోఆరితేరిన వీరులు ,ధనుర్భణములు ధరించినవీరులను ముందుంచుకొని బ్రహ్మ శ్రీ నివాసుని చెంతకు రాగా శ్రీ నివాసుడు ..మన ప్రయాణానికి ఇంకా ఆలస్యం ఏమిటని? బ్రహ్మను ప్రశ్నించగా మన సైన్యం కూడా ఆయుధాలు ధరించి ప్రయాణానికి సిద్ధం గా ఉన్నారు. మీరు గరుడుని అధిరోహించి బయలు దేరమని ప్రార్థించగా స్వామి గరుడుని పై కూర్చొనగా ఆది శేషుడు స్వామి కి నీడగా తెల్లని గొడుగు పట్టుకున్నాడు.విష్వక్సేనుడు మంచి రత్నము వంటి పిడిగల విసినకర్ర చేత ధరించి స్వామి కి విసురుచున్నారు.వాయుదేవుడు రెండు చామరములను తీసుకుని భక్తి తో విసరసాగాడు. శ్రీ దేవి ఒక బంగారు రథము లోను, శ్రీ నివాసుని తల్లి

వకుళమాలికాదేవిని సూర్యుని వంటి కాంతిగల విమానము పైన,బ్రహ్మేంద్రాది దేవతలు,నర్తించువారు మరియు నాట్యము చేయువారు,గాన గంధర్వులు వెంట రాగా శ్రీ నివాసుడు దేవ,-దానవ,యక్ష,,గంధర్వ, ఋషులు,మునులు, మనుష్యులలో స్త్రీ,పురుష, బాలబాలికల తో సహా అందరితో వైభవంగా శ్రీ నివాసుడు ప్రయాణిస్తున్నాడు.శ్రీ నివాసునితో కూడా ఉన్న భక్తులు శేషాద్రి నుండి నారాయణపురం వరకూ ఇసుక వేస్తే రాలనంత జనం ఉన్నారు. వేదపండితులు వేదగానం చేస్తూ వెంట వస్తున్నారు.గరుత్మంతునిపై వస్తున్న శ్రీ నివాసుని వేదవ్యాసుని కుమారుడు శ్రీ శుకయోగీంద్రుడు దర్శించి సాష్టాంగ నమస్కారము చేసి మీదర్శనంతో నా తపస్సు ఫలించింది.బ్రహ్మాది దేవతలకు కూడా లభించని మీదర్శనం నాకు లభించింది. నాజన్మ ధన్యమైనది

అనగా గరుడుడు నుండి శ్రీ నివాసుడు క్రిందకు దిగి శుకయోగీంద్రుని ఆశీర్వదించి నీవు బ్రహ్మచర్య దీక్షా నిష్టా గరిష్టుడవు.మేము సంసారిక విషయము లందు ఆశక్తి గలవారము అని స్వామి పలుకగా శుకయోగీంద్రుడు శ్రీ నివాసుని తో స్వామీ! నా తృప్తి కోసం నేను తెచ్చిన ఈకందమూల ఫలాలు భుజింప మని ప్రార్థించగా....నేడు ఆకాశరాజు నగరము నకు వెళ్ళి ఆ మహానుభావుని ఆతిథ్యం స్వీకరించాలని నేను నా కుటుంబమే కాదు బ్రహ్మేంద్రాదిదేవతలు, లెక్కించలేని విధంగా నావెంట వస్తున్న నా భక్తులు అంతా కలసి ప్రయాణిస్తున్నాము.. ఈసమయం లో కాక ... ఈసారి అవకాశం లభించినపుడు తప్పని సరిగా నీ ఆతిథ్యం స్వీకరిస్తా... అనగా శ్రీ శుకయోగీంద్రుడు కళ్ళ వెంబడి నీళ్ళు పెట్టు కుంటూ ఈ పేదవాడి ఈ చిన్న కోర్కె నెరవేర్చమని ప్రాధేయ పడుతూ ప్రార్థించగా శ్రీ నివాసుడు కాదనలేక శుకయోగీంద్రులకు తృప్తి కలిగే విధంగా ఆయన ఇచ్చిన కందమూల ఫలాలు స్వామి తృప్తి గా భుజించడం జరింగింది. స్వామి లక్ష్మీదేవి వైపు చూడగా అర్థం చేసుకుని ఆమె వకుళమాలికను తీసుకుని వారు కూడా శుకయోగీంద్రుని ఆతిథ్యాన్ని స్వీకరించి తృప్తిగా భుజించుట జరిగింది.ఈవిషయం మునీంద్రులకంటపడగా కోపగించిన మునులు ఒక్కసారిగా పైకి లేవగా శ్రీ నివాసుడు ఆ విషయాన్ని గమనించి కామధేనువను సృష్టించి ఋషులు మరియు ఆకలి గొన్న వారందరి సమస్త కోర్కెలు నెరవేర్చే విధంగా చేయడం తో ఋషులు మరియు స్వామి భక్తులు అంతా శుకయోగీంద్రుడు ఆతిథ్యాన్ని ఒక్క స్వామి కుటుంబానికే కాకుండా అందరికీ ఆతిథ్యాన్ని పంచాడన్ని గొప్పతనం గా భావించి వారిని కీర్తించడం జరిగింది.ఇలా జరపడానికి కారణం స్వామి యొక్క అనుగ్రహమే .

ఆకాశరాజు కుమార్తె పద్మావతికి పరిమళించు చున్న నూనెల నుపయోగించి తలంటి బంగారు జారీ గల వస్త్రము లను ధరింపజేసి చెలికత్తెలు ఆమెను అందముగా అలంకరింప జేసి ఏనుగు పై అధిష్టింప జేసి ఆకాశరాజు,అతని పుత్రుడు,సోదరుడు తొండమానుడు ,పురోహితుని తో కలసి శ్రీ నివాసునికి చతురంగ బలములతో ఏనుగులు,గుర్రములు,రథములు, వంటి వివిధ రకముల అనేక వాహనములతో చామరములు,విసినకర్రలు, అనేక రకముల జెండాలతో భేరీ దుంధుభుల వంటి మంగళ వాయిద్య సాధనాలతో నర్తకులు,నాట్యముచేయువారు.ఇంకా మనకు తెలియని అనేక రంగ ములవారితో కలిసి స్వామిని ఆహ్వానించుటకు ఎదురు సన్నాహం గా బయలు దేరారు. మధ్యలో ఒకరినొకరు కలవడం జరిగింది.ఆకాశరాజు కు పురోహితుడైన దేవేంద్రుడు శ్రీ నివాసుని పరిచయం చేయగా నాకుమార్తెకు భర్తగా తమరు లభించుట నా పూర్వజన్మ సుకృతం.అన్నాడు ఆకాశరాజు. శ్రీ నివాసుడు అతని పురోహితునితో కలిసి ఆకాశరాజు చెంతకు రాగా ఆకాశరాజు వారందరితో కలసి పద్మావతి చెంతకు రావడం జరిగింది. నారదుడు శ్రీ నివాసుని కి ఆకాశరాజును నీమామ గారని శ్రీ నివాసుని కి పరిచయం చేయగా

ఆకాశరాజు ఆనందంతో ఉప్పొంగి పోయాడు.ఆకాశరాజు ఆఇంటి గుమ్మము చెంతకు వచ్చి కాళ్ళు కడిగి గంధాదులు వస్త్రాభరణములు అందించి అల్లుని ఆనందంగా గౌరవించారు.ఆసమయంలో పద్మావతి తండ్రి ప్రక్కనే యుండి తనకు కాబోయే భర్త శ్రీ నివాసుని తన కనులారా గాంచి ఆనందం అనుభవిస్తుంటే అదేవిధంగా పద్మవతిని శ్రీ నివాసుడు తదేకంగా చూస్తూ ఆనందాన్ని అనుభవిస్తున్నాడు. ఆజంటను చూసిన వారంతా చక్కటి జంట అని ఆనందం తోపొంగి పోతున్నారు.

శ్రీ నివాసుడు పద్మావతి తో కలసి ఊరి ముందు ఉన్న కనుక దుర్గమ్మను చేరి నమస్కరించి పద్మావతి తో తన కల్యాణం జరిపించమని శ్రీ నివాసుడు, శ్రీ నివాసుని తో తన కల్యాణం జరిపించమని పద్మావతి ఆతల్లి ని కోరుకుని నమస్కరించి ఐరావతము అను గజముపై పద్మావతి,గరుడుని పై శ్రీ నివాసుడు యధావిధిగా కూర్చోవడం జరిగింది. వీరిపై పుష్పములు, అక్షింతలు, మరియు అనేక రకముల పరిమళమంగళద్రవ్యాలు చల్లుతున్నారు.వేదాది గ్రంధాల అధ్యయనం జరుగు తోంది.భక్తులు తాళాలు, తప్పెట లతో భజనలు, గంధర్వగానములు,అనేక మంది స్వామి వారి భక్తులు పాటల రూపంలో,వారికి వచ్చిన వాయిద్య సాధనములు వాయిస్తూ శ్రీ నివాసుని కల్యాణ వేడుకల్లో



పాల్గొని ఆనందాన్ని అనుభవిస్తున్నారు.శ్రీ నివాసుని, పద్మావతులను. "నారాయణపుర మంతా"మెల్లగా ఊరేగించి పలువురు ముత్తైదువులు చే హారతి ఇప్పించి వధూవరుల వారివారి విడిది గృహములకు వేరువేరుగా పంపడం జరిగింది.శ్రీ నివాసుని విడిది గృహము నకు తొండమానుడు రాగా శ్రీ నివాసుడు అతనితో వివాహ మునకు వచ్చిన జనులకు,నాకు, నాభార్య లక్ష్మీదేవి కి, నా తల్లి వకుళమాలిక కు బ్రహ్మాది, దేవతలు మరియు నా వారంతా చాలా ఆకలి తో యున్నాము వెంటనే భోజనాది కార్యక్రమములు ఏర్పాటు చేయమని కోరారు.ఈవిషయం విని నంతనే తొండమా నడు సాక్షాత్తు శ్రీ మన్నా రామాయణ స్వరూపుడైన శ్రీ నివాసునకు ఆకలా!....అంటూ ఆశ్చర్యపోతూ .....ఒక వేళ ఈ కలియుగం లో మానవుడు (శ్రీ నివాసుడు)గా ఈభూమి మీద తిరుగుతున్నాడు గాన అందరిలాగే శ్రీ నివాసుని కి ఆకలి దప్పిక లు తప్పవేమో అనుకుని నా భావనలో ఏవైనా దోషాలు ఉంటే క్షమించమని పరమాత్మను వేడుకుంటూ లెంపలేసుకున్నాడు.. తొండమానుడు వంటశాలలో నున్న అగ్నిహోత్రుని చెంతకు వెళ్ళి పెండ్లి వారికి వంట వండి భోజన ఏర్పాట్లు తొందరగా ఏర్పాటు చేయమని కోరాడు.అగ్నహోత్రుడు పిండివంటలతో సయితం క్షణాల్లో పూర్తి చేసి అందించ గా ముందుగా మగ పెళ్ళి వారు,వారి బంధువులు, వారి అతిధులు, అంతేకాదు వారికోసం వచ్చిన వారంతా భోజనాలు పూర్తి అయిన తరువాత ఆడ పెళ్ళి వారు,వారి బంధువులు తృప్తి గా భుజించుట జరిగింది. అందరి భోజనాలు అయిన తరువాత ఆకాశరాజు శ్రీ నివాసుని కలసి మీ వారందరి భోజనాలు పూర్తి అయ్యాయా....ఇంకా ఎవరైనా ఉన్నారా ...అని అడుగగా అందరి భోజనాలు పూర్తి అయ్యాయని శ్రీ నివాసుడు తెలియజేయగా ఆకాశరాజు మేము చేసిన వాటిలో ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలియజేయమన్నారు. శ్రీ నివాసుడు ఏమీ లేవు అన్నారు . ఆకాశరాజు ఏవైనా లోటుపాట్లు ఉంటే తప్పకుండా సరి చేసుకుంటాం. తెలియ చేయమన్నారు . మీకు ఏది కావాలన్నా మేము మీకు అందుబాటులో ఉంటాం మాకు తెలియజేయండి అని ఆకాశరాజు శ్రీ నివాసునకు చెప్పి నూతన వస్త్రములు సమర్పించి నమస్కరించి తన గృహము నాకు వెడలి పోయెను.

(ఇంకావుంది)

శ్రీ ఆంజనేయం

ధారావాహిక

భక్త జనరక్షకుడు ప్రొద్దుటూరు ఆంజనేయుడు



డా॥కె.రామానందం

కడప జిల్లాకు చెందిన ప్రొద్దుటూరు పట్టణం కడప నుంచి సుమారు 54 కి.మీ దూరంలో ఉన్నది. ఈ పట్టణం అనేక వ్యాపారాలకు ప్రసిద్ధి. కాటన్ మార్కెట్టు, బంగారం వ్యాపారం, బట్టల హోల్‌సేల్ వ్యాపారం ఇచ్చట జోరుగా జరుగుతుంటాయి. ఇక్కడ ప్రసిద్ధి చెందిన కన్యకా పరమేశ్వరి ఆలయం, అయ్యప్ప దేవాలయం, శివాలయం ఉన్నవి. ప్రొద్దుటూరులో దసరా ఉత్సవాలు కడువైభవంగా అన్ని ఆలయాలలో నిర్వహించుచున్నందువల్ల ఈ ప్రాంతాన్ని రెండవ మైసూర్‌గా పరిగణిస్తారు. దసరా నవరాత్రి పూజల సమయంలో విద్యుత్ దీప అలంకరణలతో పట్టణం అత్యంత శోభాయమానంగా కానవస్తుంది.

ప్రొద్దుటూరు పట్టణానికి అతి చేరువలో రామేశ్వర గ్రామం ఉన్నది. అచ్చట శ్రీరామచంద్రమూర్తి వారు తనకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టుకునేందుకు ఒక సైకత లింగాన్ని పొద్దు పొడవక ముందే ప్రతిష్టించడం వల్ల ఈ ప్రాంతానికి ప్రొద్దుటూరు అని పేరు ఏర్పడిందని కథనం. శ్రీరాములు ఒక శివలింగాన్ని కాశీ నుంచి తీసుకురావలసిందిగా హనుమంతునికి పురమాయించాడు. ఆయన నిర్ణయించిన ముహూర్త సమయానికి ఆంజనేయులు శివలింగాన్ని తీసుకురాలేకపోవడంతో, శ్రీరాముడు ఒక



సైకతలింగాన్ని తయారుచేసి ముహూర్త సమయమందు ప్రతిష్ట చేశారు. సైకతలింగాన్ని ప్రతిష్టించిన అనంతరం, హనుమంతుడు కాశీ నుంచి శివలింగాన్ని తెచ్చాడు. అప్పటికే శ్రీరాముడు శివలింగాన్ని ప్రతిష్టించడంతో తీవ్ర వ్యధకు లోనయ్యాడు. తను తీసుకువచ్చిన శివలింగాన్ని కూడా ప్రతిష్టించమని వేడుకున్నాడు. హనుమంతుని కోరికను మన్నించి శ్రీరాములువారు, కాశీ నుండి తీసుకువచ్చిన శివలింగాన్ని సమీపంలో ప్రతిష్టించారు. ప్రొద్దుటూరుకు సీతారామ లక్ష్మణులు, శ్రీ ఆంజనేయ స్వామి త్రేతాయుగంలో రావణవధ అనంతరం వచ్చినట్లు ఆలయ శాసనాలు ద్వారా మనకు అవగతమవుతుంది.

సీతారాములు శివలింగ ప్రతిష్ట అనంతరం అయోధ్యకు పయనమయ్యారు. ఇచ్చట మహర్షులు హనుమను ఇచ్చటనే ఉండిపోమని విన్నవించుకున్నారు. తాను రామసేవ తత్పరుడనని, రాముని కొలువులోనే ఉండవలసి వస్తుందని, వారి అభ్యర్థనను సున్నితంగా తిరస్కరిస్తూ, తన విగ్రహమూర్తిని వారికి ఇచ్చి, తాను ఉన్నట్లే భావించుకోమన్నాడు. అలాగే మునులంతా ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు జరిపారు. కాలక్రమేణా కలియుగం వచ్చేటప్పటికి విగ్రహం కనుమరుగై పోయింది.

కలియుగంలో నేటికి ఆరువందల సం॥ల క్రితం ప్రొద్దుటూరు గ్రామంలోని సంజీవరెడ్డి అనే భక్తునికి స్వప్నంలో సాక్షాత్కారమై, “నేను మీ గ్రామ

సమీపంలో విగ్రహ రూపంలో పడి ఉన్నాను. నన్ను తీసుకొచ్చి మీ గ్రామ పొలిమేరలో ప్రతిష్టించి పూజించుకోండి. మీ గ్రామం అభివృద్ధి చెందుతుంది." అని హనుమంతుడు పలికాడు. ఈ వార్తను గ్రామస్తులకు తెలియపరిచి, ఒక రథాన్ని తయారుచేసి, తన ఇంటినున్న ఎద్దులను రథానికి కట్టి, స్వప్నంలో స్వామివారి చెప్పిన ప్రాంతానికి చేరుకుని, స్వామి విగ్రహాన్ని కనుగొని ఆనంద భరితులైనారు.

మేళతాళాలతో, నృత్యగానాలతో గ్రామస్తులందరూ విగ్రహాన్ని రథంపై తీసుకురాసాగారు. అయితే ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతం దగ్గరకు రాగానే రథం ముందుకు కదలలేదు. ఎద్దులను ఎంత అదిలించినా అవి ఒక్క అడుగు కూడా కదలలేదు. ఎడ్ల యజమాని వాటిని విపరీతంగా కొట్టడం వల్ల అవి అక్కడకక్కడే చనిపోయాయి. ఇక రథాన్ని, రథంలో ఉన్న విగ్రహాన్ని అక్కడే విడిచి వెళ్లిపోయారు. ఆ రాత్రి ఆంజనేయ స్వామి సంజీవరెడ్డికి కలలో కనిపించి రథం ఆగిన చోటే విగ్రహ ప్రతిష్ట చేసి ఆలయం నిర్మాణం చేపట్టమని ఆనతి ఇచ్చాడు. అంతేకాక చనిపోయిన ఎద్దులు తనలో ఐక్యమయ్యాయని, వాటిని ఆలయ సమీపంలో ఖననం చేయమని పలికాడు. స్వామివారు ఆనతి ప్రకారం స్వామివారి విగ్రహం ప్రతిష్టింపబడుటయ , ఆలయ నిర్మాణం జరిగినట్టు స్థల పురాణం.

ఈ ఆంజనేయ ఆలయం నేటి పాల మార్కెట్‌కు చేరువులో ఉన్నది. ఆలయ ప్రవేశ ద్వారాలు ఉత్తరంవైపు, తూర్పుదిశగా ఉన్నవి. ప్రవేశ ద్వారములపై వివిధ దేవతామూర్తుల శిల్పాలు సుందరంగా తీర్చిదిద్దారు. గర్భాలయంపై ఉంచిన గోపురం చాలా అందంగా మలిచారు. ఆలయములోకి ప్రవేశించిన భక్తులు ముఖ మండపం, అంతరాలయం నుంచి గర్భగుడిలో వేంచేసియున్న హనుమను దర్శించుకోవచ్చు. ముఖ మండపంలో స్వామివారికి ఎదురుగా సిమ్మెంటుతో నిర్మింపబడిన ధ్వజస్తంభం ఉన్నది. గర్భాలయంలో స్వామివారి విగ్రహం చాలా ఎత్తుగా ఉంటుంది. స్వామివారి నడుమవద్ద ముందు భాగాన వేదిక ఏర్పాటు చేశారు. స్వామివారి పాదాలు వేదిక క్రింద భాగంలో ఉంటాయి. పూజలు వేదిక పెభాగానే జరుగుతాయి. నిత్యం స్వామిని పుష్పహారాలతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దుతారు. స్వామివారు నిత్యం పెరుగుతున్నారట. పెరుగుదలను ఆపుటకు ఆయన తలపై రాగి యంత్రాన్ని ప్రతిష్టించడంతో విగ్రహం పెరగడం ఆగిపోయినట్లు భక్తుల ఉవాచ.

సంతానం లేనివారు నలుబది దినములు నిష్టగా రోజూ ఆలయంలో ప్రదక్షిణలు గావించినచో స్వామివారు అనుగ్రహించి వారికి సత్సంతానాన్ని ప్రస్తాదిస్తాడని భక్తులు నమ్ముతారు. అదేవిధంగా స్వామివారిని తమ గ్రహ పీడల నివారణకు విద్యాభివృద్ధి కోరుకునేవారు. ఈ స్వామిని భక్తితో సేవించి స్వామి కృపకు పాత్రులౌతారు. తమ అభీష్టాలు నెరవేరుటకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించుకొంటారు. అందుచే ఆలయం నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రతిరోజు స్వామివారికి ఆలయ అర్చనలు పూజలు చేస్తారు. వైశాఖమాసం హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు. శ్రావణమాసంలో మరియు వివిధ పర్వదినాలలో, వివిధరకాల ఉత్సవాలు, అలంకరణలు, ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆ రోజుల్లో పండుగ వాతావరణం అగుపిస్తుంది.

ప్రొద్దుటూరులో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, అగస్తేశ్వర స్వామి ఆలయం, రాజరాజేశ్వరి నూతన ఆలయం, ఆరు బయట ఉన్న అయ్యప్ప దేవాలయం, నూతనంగా నిర్మితమైన శివాలయాలను దర్శించుకొనవచ్చును. ప్రొద్దుటూరుకు అన్ని పట్టణాల నుంచి బస్సు సౌకర్యాలు ఉన్నాయి. ప్రొద్దుటూరుకు దాదాపు 15 కి.మీ దూరంలో ఉన్న యర్రగుంట్ల వద్ద రైళ్లు అన్ని ఆగుతాయి. అక్కడ నుంచి బస్సులలో ప్రొద్దుటూరు చేరవచ్చును. పట్టణంలో అనేక లాడ్జీలు వసతిసౌకర్యం కలుగజేస్తున్నాయి.

జర్నలిస్టుల ఫోరం

పాత్రికేయులు లేని సమాజం చీకటిమయం - -రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం - -ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే 76 వ వ్యవస్థాపక వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 28: మనిషి కి ప్రాణవాయువు ఎలాగో... సమాజానికి జర్నలిజం, జర్నలిస్టులు కూడా అలాగే అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. సూర్యుడు లేని సమాజం ఏ విధంగా ఉంటుందో జర్నలిస్టులు లేని సమాజం కూడా అదే విధంగా ఉంటుందని అన్నారు.

జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేసే వారని, అటువంటి జర్నలిస్టులు నేడు అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి లో గల త్యాగరాయ గాన సభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ,పాత్రికేయులు సమాజానికి వెలుతురులాంటి వారని, పాత్రికేయులే లేకపోతే సమాజం చీకటిమయమవుతుందని అన్నారు.ఒకప్పుడు పత్రికలు, పాత్రికేయులంటే సమాజానికి, ప్రభుత్వాలకు దిశా నిర్దేశం చేసే స్థాయిలో ఉండేదని, కానీ ప్రస్తుతం రాజకీయ నాయకులు, పాలకులు జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారే తప్ప జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయమై చాలా నిర్లక్ష్యం చేశాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సుముఖంగా ఉన్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు బాధ్యతగా అన్ని విధాలుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మీడియా సంస్థలు, విద్యా, వైద్య సంస్థలు చదువుకున్న వారి చేతిలో లేవని, కేవలం పెట్టుబడిదారుల చేతుల్లో మాత్రమే ఉన్నాయని, అందుకే సమాజంలో ఇటు పత్రికలకు అటు జర్నలిస్టులకు విలువలు లేకుండా పోయాయని విమర్శించారు. గతంలో పత్రికలు నిజాలు మాత్రమే రాసేవని, పత్రికలో అగ్గిపెట్టెంత వార్త వస్తే ఎంతో స్పందన వచ్చేదని, ప్రస్తుతం నిజాలు రాసే పత్రికలు కరువయ్యాయని అన్నారు. సమాజం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు సంక్షేమ ప్రయోజనాలు సమకూర్చకపోవడం దారుణమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క రంగానికి ఏదో ఒక లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం చాలా బాధాకరమని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో ముందున్న జర్నలిస్టులు తమ సమస్యలను తాము పరిష్కరించుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. జర్నలిస్టులకు భూములేవు, జాగలు లేవు, హెల్త్ కార్డులు లేవు, సంక్షేమ పథకాలు లేవని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు సంఘటితంగా తమ యూనియన్ల హయాంలో ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ గా తనకు జర్నలిస్టుల తో విడదీయరాని అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమ సమయం లో సైతం జర్నలిస్టులతో కలిసి పోరాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అందుకే జర్నలిస్టుల కష్ట సుఖాలు తనకు తెలుసని ప్రొఫెసర్ పురుషోత్తం అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులను సన్మానించడం అభినందనీయమని, ఇది సమాజంలో మంచి సాంప్రదాయమని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, దేశంలో జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక మొదటి యూనియన్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అని అన్నారు.

తీర్థ యాత్రా విశేషాలు



తీర్థ యాత్రలు దర్శించుట వల్ల మన సకల పాపాలు నశిస్తాయని ధర్మశాస్త్రాలు తెలియ జేస్తున్నాయి..ఈ కారణంగా మనదేశంలో పురాణకాలం నుండి సకుటుంబం సమేతంగా తీర్థ-యాత్రలు సేవించడం ఆనవాయితీ గా ఈ లోకంలో కొనసాగుతోంది. పెమ్మరాజు లలిత కుమారి గారు పురాణాలు విని , చదివి అర్థం చేసుకుని తీర్థయాత్రలు తాను సేవిస్తూ, ఆశక్తి గల వారిని తనతో కూడా తీ-సుకువెళ్ళి ఆనందింపజేస్తున్నారు.. వీరు బి.ఇడి., సహా యోపాద్యాయనిగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొంది భగవద్భాగవత సేవలో నిరంతరం ఉంటూ భారతదేశంలో గల తీర్థయాత్రలు అన్నీ తాను దర్శించి చూడాలన్న ఆశక్తి గలవారికి తన వంతు సహకారాన్ని అందిస్తూ తీర్థ-యాత్రలు దర్శింప చేయడం'ఆమె తన ధర్మం గా భావిస్తున్నారు. భారతదేశం అంతా యాత్రలు చేయడంలో మంచి అనుభవం సంపాదించిన వారు గాన అటువంటి ఆమె తోమేము బయలు దేరి వెళితే అన్నీ యాత్రలు చక్కగా సేవించ వచ్చని భావించి. ఆమె కు తెలియజేయగా, మూడు నెలల ముందర ఆమె యే టిక్కెట్లు రిజర్వు చేయించి ఉంచారు గాన సమయం దగ్గర పడిన తరువాత అంతా కలసి సమై-క్యంగా 2026 సం.రం.అక్టోబరు నెల 3 వ తేదీన పాలకొల్లు రైల్వేస్టేషన్ కు చేరుకుని విజయవాడ కు రైలు టిక్కెట్లు తీసుకుని మధ్యాహ్నం గం 3.30 ని.లకు నరసాపురం నుండి వచ్చిన విజయవాడ బండి ఎక్కి రాత్రి సుమారు గం.8.30 ని.లకు చేరినాము. అక్కడ నుండి ఆ రాత్రి గం 9.45 ని.లకు నెంబరు 12295 సం-ఘమిత్ర సూపర్ ఫాస్టు ఎక్సుప్రెస్సు లో బయలు దేరి 2026 అక్టోబరు 4 వ తేదీ రాత్రి సుమారు గం.8.50 ని.లకు సత్నా జంక్షను వద్ద దిగి అక్కడ నుండి పెద్ద టాక్సీలో అంతా కలిసి ప్రయాణం లో సుమారు రెండు గంటలు దాటిన తరువాత రాత్రి సుమారు 11 గం.లకు చిత్రకూట్ చేరి అందరికీ సరిపోయే విధంగా మంచాలు ఉన్న రూము తీసుకున్నాము. అసలు ఆప్రదేశం సీతారామచంద్రులు లక్ష్మణునితో కలిసి నడ-యాడిన ప్రదేశంగా అక్కడి వారు భావిస్తారు. ఆ రాత్రి ఆప్రాంతంలో రూము తీసుకుని నిద్రించి నాము. సీతారామలక్ష్మణులు తండ్రి ఆనతి ప్రకారం 14 సంవత్సరముల వనవాస దీక్షా కాలంలో 11 సం.రం.లు ఈ ప్రాంతంలో నే గడిపినట్లు చారిత్రిక ఆధారాలు తెలియజేస్తున్నాయి.ఆరోజు రాత్రి నిద్రించి మరుసటిరోజు ఉదయం ఆ చుట్టుపక్కల ఉండే పుణ్య స్థలాలను దర్శించుటకు ఆటోలు మాట్లాడుకుని వాటి లో అంతా కలిసి బయలుదేరినాము.ముందుగా

అత్రి మహర్షి,అనసూయల ఆశ్రమం:---మందాకినీ నది పుట్టిన స్థానానికి సమీపంలో వీరి ఆశ్రమం ఉంది. ఆ ప్రాంతం అంతా కరువు సంభవించిన సమయంలో మందాకినీ నదిని తన తపోశక్తి తో భూమి పైకి అనసూయ రప్పిం-చిందని అక్కడి వారి కథనం. త్రి-మూర్తులు అనసూయ ఇంటికి తపో సంపన్నులు గా మారువే-షంలో వచ్చి ఆమెను పరీక్షించా-లని వివస్త్రగా భోజనం పెట్టామ-న్నారు .ఆ మె



తన భర్త అనుమతి తీసుకుని వారి ముగ్గురను పిల్లలు గా మార్చి వారికి అన్నం తినిపించిన తల్లి. ఈ దంపతులు ఈ ప్రాంతంలో .నివశించిన వారే.సీతారామచంద్రులు వనవాస సమయంలో వీరి ఆశ్రమానికి వెళ్ళి నట్లు, ఆ దంపతులను కలిసినట్లు శ్రీమద్రామాయణ చరిత్ర, తెలియజేస్తోంది..

హనుమాన్ ధార:--- కొండ పైన హనుమంతుని ఆలయం ఉంది.హనుమ సీతమ్మ జాడ తెలుసు కోవడా-నికి లంకకు వెళ్ళి సీతమ్మను కలిసి ఆమె తో రామచంద్రుడు తప్పనిసరిగా నీ చెంతకు వస్తాడని ధైర్యం చెప్పారు.అయినా ఆమె నెలరోజులు మించి నేను బ్రతుకనని తెలియజేయడంతో ఆమె కు నమ్మకం కలి-గించుటకు రావణుని అశోక వనం లో ఆమె ఉన్న చోటు తప్ప మిగిలిన వనాన్ని అంతా నాశనం చేసి రావణుని 80,000 మంది కింకరులు,భువన రక్షకులు,జంబుమాలి, ఏడుగురు మంత్రి పుత్రులు, ఐదుగురు సేనాధి పతులు, అక్షయ కుమారుడులను చంపి ఇంద్రజిత్తు కు కావాలని లొంగి రావణునికి రామచంద్రుని గొప్పదనం తెలియజేయగా రావణుడు హనుమను సంహరించమని ఆజ్ఞాపించగా విభీషణుడు దూతను సంహరించరాదని తలగొరగడం లేదా తోకకు నిప్పు పెట్టడం చేయవచ్చని తెలపడంతో తోకకు నిప్పు పెట్టగా లంకలో రాక్షస గృహలన్నీ తగలబెట్టి సీతమ్మకు ఆనందాన్ని కలిగించాడు.అంతేకాదు సీతమ్మకు ధైర్యం కలిగించుటకు యుద్ధం చేశాడా అనిపిస్తుంది.హనుమ తోకకు ఉన్న నిప్పుతో ఆపర్వతం చెంతకు వచ్చి శ్రీ రామ చంద్రుని తలుచుకోగా ఆయన ధనుస్సు నుండి ఒక బాణాన్ని వదలగా కొండపై నుండి నీటిధారలు రామచంద్రుడు సృష్టించారని ఆ నీటి తో తోకకు గల అగ్ని పూర్తి గా ఆరినదని అక్కడి వారు తెలియజేస్తూ ఉంటారు.నిరంతరం హనుమంతుని విగ్రహంపై ఒక నీటిధార పడుతూ ఉంటుందట.ఈ ప్రదేశం చేరుకో-వడానికి రోప్ వే సౌకర్యం కూడా ఉందని అక్కడివారు తెలియజేశారు.మేము వెళ్ళలేదు.

జానకీ కుండ్ :---సీతమ్మ తల్లి అడవి లో ఉన్నంత వరకూ ఇక్కడే స్నానము చేసేదని ఇక్కడి వారు తెలియ-జేస్తూ ఉంటారు.ఇక్కడి నీరు చాలా చక్కగా స్వచ్ఛంగా ఉంటుంది.

స్పటిక శిల :---జానకీ కుండ్ దగ్గరలో ఒక పెద్ద రాతి బండ ఉంది.దానిపై సీతారామచంద్రులు కూర్చుని చిత్రకూట్ అందాలను తిలకించేవారని అక్కడివారు తెలియజేస్తూ ఉంటారు.రామచంద్రుని పాదముద్రలు ఇక్కడ ఉన్నాయి.ఒక సారి సీతమ్మ తల్లి ఒడిలో రామచంద్రుడు నిద్రిస్తూ ఉండగా కాకాసురుడు సీతమ్మ తల్లి భుజము పై వాలి ఆతల్లి వక్షస్తలాన్ని తన ముక్కుతో పొడిచి గాయ పరుస్తుంటే ఆయన అందాలను చూస్తో నిద్రా భంగం చేయరాదని భావించి కదలకుండా బాధ అనుభవిస్తూ ఉంటే ఆమె వక్షస్తలాన్ని కాకి చేసే గాయం వల్ల రక్తం చినుకులు రామచంద్రుని మెహంపైపడి లేచి కోపం తో అక్కడ ఉన్న దర్భలను బ్ర-హ్మాస్త్రం గా ప్రయోగించగా ఎవరూ రక్షించే దిక్కులేక రాముని పాదాలపై పడగా సీతమ్మ తల్లి ఆ కాకాసురుని రక్షించమని పట్టు పట్టి రక్షించింది.ఈవృత్తాంతం ఇక్కడే జరిగిందని అక్కడి వాళ్ళు తెలియజేస్తూ ఉంటారు.

భారత్ మిలాప్ ఆలయం :----అయోధ్యలో దశరధుని మరణానంతరం భరతుడు వనవాసానికి వెళ్ళిన రామచంద్రుని తీసుకొని రావడానికి అందరితో కలసి వెళ్లి నప్పుడు రాముడు,,భరతుడు ఆ ఇద్దరి భా-వోద్వేగ కలయిక ఈ ప్రాంతంలోనే జరిగిందని,ఆ అన్నదమ్ముల కలయికకు గుర్తు గా ఇప్పటికీ ఆరాళ్ళపై వారి పాదముద్రలు ఉన్నాయని అక్కడి వారు తెలియ జేస్తారు.

గుప్త గోదావరి గుహలు :----ఇవి సహజ సిద్ధ మైన పురాతన గుహలు.ఈ గుహలలో ఎల్లప్పుడూ మోకాలి లోతు నీరు ప్రవహిస్తూ ఉంటుంది.గోదావరి నది రహస్యంగా ప్రవహిస్తూ మందాకినీ నదిలో కలుస్తోందని అక్కడి వాళ్ళు భావిస్తారు.

కామత్ గిరి కొండ :----ఈ కొండ ను కోరిన కోర్కెలు తీర్చే కొండ గాను,సాక్షాత్తు శ్రీరామ చంద్రుని స్వరూపం-గాను అక్కడి ప్రజలు తెలియ జేస్తారు.ఈ కొండ చుట్టూ భక్తులు 5 .కి.మీ.ప్రదక్షణ చేసి కొండ పాదాల చెంత గల కామతానాథ్ ఆలయం ఉంది దానిని దర్శిస్తారు.

రామ్ ఘాట్ :----ఇది మందాకినీ నది ఒడ్డున గల ఘాట్.శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో ఇక్కడే స్నానమాచరించేవారని అక్కడి ప్రజలు తెలియ జేస్తున్నారు. భక్త కవి తులసీదాస్ కు శ్రీరామ చంద్రుని

దర్శనం ఈ ప్రాంతంలోనే లభించిందని అక్కడి వారు తెలియ జేస్తున్నారు. ఇక్కడ ప్రతీరోజూ సాయంత్రం మందాకినీ నదికి హారతి ఇవ్వడం ఆనవాయితీగా వస్తాంది.
ఆవిధంగా చిత్రకూట్ లో చూడవలసిన క్షేత్రాలు దర్శించి భోజనాదులు ముగించుకుని కొంతసేపు విశ్రాంతి తీసుకుని లక్నో ట్రైను పై వెళ్ళుటకు ఆరాత్రి ఆటోలపై రైల్వే స్టేషన్ కు వెళ్ళి రాత్రి 2 గం.లకు ట్రైను ఎక్కి మరునటి రోజు ది 6.10.26 న ఉదయం గం 9.30 ని.లకు లక్నోచేరినాము అచ్చటి నుండీ నైమిశారణ్యం టాక్సీలో సుమారు 94 కి.మీ. ప్రయాణించి ,గం.11.45 లకు చేరినాము.అక్కడ బాలాజీ ఆశ్రమంలో రెండు గదులు, ఒకహాలు తీసుకుని అందులో మా సామానులు భద్రపరచు కుని అంతా కలసి చుట్టూ ఉండే పుణ్య స్థలాలు , క్షేత్రాలు చూడటానికి ఆటోలు మాట్లాడుకుని ముందుగా గోమతీ నది లో స్నానం చేసి స్వయంభూ హనుమంతుని మందిరం దర్శించి ,
వ్యాస గుద్ది :----వేదవ్యాస మహర్షి వేదాలను విభజించి,వాటి అర్థాలను 18 పురాణాలుగా, ఉపపురాణాలుగా ఇక్కడే వ్రాయడం జరిగింది.. అంతేకాదు మహాభారతం,భాగవత పురాణాలు అందించిన పవిత్ర స్థలం. ఇక్కడ సుమారు 5099 సంవత్సరాల వయస్సు గల మర్రి వృక్షము ఉంది.
శ్రీశుక మహర్షి గద్ది, శ్రీ సూత మహర్షి గద్ది దర్శించాము.
చక్ర తీర్థం :---ఋషులు బ్రహ్మదేవుని చెంతకు వెళ్ళి నమస్కరించి స్వామీ కలియుగంలో మేము తపస్సు చేయుటకు అనుకూలమైన స్థలమును చూపమని కోరగా దర్భలను చక్రం గా చుట్టి భూమి పైకి వదలి ఈచక్రం ఎక్కడ పడుతుదో అక్కడ కలిప్రభావం పనిచేయదు గాన అక్కడ తపస్సు చేసుకోమని తెలియజే-శారు.సంస్కృతంలో నేమి అనగా అంచు అని అర్థము.అరణ్యం అంటే అడవి అని అర్థము.బ్రహ్మదే-వుడు ప్రయోగించిన చక్రం యొక్క నేమి (అంచు), ఈప్రాంతంలో పడటం వలన దీనికి నైమిశారణ్యం అనే పేరు వచ్చింది.ఇక్కడ 88,000 మంది ఋషులు తపస్సు ,సత్రయాగాలు నిర్వహించారు.
స్వయంభువ మనువు,శతరూప:----- వీరు .మానవాళికి మూల పురుషులు. ఈ దంపతులు అనేక సంవత్సరాలు తపస్సు చేసిన స్థలంగా ఇక్కడి వారు తెలియజేస్తారు.
లలితాదేవి ఆలయం :----నైమిశారణ్యక్షేత్రానికి అధిష్టాన దేవత శ్రీ లలితా దేవి.ఈమె శక్తి స్వరూపిణిగా కొలువై యున్నది.దేవీ భాగవతంలో చెప్పబడిన ముఖ్యమైన శక్తి పీఠాలలో ఈ క్షేత్రం కూడా ఒకటి.
దధీచి కుండ్ :---వృతాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ ను గూర్చి తపస్సు చేసి ఇనుము, బంగారం, వెండి, ఇత్తడి, వంటి లోహాలతో గాని కట్టె,రాయితడి పొడి వస్తువులతో గాని. మరణం రాకూడదని కోరుకుంటే బ్రహ్మ ఇచ్చే శానన్నారు. ఇంద్రాది దేవతలు అతనిని యుద్ధంలో గెలవ లేక విష్ణువును ప్రార్థించగా దధీచి మహర్షి వెన్నెముక ఆ రాక్షసుని మరణానికి ఉపయోగ పడుతుందని తెలియజేయగా ఇంద్రాది దేవతలు అతనిని ప్రార్థించగా దధీచి మహర్షి అంగీకరించి యోగ సమాధి లోకి వెళ్ళి ప్రాణాలు వదిలాడు.అతని శరీ-రాన్ని విశ్వకర్మను అందించి వజ్రాయుధాన్ని తయారు చేయించి వృతాసురుణ్ణి సంహరించుట జరిగింది-.ఈ వృత్తాంతం ఇక్కడే జరిగిందని చరిత్ర తెలియజేస్తోంది.
రుద్రావర్తు :-----ఈకొలను చాలా మహిమ గలదిగా కనిపిస్తుంది.మనం అక్కడ కు వెళ్ళగానే పళ్ళు, పువ్వులు అమ్మేవారు ఒక పళ్ళెంలో నాలుగు పళ్ళు మారేడు పత్రాలు,ఒక గ్లాసు, తో పాలు అక్కడ అమ్ముతారు. మనం కొనుక్కోవాలి.వాటిని తీసుకుని ఆ పరమాత్మను తలచుకొని ఆ నదిలో పాలు పోస్తే ఆ పాలు ఆ నీళ్ళలో కలవకుండా క్రిందకు దిగి పోతాయి.పళ్ళు భగవంతుని ప్రసాదంగా కొన్ని పైకి వస్తాయి.కొందరి కోసంకి నాలుగు పళ్ళు వచ్చేస్తాయి.ఈ విధానం మనకు ఒక్క నైమిశారణ్యం లోనే కనిపిస్తుంది.
హత్యాహరణ్ :----పూర్వం దుర్మార్గులను,దుష్టులను చంపిన ఆదోషం తొలగి పోవుటకు తీర్థయాత్రలు చేయడం తో దోషం తొలగి పోతుందని భావించేవారు.
6.10.2026 నుండి 8.10.2026ఈ మూడురోజులు పై యాత్రలు. అన్నీ అందరమూ సేవించుట జరిగి-నది. ది 9.10.26 నుండి 18.10 26వరకూ భాగవతం ప్రతీరోజూ ఉదయం గం 10 లనుండి గం 12 లవరకూ

సాయంత్రం గం 4 లనుండి గం ,6 వరకూ అక్కడే ప్రవచనం చెప్పుకున్నాము. ఈ ప్రాంతంలోనే వేద-వ్యాసుడుమరియు సూతమహర్షి. మొ.లగు వారు భాగవతం మరియు వివిధ పురాణములు అందరికీ ఇక్కడనే తెలియజేశారు.ఆప్రాంతంలోనే ఈ.వే.శ్రీమాన్ ముడుంబై వేంకటాచార్యస్వామి వారు భాగవతపురాణం చెప్పే భాగ్యం లలితకుమారి గారు కల్పించారు.ఈవిషయంలో ఆమె ఋణం తీర్చలేనిది. ది 19..10.26 ఉదయం బాలాజీ స్వామివారిని దర్శించుకుని ఎనిమిది సీటర్ల బస్సు మాట్లాడుకుని 10.30 ని.లకు అయోధ్య బయలుదేరి దారిలో బారాబంకీ జిల్లా లో "పారిజాతం"(చెట్టు పేరే ఊరు పేరు) దర్శిం-చాము.ద్వాపరయుగంలో నారదుడు పారిజాత పుష్పాన్ని కృష్ణునకు ఇస్తే ఆసమయంలో ఎదురుగా రుక్మిణి ఉంది గాన ఆమె కు ఇవ్వవలసి వచ్చింది.సత్యభామ పారిజాత పుష్పాన్ని నాకు ఎందుకు ఇవ్వలేదని అడుగగా స్వర్గం నుండి ఆవృక్షాన్నే తెచ్చి నీకు ఇస్తానని మాట ఇచ్చి సత్యభామను స్వర్గం తీసుకువెళ్ళి ఇంద్రాదులను ఒప్పించి పారిజాత వృక్షాన్ని ఆమెకు ఇవ్వగా ఆమె అక్కడ నాటిందని ఆమొక్క పెద్ద వృక్షం గా మారింది. అంచమైన ఎన్నో పూలు పూస్తున్నాయి . ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాద్ ఈ పారిజాత వృక్షం చుట్టూ మంచి రక్షణ కల్పించారు.యాత్రాస్థలాలు అన్నింటికీ చక్కని రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేశారు మరలా అదే కారులో ప్రయాణించి సాయంత్రం గం.5 లకు అయోధ్య చేరి అందరికీ సరిపోయే విధంగా రూము మాట్లాడుకుని అందులో చేరినాము.

అయోధ్య సాక్షాత్తు రామచంద్రుడు అవతరించిన స్థలము.ఎంతో ఆనందంగా ఆరాత్రి అక్కడే విశ్రాంతి తీసుకుని మరుసటి రోజు ఉదయం అయోధ్య లో ఉన్న ప్రసిద్ధ ఆలయాలు , పుణ్య స్థలాలు చూపే విధంగా ఆటోలు మాట్లాడుకుని అంతా కలసి "సరయూ నదికి "చేరి "గుప్తార్ ఘాట్ " లో రామచంద్రుడు అవతార పరిసమాప్తి గావించిన రేవు. ఆనది లోకి రాముడు నడిచి వెళ్ళిపోయారుట.అక్కడ స్నానమాచరించి అక్కడ నుండి "నంది గ్రామం" వెళ్ళాం.భరతుడు రాముడు లేకుండా అయోధ్య వెళ్ళనని "నంది గ్రామం" లో "రామపాదుకలను" సింహాసనం పై ఉంచి రామచంద్రుడే స్వయంగా పరి పాలిస్తున్నట్లు పరిపా-లన కొనసాగించాడు.

హనుమాన్ మందిరం :---దీనిని 10వ శతాబ్ద పు హనుమాన్ మందిరం గా చెబుతారు.ఈఆలయం రైల్వే-స్టేషన్ కు సుమారు ఒక కి.మీ.దూరంలో ఉంది.సాధారణం గా రామచంద్రుని కన్నా ముందు వీరిని దర్శిం-చాలి.

సోనేకా ఘర్ :---దీనినే కనక్ భవన్ అనికూడా అంటారు. ఇందు సీతారామచంద్ర లకు బంగారు కిరీటాలు ధరింప జేస్తారు.

నాగేశ్వరనాథ్ ఆలయం :----ఈ ఆలయాన్ని రాముని కుమారుడు కుశుడు స్థాపించిన ఆధారాలు ఉన్నాయి.

సీతాకీ రసోయ్:---ఈ ఇల్లు సీతమ్మ తల్లి వంట చేసిన స్థూలంగా చరిత్ర చెబుతోంది.

దశ రధ మహల్:---దీనినే "బడాస్థాన్"అని కూడా అంటారు.ఇందు దశరధ మహారాజు నివసించేవారని చరిత్ర తెలియ జేస్తోంది.

సీతాకీ రసోయ్ :---రామమందిరానికి సమీపంలో ఉండే ఈ స్థలం రామచంద్రుని భార్య సీతమ్మ వారు వంట చేసిన స్థలం గా చరిత్ర తెలియజేస్తోంది.

త్రేతా కే ఠాకూర్ :---శ్రీరామచంద్రుడు అశ్వమేధయాగం చేసిన స్థలంలో నిర్మించిన ఆలయంగా చరిత్ర చెబుతోంది. ఇక్కడ త్రేతాయుగం నాటి ఒకే రాతితో చెక్కిన శిల్పాలని అక్కడి వారు తెలియ జేస్తున్నారు. ఇంకా అక్కడ ప్రధానంగా మోడీ, యోగీ ఆదిత్యనాద్ లు ఏర్పాటు చేసిన అద్భుతమైన రామచంద్రుని దర్శించి ఆనందంతో రూము కు వచ్చి విశ్రాంతి తీసుకుని మరలా అర్ధరాత్రి ఒంటి గంటకు అయోధ్య నుండి రైలులో లక్నో, తరువాత అక్కడ నుండి విజయవాడ, విజయవాడ నుండిపాలకొల్లు చేరాము.

- యం.భార్గవాచార్యులు

(కే.శే. చి|| సత్య ఆదిత్య పవన్ కుమార్ కు అంకితం)

ఉప్పాడలో అర్నాబ్ తూఫాస్ భీభత్సం





RNI No. TELTEL/2011/39497 NOVEMBER 2026 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st November Date of Posting:8th November



Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Printography, 5-4-114,Ranigunj, Secunderabad-500001